మాలిక
నవ వారసత్వపు వెలుగుకు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
epaper.vaartha.com WWW.VAARTHA.COM

నేటి మీ కపిల్‌చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45 years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
24-11-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 293 పేజీలు: 12 వెల: 6.50


ఆదివారం జోహాన్స్‌బర్గ్‌లో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామ్‌ఫోసా, బ్రెజిల్ అధ్యక్షుడు లూలాడిసెల్వాతో ప్రధాని మోడీ

## ఎఐ దుర్వినియోగానికి కళ్లెం వేయాలి

### ప్రపంచ శ్రేయస్సుకు కృత్రిమమేధ మంచి సాధనం కావాలి

### జి-20 సదస్సులో ప్రధాని మోడీ

**జోహాన్స్‌బర్గ్, నవంబరు 23:** కృత్రిమ మేధ వినియోగం దుర్వినియోగానికి అడ్డుకట్టవేసే విధంగా ప్రపంచ వ్యాప్తంగా ఏకీకృతి నిఘా వ్యవస్థను సృష్టించుకోవాల్సిన అవసరం ఉందని ప్రధానినరేంద్రమోడీ వ్యాఖ్యానించారు.
జి20 సదస్సులో ఆయన కృత్రిమమేధ, డ్రగ్స్ ఉగ్రలిం కుల కట్టడికే అత్యధికప్రాధాన్యతనిస్తూ ప్రసంగిం చారు. ఈక్రమంలో కృత్రిమమేధదుర్వి నియోగం అవుతున్న తీరును వివరించిన ప్రధాని తక్షణమే అడ్డుకట్టవేయాల్సిన అవసరం ఉందని సూచించారు. జి20 సదస్సులో మూడో సెషన్‌లో మాట్లాడిన మోడీ టెక్నాలజీ అప్లికేషన్లు ప్రపంచ స్థాయిలో ఉండాలని, జాతీయ స్థాయికి మించి ఉన్నత ప్రమాణాలతో ఉండాలని అందు లోను ఓపెన్‌సోర్స్ విధానంలో >>2


ఆదివారం పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి వేడుకల్లో పాల్గొన్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి, ఎపి, తెలంగాణ సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి, మంత్రి లోకేష్

## నిస్వార్థ సేవల ప్రతిరూపం బాబా

### ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** శాంతి, ప్రేమ, నిస్వార్థ సేవల ప్రతిరూపం భగవాన్ సత్య సాయి బాబా అని భారత ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ అభివర్ణించారు. భగవాన్ సత్య సాయి బాబా శతజయంతి మహోత్సవాల సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమం ఉపరాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత భారతమాతకు, సత్యసాయి బాబాకు ప్రణామాలు అర్పిస్తున్నానంటూ ప్రసంగాన్ని ఆరంభించిన ఉపరాష్ట్రపతి, వేదికపై ఉన్నతెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, ఎ. రేవంత్ రెడ్డిలకు, త్రిపుర గవర్నర్ ఇంద్రసేన్ రెడ్డి, మంత్రి నారా లోకేష్, తమిళనాడు మంత్రి శేగరబాబు, హైకోర్టు చీఫ్ జస్టిస్‌లు, సత్యసాయి సంస్థలకు చెందిన నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. తన చిన్నప్పుడు 1964-65 మధ్య తన కుటుంబానికి సాయి బాబా ఆశీస్సులు అందాయని, తమిళం మాత్రమే తెలిసిన తన అత్తయ్య ఒంటరిగా పుట్టపర్తికి వచ్చి 15 రోజులు ఉండి సాయి బాబా ఆశీస్సులు తీసుకురావడం, భగవాన్ >>2

## సత్యసాయి సందేశం యుగయుగాలకు స్ఫూర్తి

### తెలంగాణలోనూ ఆధికారికంగా శతజయంతి వేడుకలు: సిఎం రేవంత్

**పుట్టపర్తి, నవంబరు 23, ప్రభాతవార్త:** "ప్రేమ ద్వారానే ఏదైనా సాధ్యమవుతుంది" అనే భగవాన్ సత్యసాయి బాబా సందేశం యుగయుగాల ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం పుట్టపర్తి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన శతజయంతి ఉత్సవ సభలో భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులతో కలసి ముఖ్య అతిథిగా >>2

## మానవసేవే మాధవసేవ ఆచరణలో చూపిన సాయి

### కొన్ని కోట్లమంది జీవితాలను ప్రభావితం చేసిన సాయి సందేశం: సిఎం చంద్రబాబు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రశాంతి నిలయం ఒక ఎనర్జీ సెంటర్ అని, భగవాన్ సత్యసాయి బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన నింపిన స్ఫూర్తి ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఆదివారం భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా పుట్టపర్తిలోని హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన శతజయంతి వేడుకలలో సిఎం >>2

## మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనండి

### • 2.04 లక్షల టన్నులు సేకరించండి • ముంబయి, కోల్‌కతా మార్కెట్లలో అరటి విక్రయాలకు చర్యలు తీసుకోండి
### • అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం • పత్తి, మొక్కజొన్న రైతుల్ని ఆదుకోవాలని కేంద్రానికి లేఖ

**విజయవాడ,నవంబరు 23,పభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 2.04 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్నను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని అధికారుల్ని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఏజె న్సీల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రయోగా త్మకంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాయలసీమలో పండిన అరటిని ముంబయి, కోల్‌కతా తదితర ప్రాంతాలకు రైల్వే వ్యాగన్ల ద్వారా తరలించి, విక్రయాలు జరిపేలా చర్యలు తీసుకో వాలన్నారు. పత్తి,మొక్కజొన్న రైతులను ఆదుకోవా లని కేంద్రానికి లేఖ రాసినట్లు వివరించారు. అరటి ధరలు, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై వ్యవసాయ, ఉద్యాన, మార్కెంటింగ్‌శాఖల అధికారులతో పుట్టపర్తి నుంచి శనివారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వ హించారు. అరటి కొనుగోళ్ల గురించి రోజూ వ్యాపారులతో సమావేశాలు నిర్వహించండి. డిసెం బరు మొదటివారం నుంచి మళ్లీ ధరలు పెరిగే అవ కాశం ఉన్నందున అప్పటి వరకు రైతులు నష్టపోకూ డదు. ఎప్పటికప్పుడు అరటిని రవాణా చేసేలా చర్యలు తీసుకోండి. మద్దతు ధర కంటే మొక్క జొన్న తక్కువ పలుకుతున్నందున ధరల స్థిరీకరణ నిధి ద్వారా చెల్లించే అవకాశాన్ని పరిశీలించండి'అని అధికారులను ఆదేశించారు.
ప్రస్తుతం రాయలసీమలో 40వేల హెక్టార్లలో అరటి, రాష్ట్రవ్యాప్తంగా 1.42 లక్షల హెక్టార్లలో మొక్క జొన్న సాగవుతోందని అధికారులు సిఎం వివరించారు. 8.18లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్న ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందన్నారు.ఇక ప్రస్తుతం ఉన్న ప్రాంతంతో పాటు అదనంగా 1600 హెక్టార్లలో కాఫీ ప్లాంటేషన్ విస్తరించేందుకు ప్రస్తుతంఉన్న ప్రాంతంతో పాటు అదనంగా 1600 హెక్టార్లలో కాఫీ ప్లాంటేషన్ విస్తరించేందుకు ఐటిసి సంస్థ ఐటిడిఎ పాడేరుతో ఒప్పందం చేసుకుంది. ఇప్పటికే 4010 హెక్టార్లలో స్థానిక రైతుల సహకార సంస్థతో కలిసి ఐటీసీ కాఫీని సాగుచేస్తోంది. కాఫీ బోర్డు కూడా గిరిజన ప్రాంతాల్లో కాఫీ సాగు



విస్తరణ, నాణ్యమైన కాఫీ పంట ఉత్పత్తి, సాగులో సుస్థిర విధానాల అమలు కోసం ఒప్పందం చేసుకుంది. గిరిజన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ కల్పించే అంశంపై ఫ్రాంటియర్ మార్కెటింగ్, ఈజీ మార్ట్ సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాన్ని చేసు కున్నాయి. పసుపు ఉత్పత్తి, వివిధ టర్మరిక్ ఉత్పత్తులకు మార్కెటింగ్ ను అనుసంధానించటం, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదు పాయాల కల్పన కోసం ఎక్విప్ సంస్థ ఐటిడిఎతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీజన్ల వారీగా ఉత్పత్తి అయ్యే అటవీ ఉత్పత్తులను గిరిజన మహిళా సంఘాల ద్వారా విక్రయించేందుకు వీలుగా అవగాహన కల్పించేందుకు ఐఎస్బీ సంస్థ మరో కీలకమైన ఒప్పందం చేసుకుంది. ఇక పర్యాటక రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో హోమ్ స్టేలను ఏర్పాటు చేసేందుకు ఓయో హోమ్స్, హోమీ హట్స్ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. గిరిజన విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుకోసం మార్పు సొసైటీ కూడా ఎంఓయూ చేసుకుంది. అలాగే ప్రకృతి సేద్యం, మార్కెటింగ్ సదుపాయాలు, జీవనోపాధి తదితర అంశాల్లోనూ అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. ఇక >>2

## నకిలీ మద్యం కేసులో డైరీలో చెబుతున్న నిజాలు

### ప్రధాన నిందితుల నుంచి రాబట్టిన వివరాలు

**విజయవాడ, నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో నకిలీ మద్యం కేసులో నిందితులు దగ్గర నుంచి పట్టుబడిన డైరీల నుంచి పలు అంశాలు బయట పడుతున్నాయి. ఎక్సైజ్ అధికార యంత్రాంగం అందించిన సమాచారాన్ని అనుస రించి ఈ కేసులో ప్రధాన నిందితులు అద్దేపల్లి జనార్ధనరావు, ఆయన సోదరుడు జగన్మోహనరావు కస్టడీలో వెల్లడించిన వివరాలకు సంబంధించిన ఆధారాలను సిట్, ఎక్సైజ్ అధికారులు సేకరించి నట్టు తెలిసింది. ములకలచెరువు, ఇబ్రహీం పట్నంలో నకిలీ మద్యం తయారు చేయడానికి ఉపయోగించిన ఫార్ములాకు చిత్తూరు జిల్లాకు చెందిన బాలాజీ, అతడి కుమారుడు సుదర్శన్‌కు రూ.2.50 కోట్లకు పైగా డబ్బులు అందినట్టు తేలింది. నకిలీ మద్యం కేసులో నిందితుడిగా ఉన్న కట్టా రాజు రాసుకున్న డైరీ ద్వారా ఈ లెక్కలు బయటికి వచ్చినట్టు సమాచారం. అద్దేపల్లి సోదరులను సిట్ అధికారులు రెండోసారి నాలుగు రోజులపాటు కస్టడీకి తీసుకున్నారు. ఈ విచారణ శనివారంతో ముగిసింది. ఇంతకుముందు వారం పాటు కస్టడీలో విచారించారు. మొదటిసారి కస్టడీలో సాగిన విచారణకు కొనసాగింపును ఈ నాలుగు రోజుల్లో చేశారు. విచారణ ముగిసిన తర్వాత నిందితులు ఇద్దరినీ ఆరో అదనపు జ్యుడిష యల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయాధికారి జి.లెనిన్‌బాబు ఇంటి ముందు హాజరుపరిచారు. అనంతరం జనార్ధనరావును నెల్లూరు కేంద్ర కారాగారానికి, జగన్మోహనరావును విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. జనార్ధనరావు ఆఫ్రికాకు వెళ్లడానికి ముందు మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటికి వెళ్లినట్టు మరోసారి స్పష్టం చేశాడు. సిట్, ఎక్సైజ్ అధికారులకు ఈవిధంగానే సమాచారం అందింది. దీన్ని నిర్ధారించేందుకు అధికారులు జోగి ఇంటి సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించడానికి హార్డ్‌డిస్కును స్వాధీనం చేసుకున్నారు.
దీనికి పాస్‌వర్డ్ ఉండడం వల్ల తెరుచుకోలేదని తెలిసింది. నకిలీ మద్యం తయారీ కేసులో కొద్దిరోజుల క్రితం వెలుగులోకి >>2

## శ్రీకాకుళం జిల్లాలో ఘోర ప్రమాదం

### లారీని ఢీకొన్న ట్రావెల్ వాహనం

### నలుగురు మృతి, ఆరుగురికి గాయాలు

### పూరీ జగన్నాథుని దర్శించి వస్తుండగా ఘటన

**కోటబొమ్మళి (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 23 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా కోట బొమ్మాళి మండలం జాతీయ రహదారిలో ఎత్తురాళ్లపాడు గ్రామ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు మృతిచెందగా, మరో ఆరుగురికి గాయాలయ్యాయి. వివరా ల్లోకివెళితే మధ్యప్రదేశ్‌కు చెందిన పది >>2

## బంగాళాఖాతంలో వాయుగుండం!

**విజయవాడ, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో అండమాన్ సమీ పంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి వాయుగుండంగా బలపడే అవకాశముం దని భారత వాతావరణ విభాగం తెలిపింది. తర్వాత అదే దిశలో పయనిస్తూ బుధవారం నాటికి మరింత బలపడుతుందని అంచనా వేస్తోంది. ఇది తుపానుగా మారుతుందని నిపు ణులు చెబుతున్నారు. తుపానుగా మారితే 'సెన్‌యార్' అని భారత వాతావరణ విభాగం నామకరణం చేయనుంది. ఈ పేరును యునై టెడ్ అరబ్ ఎమిరేట్స్ సూచించింది. అయితే, తుపాను తీరందాటే ప్రాంతంపై ఇంకా స్పష్టత రాలేదని నిపుణులు చెబుతు >>2

## గరంగరంగా కల్తీ నెయ్యి కేసు

### 'సిట్' చేతిలో కమిషన్ల బాగోతం

### చిన్న అప్పన్న రిమాండ్ రిపోర్టు కీలకమేనా!

### మాజీ ఇఒ, మాజీ ఛైర్మన్‌ను మళ్లీ విచారించే యోచన!




**తిరుపతి, నవంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూల తయారీకి అవసరమైన నెయ్యిసరఫరాకు సంబంధించి 2019-24 మధ్యకాలంలో వైఎస్సార్సీ ప్రభుత్వం హయాంలోని వైసిపి టిటిడి బోర్డు కల్తీనెయ్యి సరఫరా చేయించుకుందనేకేసు దర్యాప్తు అంతిమం ఎప్పుడనేది ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. గత ఐదేళ్లలో 1.61కోట్ల కిలోలనెయ్యి టిటిడి కొనుగోలు చేసిందనేది సమాచారం. అందులో 66లక్షల కిలోలు నెయ్యికల్తీనే అనేది సిబిఐ సిట్ అధికారులు సేకరించిన ఆధారాలుగా తెలుస్తోంది. అప్పట్లో నెయ్యి సరపరాకు గాను 250కోట్ల రూపాయలు టిటిడి చెల్లించినట్లు సమాచారం రాబట్టారు. ఆ మొత్తం వ్యవహారంలో లడ్డూల తయారీకి కల్తీ నెయ్యి సరఫరాలో కమీషన్లు ఎవరికి చేరాయనేది ఇప్పుడు రాజకీయంగా వేడెక్కిస్తోంది. టిటిడికి కల్తీనెయ్యి సరఫరానే కాలేదనేది ఇప్పటికే గత ఛైర్మన్ సుబ్బారెడ్డి, గత ఇఒ ఎవి ధర్మారెడ్డి సిట్‌కు ఇచ్చిన వాంగ్మూలంగా తెలిసింది. అయితే ఈ కేసులో ఇటీవల పదిరోజుల క్రిందట టిటిడి మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డి, తాజాగా మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని సిబిఐ సిట్ అధికారులు కొన్ని సాక్ష్యా ధారాలతో సుదీర్ఘంగా విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. సిట్ అధికారుల విచారణలో పరస్పరం ఇద్దరు కీలక వ్యక్తులు విరుద్ధ వాదనలు వినిపిం చడం, తిరుమల ఆదాయాన్ని పరిరక్షించామని, దుబారా తగ్గించామని, దేవుని ప్రాశస్త్యాన్ని కాపాడ మనే వివరణ ఇచ్చారనేది తెలిసింది. దేవుని చెంత భక్తివిశ్వాసాలతో సేవకులుగా పనిచేశామనే వారి వాదనలను సిట్ అధికారులు సులభంగా నమ్మే పరిస్థితి లేకపోయినా తాము కొన్ని నిర్ణయాలు చేసేవారమేనని, అమలుచేసేది అధికారులే నననేది ఇద్దరూ వివరించినట్లు సమాచారం. >>2



## రాష్ట్రానికి మరో నాలుగు జాతీయ రహదారులు

### రెండు జాతీయ రహదారుల అనుసంధానం

**విజయవాడ, నవంబరు 23, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో నాలుగు జాతీయరహదారులు అందుబాటులోకి వస్తున్నాయి. వీటి విస్తరణ, నిర్మాణం పనులకు పూర్వరంగం సిద్ధమవుతుంది. ఈ క్రమంలోన రెండు జాతీయ రహదారులను అనుసంధానించేలా అమలాపురంరావులపాలెం హైవే (ఎన్‌హెచ్216ఇ)ను 32 కి.మీ. విస్తరించ నున్నారు. కత్తిపూడి-ఒంగోలు హైవేలో అమలా పురంనుంచి రావులపాలెం వద్ద చెన్నై-కోల్‌కతా పాతహైవే (గుండుగొలనుదివాన్‌చెరువు ఎన్‌హెచ్ 216ఎ)ను అనుసంధానిస్తుంది. ఈహైవేను 10 మీటర్ల వెడల్పుతో రెండు వరుసలతో విస్తరించేం దుకు రూ.807 కోట్ల అంచనా వ్యయంతో డిపిఆర్ పంపారు. వైఎస్సార్ కడప జిల్లాలోని ముద్దనూరు నుంచి కడప వరకు (ఎన్‌హెచ్716).. 48.36 కి.మీ. నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. రూ.1,182 కోట్లతో డిపిఆర్‌ను పంపించారు. దక్షి ణ భారతదేశంలోని మూడు ప్రధాన రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడును అనుసం ధానం చేస్తూ నిర్మాణం జరుగుతున్న బెంగళూరుచెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే ఇప్పుడు తుదిదశకు చేరు కుంది. ఈహైవే అందుబాటులోకి వస్తే చిత్తూరు జిల్లావాసులు గంటన్నరలోనే బెంగళూరు లేదా చెన్నై చేరుకునే వీలుంటుంది. వి.కోట ప్రాంతం నుంచి అయితే కేవలం గంటలోనే బెంగళూరు చేరుకోవడం సాధ్యమవుతుంది. గరిష్ఠ వేగం గంటకు 120 కి.మీగా నిర్ధారించిన ఈ రహదారి, రాష్ట్రాల మధ్య వాణిజ్యం, పర్యాటకం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్తఊపునిచ్చే అవకాశం ఉందని అధికా రులు చెబుతున్నారు. పెడన, విస్సన్నపేట లక్ష్మీ ్మ పురం, ఆకివీడు దిగమర్రు, అమలాపురం, రావుల పాలెం, ముద్దనూరు, కడపమధ్య 243.3 కిమీల విస్తరణకు అధికారులు సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలు సిద్ధంచేసి జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్)కు పంపారు. భూసేకరణ, సివిల్ పనులు తదితరాలన్నీ కలిపి ఈ ప్రాజెక్టులకు రూ.9,490 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. వచ్చే మార్చి లోపు అనుమతులు రానున్నట్లు తెలుస్తోంది. అనం తరం భూసేకరణ,టెండర్లప్రక్రియ మొదలవుతాయి. కృష్ణా జిల్లాలోని పెడననుంచి గుడివాడ, నూజి వీడు, విస్సన్నపేట మీదుగా తెలంగాణ సరిహద్దు లోని లక్ష్మీ ్మపురంవరకు జాతీయ రహదారి 216 హెచ్‌ను 118కి.మీ. మేర విస్తరించనున్నారు. రూ.4,245 కోట్లతో >>2

## అమరావతిలో 12 ప్రధాన వాణిజ్య బ్యాంకులు

### శంకుస్థాపన చేయనున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**విజయవాడ, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి రాజధాని అమరా వతిలో ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేసే దిశగా నిర్ణయం తీసుకున్న ఎపి ప్రభుత్వం అమరావతిలో ఒకేసారి 12బ్యాంకుల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనుంది. ఇక ఈ కార్యక్రమానికి ఈనెల 28న కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మల సీతారామన్ రానున్నట్టు సమాచారం. ఆమె చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సంకల్పించింది. గత నెలలో ఈ కార్యక్రమం జరగాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. అమరావతిని ఆర్థిక కేంద్రంగా మార్చే ప్లాన్‌లో ఎపి సర్కార్ ఇక ప్రస్తుతం బ్యాంకులకు ఒకేసారి అమరావతిలోని సిఆర్డిఏ ప్రధాన కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన సభా వేదికగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మొత్తం అన్ని బ్యాంకుల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన కార్యక్ర మాన్ని నిర్వహిస్తారు. ఎపి రాజధాని అమరావతిని ఆర్థిక కేంద్రంగా >>2

24-11pg2exHMNWJQE 2_24-11pg2exHMNWJQE.qxd 24/Nov/25 12:07 AM Page 1







ఆదివారం పుట్టపర్తిలో సత్యసాయి మహాసమాధివద్ద అంజలి ఘటిస్తున్న తెలంగాణ, ఎపి ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు

# యుగయుగాలకు స్ఫూర్తి

>> పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయి భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, సాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం తనకు గొప్ప గౌరవంగా భావిస్తున్నానన్నారు. బాబా ప్రజల్లోనే దేవుడిని చూసారని, ప్రేమతో వారిని గెలుచుకున్నారన్నారు. బాబా భౌతికంగా లేకపోయినా, ఆయన ఆలోచనలు, సేవాస్ఫూర్తి ఈ శత జయంతి ఉత్సవాల్లో స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయనిఅన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, తాగునీరు, ఈ మూడు రంగాల్లో బాబా చేసిన సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. తెలంగాణలో పాలమూరు, ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం వంటి కరువు ప్రాంతాల్లో, ప్రభుత్వాలు కూడా సాధించలేని తాగునీటి సమస్యలను భగవాన్ సత్యసాయి బాబా ట్రస్ట్ పరిష్కరించిందన్నారు. విద్యలో కెజి నుండి పిజి వరకు పేదలకు ఉచిత విద్య అందించడం ద్వారా బాబా ట్రస్ట్ లక్షలాది మంది జీవితాలను వెలుగులోకి తెచ్చిందని ముఖ్యమంత్రి అభినందించారు. ప్రభుత్వాలకు ధీటుగా, మరికొన్ని సందర్భాల్లో వాటికి మించి సేవలను ట్రస్ట్ అందిస్తోందన్నారు. వైద్యంలో సాయిబాబా సేవలు ప్రాణాధారంగా ప్రభుత్వ వైద్య సేవలు అందని ప్రాంతాల్లో సైతం బాబా ఆసుపత్రులు లక్షలాది మంది జీవితాలను రక్షించాయని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ కారణంగానే ఆయన ఈ రోజున ప్రజల్లో 'ప్రాణమిచ్చే దేవుడు' అనే స్థానాన్ని పొందారని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాలపాటు తమిళనాడులోనూ బాబా సేవలు విస్తరించాయని తెలిపారు. భారతదేశాన్ని దాటి 140 దేశాలకు బాబా సేవలు విస్తరించడాన్ని ఆయన విశేషంగా అభినందించారు. తెలంగాణ ప్రభుత్వంకూడా సాయిబాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. బాబా సేవ కార్యక్రమాలను విస్తరించేందుకు, ఆయన సిద్ధాంతాలను ప్రతిఇంటికీ చేరవేయడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పడుతుందని తెలిపారు.

# ఆచరణలో చూపిన సాయి

>> మాట్లాడుతూ, సత్యసాయి బాబా శతజయంతితో పాటు ఈ రోజు మరో విశిష్టత ఉందని, అది ప్రశాంతి నిలయం నిర్మించి నేటికి సరిగ్గా 75 ఏళ్ల పూర్తయ్యిందన్నారు. 1926 నవంబర్ 23వ తేదీన భగవాన్ సత్యసాయి ఈ పుణ్య భూమిలో ఒక లక్ష్యం కోసం అవతరించారని, బాబా ఈ పవిత్ర నేలపై 86 ఏళ్ల తన జీవనప్రయాణాన్ని సాగించి సాయి సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించారన్నారు. జ్ఞానాన్ని బోధించి సన్మార్గం చూపించారని, సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తిమార్గంతో కోట్ల మంది జీవితాలను ప్రభావితం చేశారన్నారు. 1940 మే 23న సత్యసాయి వయసు 14 ఏళ్ల వయస్సులో సత్యనారాయణరాజుగా ఉన్న పూర్వాసన నామాన్ని వదలుకుని సత్యసాయిగా సాక్షాత్కరించారన్నారు.

1960లో బాబా స్థాపించిన సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం వచ్చిందన్నారు. భగవాన్ మనోదర్శనంద్వారా దేశ విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారని, ఎవరూ పిలవకున్నా వారంతట వారే వచ్చి బాబా సిద్ధాంతాన్ని పాటిస్తున్నారన్నారు. 102 సత్యాసాయి పాఠశాలల్లో 60 వేలమంది విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నారన్నారు. ట్రస్ట్ ఆస్పత్రుల ద్వారా 3 వేల మందికి ప్రతిరోజూ వైద్య సేవలు అందిస్తున్నారని, దాహార్తిని తీర్చడానికి రూ.550 కోట్లతో ఎపి, తెలంగాణ, తమిళనాడులో 16 వందల గ్రామాల్లో 30లక్షల మందికి పైగా త్రాగునీరు అందిస్తున్నారన్నారు. ఆయన సేవలను వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు నిర్వహి స్తోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నానన్నారు. వసుధైక కుటుంబం భారతీయులకు మూలం అని, సత్యసాయి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాబానే ఇక్కడికి రప్పించినట్లు భావిస్తున్నానన్నారు.

# సాగునీటి వ్యవస్థను నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వం

## - మంత్రి రామానాయుడు

**విజయవాడ, నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు నీటి కేటాయింపులు తిరిగి సమీక్షించేలా దారుణమైన అన్యాయం చేస్తుంటే.. ఎపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఎపి ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఒక్క మాటైనా మాట్లాడారా జగన్? ఆ సమావేశంలో పెదవి విప్పకుండా ఇంత దారుణమైన అన్యాయం చేసింది మీరుకాదా? తెలంగాణ ముఖ్యమంత్రిగా కెసిఆర్ తమకు అనుకూలమైన డిమాండ్లుచేశారు. ఆభేటీలో కేంద్రమంత్రి కెసిఆర్, మీరూ ఉన్నారు. విభజన చట్టం ప్రకారం ఇలా తిరిగి సమీక్షించే అధికారం లేదు. అని ఒక్క మాట ఆనాడు మాట్లాడారా?మా ప్రభుత్వమేదో నీటి కేటాయింపులకు అన్యాయం చేస్తోందని విమర్శిస్తూ,లేఖలు రాస్తున్నారు. రాయలసీమకు అసలు ద్రోహి మీరు కాదా?' అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కృష్ణా జలాలకు సంబంధించి ట్రిబ్యునల్ ముందు ఎపి ప్రభుత్వం సరిగా వాదించడం లేదని,సాక్షి ఎకె గోయల్ ప్రమాణపత్రం సరిగా లేదంటూ జగన్ రాసిన లేఖపై మంత్రి స్పందించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...రాష్ట్ర విభజన తర్వాత 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ 512 టీఎంసీలు తెలంగాణ 299 టీఎంసీలు వాడుకునేందుకు రెండు రాష్ట్రాలూ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆ ఘనత మా ప్రభుత్వానిదే. ఈ కేటాయింపులు తిరగతోడే నిర్ణయం తీసుకున్నది జగన్ ప్రభుత్వంలోనే అన్నారు.జల వివాదాలకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య పరిష్కారం కాకపోతే కేంద్ర జలశక్తి మంత్రి అధ్యక్షతన ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఉంటుంది. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అందులో ఉంటారు. 2020లో నిర్వహించిన ఎపెక్స్ కౌన్సిల్ సమావేశంలోనే ఎపికి అన్యాయం చేశారు. మన రాష్ట్ర నీటి కేటాయింపులను తిరిగి సమీక్షించాలని కేసిఆర్ డిమాండ్ చేశారు.

ఆ రోజు ఎపీ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ ఒక్క మాట కూడా అనలేదు. కేసీఆర్ డిమాండ్లను వ్యతిరేకించలేదన్నారు.కృష్ణా డెల్టాకు ఉన్న 152 టీఎంసీలు,సాగర్ కుడి కాలువకున్న 132టిఎంసీలు,సాగర్ ఎడమ కాలువకున్న 31.9 టిఎంసీలు, ఎస్ఆర్‌బిసికి ఉన్న 19 టీఎంసీలను మళ్ళీ సమీక్షించే అధికారం కృష్ణా రెండో ట్రిబ్యునల్‌కు అప్పగించాలని ఈ రోజు చర్చిస్తే,జగన్ కనీసం అభ్యంతరం వ్యక్తం చేయలేదు. రాష్ట్రానికి ఇంత ద్రోహంచేసి ఇప్పుడు మాట్లాడటం ఏమిటి? పోలవరం నీటి మళ్లింపులో 45 టీఎంసీలు...తెలంగాణ కావాలంటున్నా అభ్యంతరం వ్యక్తం చేయలేదు.ఎకె గోయల్ ఆఫిడవిట్ లేదని విమర్శలు చేస్తున్నారు. కేంద్ర జలసంఘంలో గోయల్‌కు 20 ఏళ్ల అనుభవం ఉంది. ఆయన వాదన,శక్తిని పరీక్షించేలా జగన్ మాట్లాడటం దురదృష్టకరమన్నారు.

# నకిలీ మద్యం కేసులో డైరీలో చెబుతున్న నిజాలు

>> వచ్చిన పేరు మనోజ్‌కుమార్ జైన్ అలియాస్ ముతా మనోజ్. విజయవాడ వన్‌టౌన్‌లో పోలిశెట్టి వారి వీధిలో ప్లాస్టిక్ సీసాలు, మూతల వ్యాపారి. అద్దేపల్లి అన్నదమ్ములు వెల్లడించిన వివరాలతో మనోజ్ వ్యవహారం బయటకు వచ్చింది. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, అసలు అద్దేపల్లి జనార్ధనరావు ఎవరో తెలియదని బుకాయిస్తున్న అతడి లింకులను అధికారులు గుర్తించారు. ప్లాస్టిక్ సీసాలు, సిల్వర్ మూతలను అద్దేపల్లి జనార్ధనరావుకు విక్రయించినట్టు నిర్ధారించారు. ఒక సిల్వర్ మూత 2530పైసలు ఉంటుంది. ఒక్కో మూతను రూపాయి నుంచి రూ.1.50కు అద్దేపల్లికి సరఫరా చేశాడు. ఒక ప్లాస్టిక్ సీసా ఖరీదు రూపాయినుంచి రూ.1.50ఉంటే దాన్ని రూ.2.50 నుంచి 3 రూపాయలకు విక్రయించాడు. ఈ విధంగా జనార్ధనరావు నుంచి రూ.లక్షలు ఆదాయంగా పొందాడు. అద్దేపల్లి సోదరుల బ్యాంక్ స్టేట్‌మెంట్లు వారి ముందు ఉంచి లెక్కలు చెప్పాలని ప్రశ్నించినప్పుడు మనోజ్ అధికధరల పాత్ర అధికారులకు చిక్కింది.ఈ కేసులో మాజీమంత్రి జోగి రమేశ్, ఆయన సోదరుడు రామును అరెస్టు చేసినప్పుడు అద్దేపల్లి సోదరులు ఇచ్చిన సమాచారంతో ఏ19గా మనోజ్ కొఠారి పేరును చేర్చారు. దీంతో అద్దేపల్లి సోదరులకు ప్లాసిక్ట్ సీసాలు, మూతలు సరఫరా చేసిన మనోజ్ కుమార్ జైన్ అలియాస్ ముతా మనోజ్ తెలివితేటలను ఉపయోగించడం మొదలుపెట్టాడు. జరిగిన పొరపాటును గుర్తించిన అధికారులు దాన్నిసరిచేసే ప్రక్రియమొదలుపెట్టారు. కేసుడైరీలో ముతా మనోజ్‌కు బదులుగా మనోజ్ కొఠారిపేరు పేర్కొన్నామని, దాన్ని తొలగించి అసలు పేరును చేర్చామని ఆరో అదనపుజ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో మెమో దాఖలు చేశారు.

# తల్లిపాలల్లో యురేనియం ఆనవాళ్లు

## బిడ్డలపై ప్రభావం చూపుతాయంటున్న శాస్త్రవేత్తలు

**పాట్నా, నవంబరు 23:** తల్లి పాలపై జరిగిన అధ్యయనాల్లో యురేనియం ఆనవాళ్లు కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. తల్లి పాలు తాగే బిడ్డలపై ప్రభావం పడుతుందని ఆ నివేదికహెచ్చరించింది. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుమతించిన పరిమితి కంటే చాలా తక్కువగా యురేనియం స్థాయిలు ఉండటంతో ఎలాంటి భయం అవసరంలేదని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. బీహార్ రాజధాని పాట్నాలోని మహవీర్ క్యాన్సర్ సంస్థాన్ పరిశోధనా కేంద్రం, ఢిల్లీకి చెందిన లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ, ఎయిమ్స్ శాస్త్రవేత్తల బృందం బీహార్‌లో ఒక అధ్యయనాన్ని నిర్వహించింది. బిడ్డలకు పాలిచ్చే 40 మంది తల్లుల నుంచి తల్లి పాలు నమూనాలు సేకరించారు. వాటిలో యూరేనియం ఆనవాళ్లను పరిశీలించారు. బీహార్‌లో సేకరించిన 40 మంది తల్లుల పాల నమూనాల్లో యూరేనియం238 ఆనవాళ్లు కనిపించాయి. 5 పిపిబి (పార్ట్స్ పర్ బిలియన్) వరకు ఉన్నట్లు శాస్త్రవేత్తల బృందం గుర్తించింది. దీంతో తల్లులతోపాటు తల్లిపాలు తాగే శిశువులకు క్యాన్సర్ కారక ఆరోగ్య ప్రమాదం 70 శాతం వరకు పొంచి ఉన్నట్లు అంచనా వేశారు. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) అనుమతించిన పరిమితుల కంటే బీహార్‌లోని తల్లుల పాలలో యురేనియం స్థాయిలు తక్కువగా ఉన్నట్లు ఆ అధ్యయనంలో పేర్కొన్నారు. భూగర్భ జలాల్లో యురేనియం స్థాయిలు పెరుగుతుండటం దీనికి కారణమని తెలిపారు. దీని వల్ల దీర్ఘ కాలంలో తల్లులతోపాటు శిశువులపై చాలా హానికరమైన ఆరోగ్య ప్రభావాలు చూపవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటిష్ జర్నల్ 'సైంటిఫిక్ రిపోర్ట్స్'లో ఈ అధ్యయనాన్ని ప్రచురించారు. బీహార్ అధ్యయన ఫలితాలు శిశువుల ఆరోగ్యంపై వాస్తవ ప్రభావం తక్కువగా ఉంటుందని ఈ అధ్యయనానికి సహ రచయితగా ఉన్న ఎయిమ్స్ ఢిల్లీకి చెందిన డాక్టర్ అశోక్ శర్మ తెలిపారు. మహిళలు తప్పనిసరిగా పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం కొనసాగించాలని చెప్పారు. మరోవైపు ఎలాంటి ఆందోళన అవసరం లేదని జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్డీఎంఏ) సభ్యుడు, బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ మాజీ గ్రూప్ డైరెక్టర్, సీనియర్ అణు శాస్త్రవేత్త డాక్టర్ దినేష్ కే అస్వాల్ తెలిపారు.

# కల్తీ నెయ్యి కేసు

>> మరీ 2020-2024 మధ్యకాలంలో కల్తీనెయ్యి సరఫరా వెనుక కుట్ర ఎవరిదనేది తేల్చేందుకు సిట్ అధికారులు మరోసారి మాజీ ఇఒ,మాజీ ఛైర్మన్‌లను తిరుపతిలోని సిట్ కార్యాలయానికి పిలవాలని ఆలోచనచేస్తున్నారనేది తెలుస్తోంది. గత వైసిపి హయాంలోని టిటిడి బోర్డు, అధికారులు, కొనుగోళ్ళకమిటీ అందరూ కలసి ఏ మాత్రం అర్హతలేని ఇతర రాష్ట్రాల్లోని డెయిరీలకు నెయ్యి సరఫరాకు టెండర్లు కట్టబెట్టారనేది కీలకంగా సేకరించిన సమాచారం. అదే ఆధారాలతో ఈ కేసులో 24మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఐదారుమంది పాత్రధారులు బెయిల్‌పై బయట ఉన్నారు. ఇటీవల కల్తీనెయ్యి సరఫరాకు బోలేబాబాడెయిరీకి అవసరమైన రసాయనాలను సరఫరా చేశాడనే ఆధారాలతో అజయ్‌కుమార్‌ను అరెస్ట్‌చేసి సిట్ రిమాండ్‌కు తరలించింది. ఆతరువాత టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఏ చిన్న అప్పన్నను అరెస్ట్‌చేసి కొన్ని ఆధారాలు సేకరించారు. ఆ తరువాత అతనిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.అయితే చిన్నఅప్పన్న ఖాతాలో భారీగా కోట్లరూపాయలు బ్యాంకు నిల్వలు ఉండటం, స్థిరాస్థులు ఉన్నట్లు తేల్చిన సిట్ అవి ఎలా సంపాదించాడనేది సమాచారం రాబట్టింది. ఆ దిశగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఇంట్లో సుబ్బారెడ్డిని విచారణ చేసిన సిట్‌కు వైవి సమాధానాలు తనకెలాంటి సంబంధంలేదని, 2018 తరువాత అప్పన్న తనవద్ద లేడని, తనతో అతనికి ప్రమేయం లేదని వెల్లడించాడనేది కీలక విషయం. అయితే 2022లో బోలేబాబా డెయిరీ, ప్రీమియర్ అగ్రి ఫుడ్స్, వైష్ణవిడెయిరీ, ఏఆర్ డెయిరీల యాజమాన్యం. ప్రతినిధులతో ఎవరు మాట్లాడారు, వారి నుండి కమీషన్ల రూపంలో లావాదేవీలు ఎవరికి చేరాయనే విషయాలపై సరైన సమాధానాలు ఇవ్వలేదనేది సిట్ సమాచారం. మరీ ఈ సమయంలో ఓ వైపు మాజీ ఇఒ ధర్మారెడ్డి, మరోవైపు మాజీ ఛైర్మన్ వైవి వివరాలను బేరీజువేసుకుంటూ అసలు సూత్రధారులను తేల్చేపనిలో కదులుతూన్నారు. ఇప్పుడు మరోవిడత ఆ ఇద్దరు ప్రముఖులను విచారణకు పిలిచి తదుపరి చర్యలకు ఉపక్రమించే అవకాశం లేకపోలేదనేది గుప్పుమంటోంది. తిరుమలకు 2020-24మధ్యకాలంలో లడ్డూలకు నెయ్యిసరఫరాకు సంబంధించి వివిధ డెయిరీలకు అనుమతులిచ్చిన అసలు సూత్రధారులు ఎవరనేది తేల్చేందుకు మరోసారి ఆ ఇద్దరినీ పిలిచి వివరాలు రాబట్టనున్నారనేది తెలుస్తోంది. ఇప్పటికే రిమాండ్‌లో ఉన్న నిందితుల రిమాండ్ రిపోర్టులుకూడా సిట్ కీలకంగామారింది. పాత్రధారులు రాజశేఖరన్,విపిన్‌జైన్, పోమిల్‌జైన్, అపూర్వవినయ్‌కాంత్ చావ్డాలు తెలిపిన ఆధారాలను మరోసారి పునఃపరిశీలించి ఈ నెలాఖరులో క్లైమాక్స్‌కు తీసుకురావాలనే ఆలోచనతో సిట్ ఉంది. బోర్డులో కొనుగోళ్ల కమిటీ సభ్యులు, టిటిడి అధికారులు ఎవరుకీలకమనేది ఇక సిట్‌తీసుకునే చర్యలపై ఆధారపడింది.

# నిస్వార్థ సేవల ప్రతిరూపం బాబా

>> యొక్క దైవిక శక్తికి నిదర్శనమన్నారు. "ఇక్కడకు రావడం దైవానుగ్రహం లేకుండా సాధ్యం కాదని, తనకు ఈ పవిత్రక్షేత్రాన్ని సందర్శించే అవకాశం వచ్చినందుకు కృతజ్ఞత వ్యక్తం చేశారు. ఓ తమిళ కవి తన పద్యాలను ఉదహరిస్తూ, ఇతరుల కోసం జీవించే జీవితం మాత్రమే నిజమైన ఆధ్యాత్మికత అని వివరించారు. సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ దేశవ్యాప్తంగా అందిస్తున్న మహత్తర సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉచిత విద్య అందిస్తున్న సత్య సాయి విశ్వవిద్యాలయం, గ్రామీణ ఆరోగ్య సేవలు, ఉచిత గుండె శస్త్రచికిత్సలు, తాగునీటి ప్రాజెక్టులు, విపత్తు సహాయ కార్యక్రమాలు లక్షలాది మందికి జీవనాధారమవుతున్నాయన్నారు. ముఖ్యంగా తెలుగు గంగ ప్రాజెక్ట్ పునరుద్ధరణ, చెన్నైకు నిరంతర తాగునీరు అందించడంలో సాయిబాబా చేసిన సేవలను గుర్తుచేశారు.ప్రపంచం నేడు సంఘర్షణలు, ఒత్తిడితో నిండిన సమయంలో భగవాన్ బోధించిన ప్రేమ, ఐక్యత, సేవవంటి విలువలు మరింత అవసరమని స్పష్టం చేశారు. భగవాన్ మహాసమాధి తరువాత కూడా ఇక్కడికి వచ్చి సేవలో కొనసాగుతున్న భక్తులకు అభినందనలు తెలియజేశారు. "సేవే మానవత్వాన్ని కలుపుతుందనీ, ప్రేమ ద్వేషాన్ని జయిస్తుందన్నారు. కుటుంబాల్లో, సమాజంలో, దేశంలో శాంతిని పెంపొందించడం మన బాధ్యత," అని పేర్కొంటూ భగవాన్ వారసత్వాన్ని కేవలం మాటల్లో కాదు, సేవలో కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# ఘోర ప్రమాదం

>> మంది 'తుఫాన్' ట్రావెల్ వాహనంలో కాశి, అయోధ్య, ఒరిస్సాలోని పూరి జగన్నాథ్ దర్శనం చేసుకుని, శ్రీశైలం వెళ్లేందుకు బయలుదేరారు. రాత్రి రెండు గంటల సమయంలో ఎత్తురాళ్లపాడు గ్రామ సమీపంలో రోడ్డు ప్రక్క నిల్చుని ఉన్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో మధ్యప్రదేశ్‌కు చెందిన బోరో సింగ్ పవర్ (60), విజయ్ సింగ్ తోమర్ (65), ఉషీర్ సింగ్ (62), సంతోషి బాయ్ (62)లు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వారిని కోటబొమ్మాళి సామాజిక ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు. గాయపడ్డ సునీల్ పటేల్ (డ్రైవర్), సంతోష్ బాయ్, సిమాన్ భాయ్, చీరబాయ్, సావిత్రి బాయి, శకుంతల బాయిలను నరసన్నపేట ప్రభుత్వాసుపత్రికి చికిత్స కోసం హైవే అంబులెన్స్ సహాయంతో తరలించారు. ఈ మేరకు తమ బంధువులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు. వారు బంధువులు వచ్చిన వెంటనే మృతదేహాలను అప్పగిస్తామని సిహెచ్.శ్రీనివాస్ తెలిపారు. కాగా ఇదే సంఘటన స్థలంలో తరచూ ప్రమాదాలు జరుగుతుండడం, ఇటీవల కాలంలో ఇక్కడే జరిగిన ఒక ప్రమాదంలో ముగ్గురు ఒరిస్సా వాసులు మృతి చెందడం పరిసర ప్రజలకు ఆందోళనకు గురి చేస్తుంది.

## వారం - వర్జ్యం

24-11-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చవితి రా.9.20
పూర్వాషాఢ రా.9.51
వర్జ్యం : ఉ.6.32-8.17,అనూరాధ కార్తె
దు.మ.12.18-1.03, మ.2.33-3.18
శుభసమయం : ఉ.11.00-11.45
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం:** మిత్రవర్గంలోని ఒకరితో విభేదం ఏర్పడుతుంది. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. శుభవార్తలు అందుకొంటారు.

**వృషభం:** మొండితనాన్ని, పట్టుదలను కలిగి ఉంటారు. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి.

**మిథునం:** మిమ్మల్ని నిందారోపణలకు గురి చేస్తున్న వారిపై ప్రతి దాడికి దిగుతారు. నరఘోష అధికంగా ఉంటుంది.

**కర్కాటకం:** ప్రత్యర్థులను సమస్యలు సృష్టించినా వాటిని అధిగమించి ముందుకు సాగుతారు. ఉద్యోగంలో స్వల్ప మార్పులు.

**సింహం:** సోదరుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. క్రయ విక్రయాలలో తొందరపాటు వద్దు.

**కన్య :** కుటుంబసభ్యులతో ముఖ్యమైన విషయాలు చర్చించి ఓ నిర్ణయానికి వస్తారు. వాహన యోగం కలదు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** అనధికార యత్నాలు, ప్రయాణాలను సాగిస్తారు. నూతన ఉద్యోగం యత్నం ఫలిస్తుంది. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** విభేదాలతో, అపోహలతో ఇన్నాళ్ళు సాగిస్తూ వస్తున్న ఉద్యోగానికి స్వస్తి చెబుతారు. గోపత్యకు ప్రాధాన్యత నిస్తారు.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారాలలో చోటు చేసుకున్న అవకతవకలను పరిష్కరించుకుంటారు. వాహన సౌఖ్యం కలదు.

**మకరం:** రావలసిన ఋణాలు మీరు చెల్లించవలసిన చెల్లింపులను బేరీజు వేసుకుంటారు. దైవ సంబంధితమైన కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కుంభం:** అనుకున్న పనులు పూర్తయ్యే వరకు మనస్సులోని మాటను ఎవరికీ చెప్పకూడదని భావిస్తారు. సోదరుల నుండి శుభవార్తలు.

**మీనం:** అనుకున్న పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. తగు విధంగా ప్రణాళికలు రూపొందించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఆదివారం లక్నోలో యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌కు జ్ఞాపికను అందిస్తున్న బాలకృష్ణ

# యుపి సిఎం ఆదిత్యనాథ్‌తో బాలకృష్ణ భేటీ

**విజయవాడ, నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో సమావేశమయ్యారు. లక్నోలోని సిఎం ఆదిత్యనాథ్ నివాసంలో ఆదివారం ఈ భేటీ జరిగింది.భేటీలో భాగంగా యోగి ఆదిత్యనాథ్ పరిపాలన తీరును ప్రశంసించారు.ఆయనకు జ్ఞాపికను అందజేసారు.ఆదిత్యనాథ్ బాలకృష్ణ చిత్రాలు చాలా చూసానని, అవన్ని ఆయన నటనకు అద్దం పడుతున్నాయన్నారు.దివంగత ఎన్టీఆర్ స్థాయిలో మీ నటన ఉంటుందని అభినందించారు.ఇది మర్యాదపూర్వక సమావేశమే అయినప్పటికీ, తన రాబోయే చిత్రం అఖండ 2 ప్రమోషన్లలో భాగంగానే బాలకృష్ణ చిత్ర బృందంతో ఆయన్ను కలిసినట్లు స్పష్టమవుతోంది. ఈ సమావేశానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనండి

>> గిరిజన పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పర్చేందుకు ఏపీ టూరిజం ఫోరం ముందుకు వచ్చింది. ఐటిడిఎ పాడేరుతో ఒప్పందం చేసుకుందని సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా తెలిపారు. ఇప్పటికే 4010 హెక్టార్లలో స్థానిక రైతుల సహకార సంస్థతో కలిసి ఐటిసి కాఫీని సాగుచేస్తోంది. కాఫీ బోర్డు కూడా గిరిజన ప్రాంతాల్లో కాఫీ సాగు విస్తరణ, నాణ్యమైన కాఫీ పంట ఉత్పత్తి, సాగులో సుస్థిర విధానాల అమలు కోసం ఒప్పందం చేసుకుంది. గిరిజన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ కల్పించే అంశంపై ఫ్రాంటియర్ మార్కెటింగ్, ఈజీ మార్ట్ సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాన్ని చేసుకున్నాయి. పసుపు ఉత్పత్తి, వివిధ టర్మరిక్ ఉత్పత్తులకు మార్కెటింగ్ ను అనుసంధానించటం, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎక్విప్ సంస్థ ఐటిడిఎతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీజన్ల వారీగా ఉత్పత్తి అయ్యే అటవీ ఉత్పత్తులను గిరిజన మహిళా సంఘాల ద్వారా విక్రయించేందుకు వీలుగా అవగాహన కల్పించేందుకు ఐఎస్బీ సంస్థ మరో కీలకమైన ఒప్పందం చేసుకుంది. ఇక పర్యాటక రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో హోమ్ స్టేలను ఏర్పాటు చేసేందుకు ఓయో హోమ్స్, హోమీ హట్స్ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. గిరిజన విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుకోసం మార్పు సొసైటీ కూడా ఎంఓయూ చేసుకుంది. అలాగే ప్రకృతి సేద్యం, మార్కెటింగ్ సదుపాయాలు, జీవనోపాధి తదితర అంశాల్లోనూ అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. గిరిజన పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పర్చేందుకు ఏపీ టూరిజం ఫోరం ముందుకు వచ్చిందని వివరించారు.

# 12 ప్రధాన వాణిజ్య బ్యాంకులు

>> తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో, ఇప్పటికే వివిధ బ్యాంకులకు కావలసిన, వారిని బ్యాంకులు ఏర్పాటు చేసుకోవడానికి ఎపి ప్రభుత్వం ఆహ్వానించింది. కూటమి ప్రభుత్వం ఎపి రాజధాని అమరావతి అభివృద్ధికి ప్రత్యేకమైన దృష్టి సారించింది. రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడానికి కేంద్ర సహకారాన్ని కూడా తీసుకుంటుంది. ఇందులో భాగంగా భారీ నిధులను సమకూర్చుకుంటూ రాజధాని అమరావతిలో మళ్లీ కంపెనీలు భారీ పెట్టుబడులు పెట్టడానికి కీలక సంస్కరణలను అమలు చేస్తోంది.అయితే 12 బ్యాంకుల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సీతారామన్ ప్రత్యక్షంగా వచ్చి చేస్తారా లేకా, వర్చువల్‌గా పాల్గొంటారా అనేది ఇప్పటివరకు ఇంకా స్పష్టత రాలేదు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆర్బీఐతో పాటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా మొత్తం 25 జాతీయ, ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు, అధికారుల నివాస భవనాల నిర్మాణాలకు అమరావతిలో శంకుస్థాపన జరగనుంది.ఈ శంకుస్థాపన కార్యక్రమం ముగిసిన వెంటనే నిర్మాణ పనులనుకూడా ప్రారంభిస్తారు. ఈ బ్యాంకుల ప్రాజెక్టు అమరావతిలో ఏర్పాటు చేయడం ద్వారా ఇది రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో కీలకపాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం రాజధాని అమరావతిలో ఎపి ప్రభుత్వం చేపట్టిన అనేక నిర్మాణ పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇక శంకుస్థాపన జరిగితే బ్యాంకుల నిర్మాణ కార్యక్రమాలు కూడా శరవేగంగా జరగనున్నాయి.

# బంగాళాఖాతంలో వాయుగుండం!

>> న్నారు. ఇది సముద్రంలోనే దిశ మార్చుకునే అవకాశముందని చెబుతున్నారు. దీని ప్రభావంతో ఈ నెల 28 నుంచి డిసెంబరు 1 వరకు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఆదివారం ప్రకాశం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది.

# జాతీయ రహదారులు

>> వరకు 4 వరుసలుగా, అక్కడినుంచి లక్ష్మీపురం దాకా రెండు వరుసలుగా విస్తరించను న్నారు. భూసేకరణ వ్యయం, ఇతర ఖర్చులు కాకుండా సివిల్ పనులకు రూ.2 వేల కోట్లను వెచ్చించనున్నారు.

**కొనసాగుతున్న విస్తరణ పనులు**

పామర్రు నుంచి ఆకివీడు వరకు 60 కి.మీ. మేర ఇప్పటికే విస్తరణ పనులు సాగుతున్నాయి. 45కి.మీ. రెండు వరుసలుగా, 15కి.మీ. నాలుగు వరుసలుగా విస్తరిస్తున్నారు. ఇప్పుడు ఆకివీడు నుంచి భీమవరం మీదుగా దిగమర్రు వరకు 44.94కి.మీ. విస్తరణకు డిపిఆర్ పంపారు. ఇందులో 40కి.మీ. 4 వరుసలు, మిగిలినది 2 వరుసలుగా విస్తరించేందుకు రూ.3,256 కోట్లతో అంచనాలు వేశారు. వాస్తవానికి పామర్రు నుంచి దిగమర్రు వరకు (ఎన్‌హెచ్165) మొత్తం ప్రాజెక్టు విస్తరణ గతంలో మంజూరైంది. భీమవరం బైపాస్ ఎలైన్‌మెంట్ విషయంలో కోర్టు కేసుల కారణంగా పామర్రు నుంచి ఆకివీడు వరకు మాత్రమే గతంలో పట్టాలెక్కింది. ఇప్పుడు కోర్టు కేసులు పరిష్కారం కావడంతో ఆకివీడుదిగమర్రు మధ్యనా విస్తరణ చేపట్టనున్నారు.

# ఎఐ దుర్వినియోగానికి కళ్లెం వేయాలి

>> ఉండాలనిసూచించారు. ఇదేవ్యవస్థను భారత టెక్నాలజీ రంగానికి వర్తింపచేసామని మంచి ఫలితాలను ఇస్తోందన్నారు. స్పేస్ అప్లికేషన్లు, కృత్రిమ మేధ, డిజిటల్ చెల్లింపులు వ్యవస్థల్లో గ్లోబల్ లీడర్‌గా ఎఐ ఉందని అన్నారు. అలాగే సంక్లిష్ట ఖనిజాలు, అరుదైన ఖనిజవనరులు, కృత్రిమమేధ వంటి వాటిపై సత్వర కార్యాచరణలు అవసరమని సూచించారు. ఎఐ దుర్వినియోగం అరికట్టి ప్రపంచ అభ్యున్నతికి కృషిచేసేందుకు వినియోగించాలని పిలుపునిచ్చారు. ఎఐ డిజైన్, పారదర్శకత, కఠిన ఆంక్షలుతో ఉండాలని, డీప్‌ఫేక్స్, క్రైమ్, ఉగ్ర కార్యకలాపాల్లో ఎఐ వినియోగంపై కఠినాతికఠినమైన ఆంక్షలుండాలని అన్నారు. ఎఐ వినియోగంలో నిర్ణయంమానవ మేధస్సుకే విడిచిపెట్టాలన్నారు. ప్రతిభకు కట్టం కట్టే విధంగా భవిష్యత్తు సంవత్సరాల్లో జి20 ఒక గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ ఏర్పాటుచేయగలదని ఆశిస్తున్నట్లు మోడీ తెలిపారు. జి20 సదస్సుకు హాజరైన ప్రధానిమోడీ ఈ సందర్భంగా పలువురు ప్రపంచనేతలతో భేటీ నిర్వహించారు. వారిలో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంపోసా, ఇటలీప్రధాని జార్జియా మెలోనీ, బ్రెజిల్ అధ్యక్షుడు లులా డిసిల్వాలతో వేరువేరుగా భేటీలునిర్వహించారు. ఈమూడుదేశాలు సంయుక్తంగా డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్ (డిఐఎ)ను ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు. యుపిఐ, కోవిన్, సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాను పరస్పరంపంచుకోవాలన్నారు. ఇండియా, బ్రెజిల్ దక్షిణాఫ్రికా సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఇబ్సా నిధికూడా చర్చల్లో ప్రస్తావించారు. ఈనిధులతో ఇప్పటికే 40దేశాల్లో విద్య,వైద్యం, మహిళాభివృద్ధి, సైరవిద్యుత్ అంశాలపైనిచేస్తున్నాయని అన్నారు. ఇబ్సాకూటమి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వంటిప్రపంచ స్థాయి సంస్థల్లో మార్పులు రావాల్సినఅవసరాన్ని గుర్తుచేస్తోందని మోడీ పేర్కొన్నారు.

# కొత్త సిజెఐ సూర్యకాంత్ నేడు ప్రమాణం

**న్యూఢిల్లీ, నవంబరు 23:** భారత నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆయన చీఫ్ జస్టిస్‌గా బాధ్యతల్లో కొనసాగనున్నారు. ఇదిలావుంటే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి హర్యానా వ్యక్తిగా జస్టిస్ సూర్యకాంత్ గుర్తింపు పొందనున్నారు. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని హిస్సార్ జిల్లాలో జన్మించారు. 1981లో డిగ్రీ పూర్తి చేశారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అదే సంవత్సరం హిస్సార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా సాధన ప్రారంభించారు. 1985లో పంజాబ్ హర్యానా హైకోర్టుకు మారారు. 2001లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్ హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకు ఆ రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌గా పనిచేశారు. 2018 అక్టోబర్ 5న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రెండు దశాబ్దాలుగా వివిధ ధర్మాసనాల్లో పనిచేసిన జస్టిస్ సూర్యకాంత్ పలు కీలక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు.

24-11Pg3exHMNWJQE 3_24-11Pg3exHMNWJQE.qxd 23/Nov/25 11:46 PM Page 1



# సిఆర్డీఏ భవనాలకు హరిత ధృవీకరణ

## జారీ చేసిన గ్రీన్ బిజినెస్ సర్టిఫికేషన్ సంస్థ

**విజయవాడ,నవంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయం ఎదురుగా పీఈబీ (ప్రీ ఇంజనీర్డ్ బిల్డింగ్) విధానంలో నిర్మించిన 4 బ్లాక్‌లకు 'ఎడ్జ్'(ఎక్సెలెన్స్ ఇన్ డిజైన్ ఫర్ గ్రేటర్ ఎఫిషియెన్సీస్) ధృవీకరణ పత్రం వచ్చింది. పర్యావరణరహిత విధానాలతో భవనాలను నిర్మించినందుకు జీబీసీఐ (గ్రీన్ బిజినెస్ సర్టిఫికెట్ ఇంక్)సంస్థ దీనిని జారీ చేసింది. హరిత నగరంగా అభివృద్ధి చేయాలనే బృహత్ ప్రణాళిక లక్ష్యం మేరకు భవనాలకు గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేషన్ పొందే ప్రయత్నంలో ఇప్పటికే సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం ఈ ధృవీకరణను సాధించిందిత. కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించడం ద్వారా పర్యావరణంపై దుష్ఫలితాలు పడకుండా ఆచరించిన విధానాల కారణంగా ఈ ధృవీకరణ వచ్చింది. భవనంలో విద్యుదీకరణ చేసే సమయంలోనే విద్యుత్ ఆదాకు తోడ్పడే ఉపకరణాలు, సామాగ్రిని వినియోగించారు. నీటి సంరక్షణ చర్యలతో పాటు పునర్వినియోగంపై ఎక్కువగా దృష్టి సారించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్,మెప్మా,ఏపీ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ తదితర విభాగాల కోసం సీఆర్డీఏ ఈ బ్లాక్‌లను నిర్మించింది. ఇప్పటికే మూడు నిర్మాణాలు పూర్తై ప్రభుత్వ విభాగాలు పని చేస్తు న్నాయి. మిగిలిన ఒక బ్లాక్ తుది మెరుగులు దిద్దుకుంటోంది.

## స్పెషల్ ఆఫీసర్ల పాలన ఆరు నెలలు పొడిగింపు

**విజయవాడ,నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 9 అర్బన్ లోకల్ బాడీలకు స్పెషల్ ఆఫీసర్ల పాలనను ప్రభుత్వం మరో 6 నెలలు పొడిగించింది. ఈ మేరకు మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యేక పాలన 2026 మే 5 వరకు కొనసాగుతుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఇందులో రాజాం, రాజమండ్రి, భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, తణుకు, గుడివాడ, బాపట్ల, గూడూరు అర్బన్ లోకల్ బాడీలు ఉన్నాయి. తదుపరి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనరు, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



## తిరుపతి ఐఐటి విశాఖ సిఇఎంఎస్‌తో ఒప్పందం

**శ్రీకాళహస్తి,నవంబరు 23 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటి సామాజిక రంగంలోనూ, వ్యాపారం రంగంలో మరో అడుగు ముందుకేసింది.ఈ నేపధ్యంలో ఆదివారం తిరుపతి ఐఐటి ప్రాంగణంలో విశాఖ పట్టణంని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైమ్ అండ్ షిప్ బిల్డింగ్‌తో అవగాహన ఒప్పందంపై ఇరు వర్గాలు సంతకాలు చేసాయి. ఈసందర్భంగా తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొ.డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఒప్పందం అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఇండస్ట్రీస్ 4.0 టెక్నాలజీలతో పరిశ్రమ విద్యా సహకారాన్ని బలోపేతం చేసే దిశగా కీలకమైన అడుగు పండిందని సత్యనారాయణ వివరించారు. ఈ భాగస్వామ్యం సీమెన్స్ లిమిటెడ్ నుంచి ఇన్-కైండ్ గ్రాంట్ ద్వారా మద్దతు ఇవ్వబడిన ఐఐటి యొక్క సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బలాలను కల్పిస్తుందన్నారు. సిమెన్స్ భాగస్వామిగా మరియు విప్రో ఎంటర్ ప్రైజెస్ ప్రైవేటు లిమిటెడ్ అమలు భాగస్వామిగా సిమెన్స్ నిరూపితమైన పారిశ్రామిక శిక్షణ సామర్థ్యాలను కలిగి ఉంటుందన్నారు. రెండు సంస్థలు సంయుక్తంగా డిజిటల్ తయారి, సిమ్యులేషన్, టెస్ట్ సొల్యూషన్స్,ఎలక్ట్రిక్ మరియు అటానమస్ వెహికల్స్ ఇండస్ట్రియల్ లాట్,ఫ్యాక్టరీ ఆటోమేషన్,మైక్రోగిడ్ టెక్నాలజీస్ వంటి రంగాలలో నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి అందిస్తాయని సత్యనారాయణ వివరించారు. ఈ సహకారం మేక్ ఇన్ ఇండియా,ఆత్మనిర్భర్ భారత్ మరియు ఇండస్ట్రీ 4.0 వైపు విస్తృత పురోగతితో సాహా జాతీయ చొరవలతో సమలేఖనం చేయబడిందని వివరించారు. ఫిబ్రవరి 2024లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వర్చువల్‌గా ప్రారంభించిన సిఎఇ,విప్రో సారధ్యంలోని 'ట్రైన్-ది-ట్రైనర్' కార్యక్రమం,స్మార్ట్ తయారి,ఇవి టెక్నాలజీలలె ఐఐటి అధ్యాపకులు ప్రారంభించి తదుపరి శిక్షణా కార్యక్రమాల ద్వారా దాని సామర్థ్యం క్రమంగా పెంచుకుంటూ పోతున్నామని డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు. ఈ కార్యక్రమాల్లో తనతోపాటు గోపి కృష్ణశివం సిఇఓ కె.ఎన్ సత్యనారాయణ, డాక్టర్ సాయి కృష్ణ, సవ్యసాచి మజుందార్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు.

## ఎస్సీ,ఎస్టీ యువతకు ఉచితంగా యూపీఎస్సి సివిల్స్ కోచింగ్


**అమరావతి, నవంబరు 23 ప్రభాతవార్త:** ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువతకు యూపీఎస్సీ సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఐఎఎస్ వి.ప్రసన్న వెంకటేష్ ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 13 నుంచి 26 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు మరిన్ని వివరాలకు https://apstudycircle.apcfss.in వెబ్ సైట్‌ని సంప్రదించాలని వెంకటేష్ తెలిపారు.

# నా మాటలు తప్పే..

## తమ్ముడితో కలసి క్షమాపణలు చెప్పిన యాంకర్ శివజ్యోతి



**తిరుమల,నవంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ క్యూలైన్లలో భక్తులకు అందించే అన్నప్రసాదాలపై వ్యంగ్యంగా మాట్లాడటం పొరపా టైందని, ఈ తప్పునకు క్షమాపణలు చెబుతున్నానని యాంకర్ శివజ్యోతి తెలిపారు. దీనికి సంబంధించి ఆమె వ్యాఖ్యలు వీడియో విడుదల చేశారు. ఇటీవల తాను, తన సోదరుడు, భర్త, స్నేహితులతో కలసి తిరుమలకు వచ్చామని, పదివేల రూపాయలు శ్రీవాణి దర్శనం టిక్కెట్ కొని దేవదేవుని దర్శనానికి వెళ్ళే సమయంలో క్యూలైన్లో అన్నప్రసాదాలు అందించడం, వాటిని తీసుకుని రిచెస్ట్ బిక్షగాళ్ళమని వ్యాఖ్యలు చేయడం దుమారం రేపింది. దీనిపై ఆమె భక్తులకు క్షమాపణలు చెబుతూ వీడి యోను విడుదల చేసింది. నా మాటలు తప్పు అని, నన్ను క్షమించాలని ఆమె విజ్ఞప్తి చేసింది. తనకు శ్రీవేంకటేశ్వరస్వామి అంటే ఎనలేని భక్తి అని, నాలుగునెలలుగా ప్రతి శనివారం వ్రతం కూడా చేస్తున్నానని తెలిపారు. తనకు అత్యంత విలువైన బిడ్డను ఆ దేవుడే వరంగా ఇచ్చాడని ,అలాంటిది నేనెలా దేవుడిని తప్పుగా మాట్లాడ తానని భావోద్వేగానికి గురయ్యారు. ఆమె క్షమాపణతో వివాదం సద్దుమణిగినట్లేనని తెలుస్తోంది.



## ఉదయం నుండి తిరుమలలో జడివాన

**తిరుమల,నవంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో సప్తగిరులపై జడివాన కురుస్తోంది. శనివారం సాయంత్రం నుండి జోరువాన కురిసినా ఆదివారం ఉదయం నుండి మళ్ళీ గంటగంటకూ తెరపించి తెరపించి బలమైన వాన కురుస్తోంది.కురుస్తున్న వర్షానికి తిరుమలకొండ జలమయంగా మారింది. అల్పపీడనం ప్రభావంతో రానున్న మూడురోజులు బలమైనవానలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో టిటిడి అధికారులు కూడా అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేశారు. జడివాన కురుస్తుండటంతో ఎప్పుడు బలంగా కురుస్తుందో, ఎప్పుడు తెరపిస్తుందో తెలియనిపరిస్థితి ఉంది. ఆలయం ముందుభాగం, పరిసరాలు,మాఢవీధుల్లో వర్షపునీటితో భక్తులు తడిసి ముద్దవుతున్నారు. వర్షాలతో వాతావరణం పూర్తిగా మారడంతో విపరీతమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండపై ఉన్న భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు చలికి వణుకుతున్నారు. వర్షాల కారణంగా తిరుమల ఘాట్‌రోడ్లలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం వుందని, వాహనదారులు ,భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి విజిలెన్స్ హెచ్చరిస్తున్నారు. వర్షం తగ్గుముఖం పట్టేవరకు భక్తులు తిరుమలలో సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. పొగమంచుతో భక్తులు,వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

# భవిష్యత్తు తరాలు సత్యసాయి మార్గంలో నడవాలి

## శత జయంతి ఉత్సవాలలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతం: త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

**పుట్టపర్తి టౌన్, నవంబరు 23, ప్రభాతవార్త:** భవిష్యత్ తరాలు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చూపించిన మార్గంలో నడవాలని ప్రేమ,సేవ, దైవస్ఫూర్తి మార్గాన్ని అనుసరించాలని త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పుట్టపర్తిలోని సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ విలువలు వికాసానికి భగవాన్ సత్యసాయి బాబా చేసిన సేవలు అపూర్వమని, 1950లో స్థాపించిన సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మానవత్వం మరియు దైవత్వం మధ్యనున్న దూరాన్ని తగ్గించేందుకు బాబా తీసుకున్న దైవ సంకల్పం అన్నారు. ఈ శత జయంతి ఉత్సవాలలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని గవర్నర్ పేర్కొ న్నారు. పుట్టపర్తి లోని ఒక చిన్న గ్రామంలో జనరల్ హాస్పిటల్ గా ప్రారంభమైన వైద్య సేవలు



ఆదివారం పుట్టపర్తిలో సత్యసాయి జయంతి సభలో మాట్లాడుతున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

ఈరోజు ప్రపంచ స్థాయికి ఎదగడం బాగా దివ్యకార్యానికి సాక్ష్యం అన్నారు. విశ్వవిద్యాలయాన్ని స్థాపించి కేజీ నుంచి పీజీ వరకు విలువలతో కూడిన ఉచిత విద్యను తెలివితేటలతో పాటు వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో గొప్ప పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఇది దేశంలో విలువల విద్యకు ప్రామాణిక ఉదాహరణగా నిలుస్తోందని గవర్నర్ అభిప్రాయపడ్డారు. రాయలసీమ లాంటి వెనుకబడిన ప్రాంతంలో తాగునీటి ప్రాజెక్టులు అందించడం ద్వారా బాబా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారని గవర్నర్ గుర్తు చేశారు. సత్య సాయి బాబా చేపట్టిన ప్రతి ప్రాజెక్టు ప్రజల మౌలిక అవసరాలను తీర్చడానికి అంకితమైందన్నారు. సత్య సాయి సేవా ఉద్యమం గ్లోబల్ సేవ ఉద్యమంగా ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది సేవాభావంతో ఐక్యం చేసిందని, వడ్రంగి నుండి సీఈవో వరకు, పాట్నా నుండి పెరుగ వరకు, గుజరాత్ నుండి కెనడా వరకు ఒకే సేవా ధ్యేయంతో ముందుకెళుతున్న ఒక్క మిలియన్ పైగా సాయి సేవలు సాయిబాబా బోధనలు ఒకే తాడు మీద కట్టేసాయని ఆయన పేర్కొన్నారు. సేవ ద్వారా ప్రతి వ్యక్తిలోని దైవత్వాన్ని వెలికి తీయాలన్నా బాబా సంకల్పం ఇప్పటికీ కొనసాగుతూనే ఉందని గవర్నర్ పేర్కొన్నారు.

# కార్మికులతోనే దేశం బలపడుతుంది

## వారి జీవన ప్రమాణాల పెంపునకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి సుభాష్

**తాడేపల్లి, నవంబరు 23 ప్రభాతవార్త:** కార్మికుడు బలపడితే దేశం బలపడుతుంది. కార్మికుల జీవన ప్రమాణాల పెంపు కోసం, భద్రత కోసం, గౌరవం కోసం ఈ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశవ్యాప్తంగా కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌లు చారిత్రాత్మక సంస్కరణలని తెలిపారు. సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ సామాజిక భద్రత కోడ్ 2020 సామాజిక భద్రత రంగంలో తొమ్మిది చట్టాలను ఏకీకరించి కొత్త కోడ్ తెచ్చామని, ముఖ్యంగా అసంఘటిత రంగం, గిగ్ ప్లాట్‌ఫామ్ వర్కర్లకు మొదటిసారిగా సోషల్ సెక్యూరిటీ ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా నేషనల్ మరియు స్టేట్ సోషల్ సెక్యూరిటీ బోర్డులు ఏర్పాటు



చేసి, సోషల్ సెక్యూరిటీ ఫండ్ సృష్టించామని వివరించారు. EPF, ESIC ప్రయోజనాలను అన్ని రంగాలకు విస్తరించాం. తల్లి, తండ్రి, భార్య, పిల్లలు మాత్రమే కాకుండా అత్త-మామలు కూడా ESIC వైద్య సేవలను పొందగలరన్నారు. మహిళ ఉద్యోగులకు 26 వారాల మాతృత్వ సెలవులు, అవసరమైతే Work From Home సౌకర్యం ఉంచామని తెలిపారు. పారిశ్రామిక వివాదాల కోడ్ 2020 51 సభ్యత్వం ఉన్న ట్రేడ్ యూనియన్‌కి చట్టబద్ధ గుర్తింపు ఇస్తున్నామని చెప్పారు.ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిలకు కూడా శాశ్వత ఉద్యోగుల్లాగే అన్ని ప్రయోజనాలు వర్తిస్తాయని స్పష్టం చేశారు.ఉద్యోగం కోల్పోయిన వారికి వర్కర్ రీస్కిల్లింగ్ ఫండ్ ద్వారా 15 రోజుల వేతనం అందిస్తామని తెలిపారు.300 మందికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో తొలగింపుకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ముఖ్యంగా కార్మికుడి ఇష్ట ప్రకారం 8 గంటలు లేదా 10 గంటల పని చేయవచ్చు అని తెలిపారు. 50 మందికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో శిశు సంరక్షణ కేంద్రం తప్పనిసరని పేర్కొన్నారు.

# హక్కుల సాధనకు సమష్టిగా కృషి: బొప్పరాజు వెంకటేశ్వర్లు

**శ్రీకాకుళం, నవంబరు 23 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆదివారం శ్రీకాకుళం జిల్లా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టములోని శ్రీకాకుళం జిల్లాలోని రెవెన్యూ సర్వీసుల సంఘం, రెవెన్యూ ఉద్యోగులందరూ వారి ప్రత్యేకతను కనబర్చుతూ మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా నిలిచారని ఇదే పంథాను అనుసరిస్తూ భవిష్యత్తులో ఐక్యమత్యంతో ప్రజలకు చేరువ అవుతూ రెవెన్యూశాఖ ఔన్నత్యాన్ని పెంచుతూ, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. జిల్లా మరియు రాష్ట్ర ఏపీ జేఏసీ అమరావతి నాయకత్వాలు ఎప్పుడు ఎలాంటి పిలుపులు ఇచ్చినా సంసిద్ధంగా ఉం డాలని, ఉద్యమం చేయడం ఏపీ జేఏసీ అమ రావతి ప్రధాన లక్ష్యం కాదని, సమస్యల పరిష్కారం ప్రధాన ధ్యేయమని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రధానంగా ముఖ్యమంత్రి సమస్యల సానుకూల పరిష్కారానికి సంసి ద్ధంగా



ఉన్నారని, తప్పకుండా ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతారని నమ్మకం ఉందని తెలిపారు. అలాగే రానున్న 2026 ఫిబ్రవరి 5వ తేదీన రాష్ట్ర ఏపీ జేఏసీ అమరావతి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం బొప్పరాజు వెంకటేశ్వర్లు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును వారి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంలో శ్రీకాకుళం జిల్లా ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ కె.శ్రీరాములు, సెక్రటరీ జనరల్ ఎస్.వి. రమణ, మహిళా విభాగం చైర్మన్ కె.ప్రవల్లిక ప్రియ, ఏపీఆర్ఎస్ఏ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి బి.వి.వి.ఎన్.రాజు, కోశాధికారి, మురళీధర్ నాయక్, సహాధ్యక్షులు యస్. గణపతిరావు, రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్లు సంఘం తరుపున పి.వేణుగోపాల రావు, టి.వేణుగోపాలరావు, భాషాపండితుల జిల్లా అధ్యక్షుడు పి.వసం తరావు, సమగ్ర శిక్ష అధికారుల రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షులు కామేశ్వరరావు, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు డి.రాజేష్, కార్యదర్శి పి.రాంజీ, కోశాధికారి జి.ఢిల్లేశ్వర రావు, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడు జి.అప్పారావు, కె.అప్పల నాయుడు, సురేష్, రామారావు, త్రినాథ రావు, జిల్లాలో ఉన్న జేఏసీ భాగస్వామ్య సంఘాల నాయకులు ఉద్యోగులు హాజరయ్యారు.

# ప్రేమతత్వమే సాయి బోధనల సారాంశం

## మాజీ ఎంఎల్ఏ ఎస్‌సివి నాయుడు

**శ్రీకాళహస్తి,నవంబరు 23 ప్రభాతవార్త:** సామాజిక ప్రేమతత్వమే పుట్టపర్తి సాయి బోధనలని మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు అన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని ముత్యాలమ్మగుడివీధిలో వెలసిన సాయి మందిరంలో సాయి బాబా శత జయంతి ఉత్సవాలను ఘనంగా ఏర్పాటు చేసారు. సాయి మందిరం నిర్వాహకులు పాండురంగయ్య సారధ్యంలో బారీ ఎత్తున కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు మాజీ శాసనసభ్యుడుఎస్‌సివి నాయుడు ముఖ్యఅతిధిగా మాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రేమ తత్వమే సత్యసాయి బాబా బోధనల సారాంశం అని వివరించారు.మనకు ఉన్నంతలో పొరుగు వారికి సాయం చేయటం ఆయన నేర్పిన అలవాటు అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో గడపటమే అత్యున్నత మానవ జన్మకు సార్థకమని మోక్ష కైవల్యానికి మార్గమని ఆయన సామాన్యులకు అర్థమయ్యేరీతిలో వివరించారు.ఈ సందర్భంగా సేవా సమితి



పేదలకు బట్టలు పంపిణీ చేస్తున్న మాజీ ఎంఎల్ఏ ఎస్‌సివి నాయుడు

నిరుపేదలకు బట్టల పంపిణి కార్యక్రమాలను ఏర్పాటు చేయగా ఎస్‌సివి నాయుడు పేదలకు బట్టల పంపిణి చేసారు.సత్యసాయి కలియుగంలో మానవ రూపంలో జన్మించిన పేదల పాలిట దేవుడుగా భావించవచ్చునన్నారు. మనిషి రూపంలో భగవంతుడు అప్పుడప్పుడుజన్మించి సేవలందిస్తారన్నారు. అలాంటి మహానీయుడు సత్యసాయి అన్నారు. సమాజ హితాన్ని కోరుతూ మానవాళిని సన్మార్గంలో నడిపించుటకు సత్యసాయి సేవలు మరువరానివన్నారు. ఆయన నిత్యం ఆధ్యాత్మిక చింతనతో గడిపి సమాజానికి మార్గదర్శకులయ్యారు. ఆయన నేటి సమాజానికి కావాల్సిన తాగునీరు,సాగునీరు, విద్య,వైద్యసేవలను అందించారన్నారు. 'సమాజాన్ని ప్రేమించండి-పరుల హితవు కోరండి' అంటూ సత్యసాయి ప్రసంగాలు ఎప్పటికి మరువలేమన్నారు. ఆయన బోధనలను ప్రతి ఒక్క ఆధ్యాత్మిక వాదే కాకుండా పాలకులు కూడా పాటించాలని సూచించారు. మనసులో దేవుని తలచుకొని, మనస్సును లగ్నం చేస్తూ ఆధ్యాత్మిక చింతనతో సామాజిక హితాన్ని కోరుకుంటూ సన్మార్గంలో సాగి జీవితాన్ని సార్థకం చేసుకోవాలని ఎస్‌సివి నాయుడు పిలుపునిచ్చారు. కాగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కూడా ముఖ్యఅతిధిగా హాజరై సత్యసాయి సేవలను భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమాల్లో డాక్టర్ చంద్రశేఖర్,సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.కాగా శ్రీకాళహస్తి మున్సిపల్‌కార్యాలయంలో కమిషనర్ భవాని ప్రసాద్ సారధ్యంలో సత్యసాయి బాబా శతజయంతోత్సవాలను నిర్వహించారు.

# పట్టుబడిన మావోయిస్టులను కస్టడీకి కోరనున్న పోలీసులు

## నేడు విజయవాడ కోర్టులో పిటిషన్

**విజయవాడ,నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** బెజవాడ పోలీసులకు చిక్కిన మావోయిస్టులను వారం రోజులు కస్టడీ కోరేందుకు విజయవాడ పోలీసులు చటవరం సన్నదమవుతున్నారు.మావోల కదలికలు, తదితర సమాచారం సేకరించేందుకు, దీనిపై లోతైన విచారణ జరపటానికి పోలీసులు ఈ నిర్ణయానికి వచ్చారు. కృష్ణాజిల్లా పోలీసులు అరెస్ట్ చేసిన మొత్తం 28 మంది మావోయిస్టులను 3 దఫాలుగా పోలీసులు కస్టడీ కోరనున్నారు. మొదటుగా 10 మందిని కస్టడీ కోరుతూ రేపు పిటిషన్ వేయనున్నారు. కృష్ణా జిల్లా పోలీసులు గత కొద్ది రోజులుగా నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో మొత్తం 28 మంది మావోయిస్టు నేతలు, క్యాడర్‌లను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వీరిలో నలుగురు సీనియర్ మావో నాయకులు కూడా ఉన్నారు. ఇప్పుడు పోలీసులు ఈ నలుగురి సహా మొత్తం 28 మందినీ పోలీస్ కస్టడీకి తీసుకోవడానికి సిద్ధమవుతున్నారు. రేపు (నవంబర్ 24) మొదటి దఫాలో మొదటి 10 మంది కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. అరెస్టయిన వారిలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు ఉన్నారు. వీరి ద్వారా మావోల రహస్య స్థావరాలు, ఆయుధ డంపులు, ఫైనాన్స్ ఛానెళ్లు, కొత్త రిక్రూట్‌మెంట్ నెట్ వర్క్ గురించి లోతైన సమాచారం సేకరించాలి. ఇటీవల ఏపీ, తెలంగాణ, ఒడిషా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోల కదలికలు పెరిగాయన్న నిఘా నివేదికలు ఉన్నాయి. ఈ తరుణంలోనే పోలీసులు దీనిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. నవంబర్ 24న మొదటి బ్యాచ్ - 10 మంది, నవంబర్ 26, 28 తేదీల్లో మిగతా 18 మందిని కస్టడీకి కోరబోతున్నారు. అరెస్టయిన వారిలో మహిళలు, విద్యార్థులు, మాజీ ఉద్యమకారులు కూడా ఉన్నారని, వీరంతా కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని అటవీ ప్రాంతాల్లో దాగి ఉంటూ పార్టీ పనులు చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# తిరుమల సమాచారం



## శ్రీవారి ఆశీస్సులతో సకలశుభాలు

### హైకోర్టు జడ్జి మానవేంద్రరాయ్

**తిరుమల,నవంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనస్సు ఆనందంగా ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్ తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో అందరికీ సకలశుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్న న్యాయమూర్తి తొలుత ధ్వజస్తంభానికి నమస్కరిం చారు. ఆనందనిలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.



## తిరుమలేశుని దర్శనంతో సకలశుభాలు

**తిరుమల,నవంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో సకలశుభాలు కలుగుతాయని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ప్రముఖులు ఆకాంక్షించారు. తిరుమలకు వచ్చిన భక్తులు సంతోషంగా స్వామివారిని దర్శనం చేసుకోగలుగుతున్నారన్నారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మాజీ ఎంపి మోపిదేవి వెంకటరమణ, ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ దంపతులు, సినీనటి నిక్కిగల్రానిలు కుటుంబంతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 28నుంచి షోడశదిన సుందరకాండ పారాయణం

**తిరుమల,నవంబరు 23ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం తిరుమలలోని వసంతమండపంలో ఈనెల 28వతేదీ నుండి డిసెంబర్ 13వరకు షోడశదిన సుందరకాండ పారాయణం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఈనెల 27వతేదీ సాయంత్రం ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠంలో అంకురార్పణ చేపడతారు. ఈ పారాయణంలో భాగంగా ప్రతిరోజూ ఉదయం 8.30గంటల నుండి 9.30 గంటల వరకు తిరుమల వసంతమండపంలో సుందరకాండ పారాయణం, ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠంలో ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు ఆరాధన, అభిషేకం, హోమం, అనుష్టానం నిర్వహిస్తారు. డిసెంబర్ 13వతేదీ ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు వేదవిజ్ఞానపీఠంలో పూర్ణాహుతితో ఈ కార్యక్రమం పరిసమాప్తమవుతుంది. ఈ ఏర్పాట్లను ప్రిన్సిపాల్ కుప్పాశివ సుబ్రమణ్య అవధాని పర్యవేక్షిస్తున్నారు.

# రాష్ట్రాన్ని దోచుకుంటున్న కూటమి నేతలు: మాజీ మంత్రి పేర్నినాని

**విజయవాడ,నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని కూటమి నేతలు దోచుకుంటున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పొగాకు, మిర్చి, మామిడి, పత్తి, కొబ్బరి, పామాయిల్, ధాన్యం ఇలా ఏ పంటకూ ధర లేదన్నారు. రైతులు దెబ్బతింటున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి అయిన తరువాత చంద్రబాబు ఒక్క ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కూడా తీసుకురాలేదని పేర్కొన్నారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచుతుంటే చోద్యం చూస్తున్నారని విమర్శించారు. కోర్టు విచారణలో ఉండగా వీడియో తీసేందుకు ఎవరు అనుమతినిచ్చారని ఆయన ప్రశ్నించారు. కోర్టు వీడియోను విడుదల చేయడం నేరమని, దీనిపై సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

### పేరాయిపల్లెమెట్ట వద్ద ఘోర ప్రమాదం

# ఇద్దరు అక్కడికక్కడే మృతి

## ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**నంద్యాల, నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలో ఆళ్లగడ్డ మండల పరిధిలోని పెరాయిపల్లె మెట్ట వద్ద ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈదుర్ఘటనలో ఇద్దరు మృతి చెందగా 9 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఒకరి పరిస్థితి విషయమంగా ఉండడంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్, రూరల్ సిఐ మురళీదర్‌రెడ్డి, ఎస్ఐ వరప్రసాద్‌తో పాటు సిబ్బందితో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైత్రి ట్రావెల్స్‌కు చెందిన హైదరాబాద్ మియాపూర్ నుండి శనివారం రాత్రి బయలుదేరి పాండిచేరి (పుదుచ్చెరి) వెళ్తుండగా ఆదివారం తెల్లవారుజామున పేరాయిపల్లె గ్రామం వద్ద ప్రయాణికులు టాయిలెట్స్ కోసం అగివున్న బస్సును వెనుక వైపు నుండి లారీ ఢీకొనడంతో బస్సుముందర అగివున్న లారీని బలంగా ఢీకొనడంతో బస్సులో వెనుకవైపు కూర్చొన్న తెలంగాణ రాష్ట్రం గద్వాలకు చెందిన గడ్డం బద్రినాథ్ (25), పుదుచ్చేరికి చెందిన హరిత (22) ఇద్దరు మరణించారు. ఇద్దరు ఇన్ఫోసిస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. ప్రమాదం జరిగిన సంఘటనలో మైత్రి ట్రావెల్స్ బస్సు ముందు వెనుకభాగాలు దెబ్బతిన్నాయన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని ఆళ్లగడ్డ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం తరలించారు. లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోవడంతో స్థానికులు రోప్ సహాయంతో బయటకు తీసుశారు. ప్రమాద ఘటన తెలియగానే జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఘటన స్థలాన్ని సందర్శించి జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని అధికారులను అదేశించారు. అనంతరం ప్రమాదానికి గల కారణాలు అరాతీశారు. పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. కేసు నమోదుచేసి విచారణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా సంఘటన స్థలాన్ని డిటివో శివారెడ్డి, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ రవిశంకర్ నాయక్ పరిశీలించారు. మృతిచెందిన బద్రినాద్, హరితలు స్నేహితులు వీరిద్దరు పాండిచ్చేరికి వెళ్లి అక్కడి స్నేహితులతో వీకెండ్‌కు వెళ్లాలనుకున్నారు. ఇది ఇలా ఉండగా జాతీయ రహదారిపై వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.



వార్త

అభ్యుదయాన్ని సాధించాలి అంటే చరిత్రను పునరావృతం చేయడం కాదు. కొత్త చరిత్రను సృష్టించాలి.

-మహాత్మాగాంధీ

# కార్మిక స్మృతి పథం!


నిరంతరం హక్కులు బాధ్యతల మధ్య నలిగిపోయే కార్మిక సమాజానికి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను వరప్రసాదంగా అందిస్తోంది. దేశవ్యాప్తంగా ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం భద్రతను లక్ష్యంగా పెట్టుకుని ఈ కోడ్‌లగమాన్ని కసరత్తు చేశారు. ఈ నాలుగు కార్మిక స్మృతులఅమల్లోకి రావడంతో కార్మికులందరికీ సామాజిక భద్రతఏర్పడుతుంది. ఎన్నాళ్లుగానో ప్రభుత్వం కార్మిక చట్టాలను సంస్కరించాలని చూసినా కార్మిక సంఘాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వచ్చాయి. కొన్ని అంశాలపై కేంద్రానికి కార్మిక సంఘాలకు మధ్య ఏకాభిప్రాయం రాలేదు. దశాబ్దాల నాటి పాత 29కార్మిక చట్టాల స్థానంలో కొత్తగా నాలుగు లేబర్ కోడ్‌లు నిర్ణయించారు. దేశ స్వాతంత్ర్య ఫలసాధన తర్వాత తొలిసారిగా కార్మిక చట్టాలకు నిజాయితీగా రూపకల్పన చేసినట్లు కేంద్రం ప్రకటించుకుంది. సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న నాలుగుస్మృతులను తక్షణం అమల్లోకి తెస్తున్నట్లు శుక్రవారం కేంద్రం ప్రకటించింది. ఈ సంస్కరణలన్నీ నారీశక్తి,యువశక్తికి మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని, సార్వత్రిక సామాజిక భద్రతకు పటిష్టమైన పునాదులు వేస్తాయని ప్రధాని నరేంద్రమోదీ ఆకాంక్షాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత, కంపనుల వేతన బట్వాడా మహిళా సాధికారత, సామాజిక భద్రత అనే నాలుగు ప్రధాన లక్ష్యాలతో సంస్కరణలు రూపొందించినట్లు కేంద్ర కార్మిక మంత్రి మన్‌సుఖ్ మాండవీయా కూడా ఢంకా భజాయించి చెబుతున్నారు. ప్రధానంగా అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులకు సంపూర్ణ రక్షణ లభిస్తుంది. ఉపాధిని సంఘటితపరచడం కార్మికుల సంరక్షణను బలోపేతం చేయడం,కార్మిక నిర్వహణ వ్యవస్థను సులభతరం, సురక్షిత చేయడంతోపాటు అంతర్జాతీయంగా అనుసంధానించవచ్చునని బలమైనటిలిప్రాయంతో కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ఈ స్మృతులను రూపొందించింది. ఇవి ఆత్మనిర్భర భారత్‌కు పునాదుల్లాంటివని విశ్వాసంతో ముందుకు కదులుతున్నారు. కాలం చెల్లిన చట్టాలను సుసంపన్నమైన రీతిలో తిరగరాయటంతోపాటు కార్మిక సంక్షేమాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త చట్టాలకు రూపకల్పన చేశారు. ఆర్థిక వ్యవస్థ, ప్రపంచ పని విధానాలు పూర్తి భిన్నంగా ఉన్న పరిస్థితుల్లో క్రోడీకరించుకున్న చట్టాలు దేశ కాల మాన పరిస్థితుల రీత్యా కార్మిక సంస్కరణలు తప్పలేదు.ఎన్నోదేశాలు తమ కార్మిక చట్టాలను సవరించుకుంటూ వస్తున్నా భారతదేశంలో కార్మిక ఉద్యమం బలీయంగా ఉన్నందున కొంత జాప్యమే జరిగింది.ఎప్పటికైనా సంస్కరణలు తప్పవు.అవి ఇప్పుడు అమల్లోకి వచ్చాయి. 2019-20లో పార్లమెంటులో ఆమోదించిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను తాజాగా నోటిఫై చేసినందున తక్షణం అమల్లోకి వస్తాయి. 45 రోజుల్లో ఈ కోడ్‌కు సంబంధించిన విధి విధానాలను, నియమ నిబంధనలను కార్మికలోకం ముందుంచుతారు.చట్టం అమల్లోకి వచ్చినందున ఇకపై కార్మికులెవరైనా రోజుకు 8-12 గంటలు చొప్పున వారంలో గరిష్టంగా 48గంటలు విధులు నిర్వహించవచ్చు. కాగా ఓవర్‌టైమ్ డ్యూటీ చేస్తే అట్టి కార్మికులకు రెట్టింపు వేతనం ఇవ్వాల్సి ఉంటుంది. కష్టఫలి అన్నమాట. వేతనాల కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్,వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పనిప్రదేశంలో పనిచేసే పరిస్థితుల కోడ్ ఇవన్నీ కార్మిక సంరక్షణ భద్రతలకు లోబడి ఈ జాబితాలో సమకూర్చారు. 40కోట్ల మంది కార్మికులకు సామాజిక భద్రత లభించే మార్పులివి. ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులకు ఏడాది సర్వీసు ఉంటే గ్రాట్యుటీ వంటి సౌకర్యాలు దక్కుతాయి. 2047 కల్లా అభివృద్ధి చెందిన స్వయం సమృద్ధ భారత్ గా ఎదిగేందుకు ఇవన్నీ మంచి మార్గదర్శకం చూపుతాయన్న ఆశయం నెరవేరితే మంచిదే. కొత్త కోడ్‌ల కింద ఉద్యోగులందరికీ నియామక పత్రాలు ఇవ్వడం యాజమాన్యం బాధ్యత. అలా ఇవ్వని యాజమాన్యాలపై చర్యలు తప్పవు. ఇలాంటి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. కనుక కార్మికులు ఎంతో సంతోషంగా ఉంటారని ప్రభుత్వం భావిస్తుండగా ట్రేడ్‌యూనియన్లు మాత్రం ఈకోడ్‌లకు కొత్తభాష్యం చెబుతున్నాయి.కంపెనీల మూసివేత, ఉద్యోగాల కోత, సమ్మె, కనీస వేతనాల్లో స్పష్టత ఏ అంశం గురించి విశ్లేషించినా అవి యాజమాన్యాలకే ప్రయోజనం కలిగిస్తాయని ఆరోపిస్తున్నారు. ప్రతి కార్మికునికి కనీస వేతనం కనీసం 26వేలుగా నిర్ణయించాలని కార్మిక సంఘాలు కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆకస్మిక నిరసనలను వ్యక్తంచేసే అవకాశం ఇవ్వకుండా కార్మికుల గొంతును నొక్కివేసేనట్లు అవుతుందని భావిస్తున్నారు. కార్మికుల విషయంలో కంపెనీలు చేసే అపరాధాలకు కేవలం జరిమానాలతో సరిపెడితే. జైలు శిక్ష అన్నదే లేకుండా యాజమాన్యాలకు వెసులుబాటు. వెన్ను విరిచే విధంగా ఎలాంటి శిక్షలు లేకపోతే వారికి కార్మికులంటే మరింత లోకువ భావం ఏర్పడుతుంది. ప్రమాదకర పరిస్థితుల మధ్య పనిచేసే కార్మికుల ఆరోగ్యం వంటిఅంశాలపై ప్రత్యేకంగా నిర్ణయించింది. ఏమీ లేదని సంఘాలు గొంతెత్తి అరుస్తున్నాయి. గిగ్, ప్లాట్ ఫారమ్ వర్కర్ల స్థితిగతుల బాగుకు నిర్దిష్ట విధివిధానాలు రూపొందించారు. వీరు ఇతర రాష్ట్రాలకు వెళ్లినా సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఆగిపోకుండా మార్గం చూపారు. వలస కార్మికులకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ ద్వారా మేలు కలుగుతుంది. డాక్ వర్కర్లు, బీడి ఉద్యోగులు, బొగ్గు కార్మికులు, గని కార్మికుల ప్లాంటేషన్ వర్కర్ల సంక్షేమ ప్రయోజనాలపై కేంద్రప్రభుత్వం విస్తృతంగా విశ్లేషించింది. ఎన్నో కోణాల నుంచి ఆలోచించి చట్టాలు వాటి విధి విధానాలను రూపకల్పన చేసినా అమలులో వెనుకబడితే అంతా బూడిదలో పోసిన పన్నీరే.

చేయుగలిగే శక్తి ఉన్నవాడ కంటే, చేయాలనే కోరిక ఉన్నవాడు ఎక్కువ చేయగలుగుతాడు.



జి. ముర్రే

నైతిక విలువలు విడిచిపెట్టి, పూజ చేసినా, జపం చేసినా, ధ్యానం చేసినా అది భక్తి కాదు, రాక్షసభక్తి.



బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### బిల్లులపై కాలపరిమితి!

ఈమధ్య గవర్నర్, రాష్ట్రప్రభుత్వానికి మధ్య వివాదాలు ఎక్కువవుతున్నాయి. కేంద్రంలోఒకపార్టీప్రభుత్వం, రాష్ట్రంలో తస్మదీయ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి వివాదాలు వస్తున్నాయి. రాష్ట్ర శాసన సభ ఆమోదించిన బిల్లు గవర్నర్ సంతకం పెడితేనే చట్టంగా మారుతుంది. ఆయన సంతకం పెట్టాలి, లేదా తిప్పి పంపాలి లేదా రాష్ట్రపతి అభిప్రాయాన్ని కోరుతూ పంపాలి. ఇలా ఏదో ఒక నిర్ణయం ఎప్పటిలోగా తీసుకోవాలన్నది రాజ్యాంగం చెప్పలేదు. అది ఆధారం చేసుకొని కొంతమంది గవర్నర్లు ఎటూతేల్చకుండా తీవ్రజాప్యం చేస్తున్నారు. ఇలాంటి కేసుల్లోగతంలోసుప్రీంకోర్టుతీర్పుఇచ్చిందిఏమంటే మరీజాప్యం చేసినబిల్లుల్ని ఆటోమేటిక్‌గా ఆమోదంపొందినట్లు. అయితే ఇప్పుడు అదే సుప్రీంకోర్టు అలా ఆటోమేటిక్ ఆమోదం అన్నది( డీమ్డ్అస్సెంట్) రాజ్యాంగ బద్ధం కాదంది. అలాగే రాష్ట్రపతి, గవర్నర్‌లు నిర్ణయం తీసుకోవడం పై ఎలాంటి గడువు లేదంది. పైగా వారి నిర్ణయాలు న్యాయ సమీక్షకు అతీతం అని కూడా అభిప్రాయ పడింది. అయితే బిల్లులపైజాప్యం చెయ్యడం అన్యాయమని తోస్తే వాటిపై కాల పరిమితి పెట్టే అవకాశంకోర్టు తీసుకుంటుందని చెప్పింది.

- డా.డి.వి.జి. శంకరరావు,పార్వతీపురం

### దూది రైతుకు దుఃఖం

పత్తి బాగా పండించే తెలంగాణ అందులో ఒక్క ఉత్తర తెలంగాణలోనే 20లక్షల ఎకరాలకు పైగా పత్తిసాగు చేసే నేపథ్యంలో ఆదిలాబాద్ వరంగల్ లాంటి జిల్లాల రైతులు ఆగం అవుతున్న పరిస్థితి ఉంది. బయట అమ్ముకుందాం అంటే క్వింటాలుకు 1500 పైన నష్టపోవాల్సిన పరిస్థితి ఉంది. ఇది పొడుగు పింజ పత్తి పండించే తెలంగాణ లాంటి రాష్ట్రాలకీ పెను శాపంగా మారింది

- భారత అవినాష్, జనగామ

### నీటిపారుదల సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్రంలోని పట్టా కలిగిన బీడు భూములను సాగు చేయడానికిఉపాధిహామీ ద్వారా అవకాశంఉంది. అయితే భూమి చదును కార్యక్రమాల కింద విస్తృత భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉంది. దీనికి ప్రధాన కారణం ఉత్తర తెలంగాణలోనే కాదు దేశంలోనే వ్యవసాయ అవసరాల కోసమే నిర్మించినప్రాజెక్టులు, డ్యాంతోతెలంగాణలో నీటి పారుదల సౌకర్యాలు పెరిగినవి.

-కె.మురళీకృష్ణ, వరంగల్‌జిల్లా

### స్పెషల్ ట్రైన్‌లను నడపాలి

తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రాముఖ్యత కలిగిన సంక్రాంతి పండుగ సమయంలో ప్రయాణ అవసరాలు అసాధారణంగా పెరుగుతాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లో పనిచేసే ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ పండుగను స్వగ్రామాల్లోనే జరుపుకోవాలనుకుంటారు. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం కనిపించే రైల్వే రద్దీ, ఈసారి మరింత తీవ్రమైంది. కేవలం ఐదు నిమిషాల్లోనే ఏపీ రూట్లన్నింటి టికెట్లు అమ్ముడుపోవడం, వందలసంఖ్యలో వెయిటింగ్ లిస్టులుపెరగడం, అనేక రైళ్లలో రిగ్రెట్ చూపించడం ఒకే విషయాన్ని స్పష్టం చేస్తోంది. ప్రస్తుతరైలు సేవలు డిమాండ్‌ను తీర్చలేకపోతున్నాయి. రైల్వే ముందస్తు రిజర్వేషన్‌ను మూడు నెలల నుండి రెండు నెలలకు తగ్గించడంతో, బుకింగ్స్ ఓపెన్ అయిన వెంటనే భారీ డిమాండ్ ఒక్కసారిగా కేంద్రీకృతమైంది. సంక్రాంతిరద్దీని దృష్టిలోఉంచుకొని, రైల్వేముందుగానే అదనపు స్పెషల్ ట్రైన్లను నడపడం, ఉన్నరైళ్లకు అదనపు బోగీలు జత చేయడం, డిమాండ్ ఆధారిత డైనమిక్ ప్లానింగ్ చేపట్టాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### కృత్రిమ మేధస్సు పట్ల అవగాహన

భారతదేశంలోని ప్రతి పౌరునికి కృత్రిమ మేధస్సు అవగాహనను చేరవేయాలనే లక్ష్యంతో, ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖమిషన్‌లో భాగంగా యువఎఐఫర్ ఆల్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఎఐపట్ల ప్రాథమిక అవగాహనను సులభమైన భారతీయ ఉదాహరణలతో కొన్ని గంటల్లో నేర్పించే ఈ ఉచిత కోర్సు, ఫ్యూచర్ సిల్స్ ప్రైమ్, ఐ గాట్ కర్మయోగి వంటి ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులోఉంది. విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులు, వృద్ధులు సహా ఏ వయసు, ఏ వర్గానికి చెందిన వారైనా దీనిని సులభంగా ఉపయోగించుకోవచ్చు.

- డాక్టర్ కృష్ణ కుమార్ వేపకొమ్మ, హైదరాబాద్

### డిప్యూటీ ప్రిన్సిపాల్ హోదా అవసరం

గురుకులలో 600కు పైగా విద్యార్థులు ఉన్న విద్యా సంస్థలలో డిగ్రీ విద్యార్థులు. జూనియర్ కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు, టీచింగ్‌స్టాఫ్, నాన్‌టీచింగ్ స్టాఫ్, ఉన్నచోట తప్పని సరిగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం డిప్యూటీ ప్రిన్సిపాల్ హోదాలో ప్రస్తుతం ఉన్న టీచింగ్ స్టాఫ్‌లలో ఒకరికి ఉన్నత విద్యార్హత కలిగిన డాక్టరేట్ పట్టా బద్రులకు డిప్యూటీ ప్రిన్సిపాల్ హోదాలను కల్పించాలి. వికలాంగులకు కూడా కల్పించాలి.

- రాపాక రవీందర్, జనగాం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సమాచార హక్కు సామాన్యులకు ఎండమావేనా!

**దేశంలో కేంద్ర, రాష్ట్రాలకు వేర్వేరుగా సమాచార హక్కు కమిషన్లు ఉన్నప్పటికీ ఎవరూ చట్టాన్ని సరిగా అమలు చేయడం లేదు. కేంద్ర, రాష్ట్రాల్లోని కమిషన్లలో ఏటేటా లక్షల్లో దరఖాస్తులు పేరుకుపోతున్నాయి. అప్పీళ్లపైనా విచారణ వేగంగా, సరిగా జరగడంలేదు. ఆర్టీఐ కమిషన్ల నియామకాల్లోనూ రాజకీయ అధికార జోక్యం కూడా ఎక్కువే. సకాలంలో నియామకాలు చేయడం లేదు. కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నాయి. నిబద్ధత కలిగిన వ్యక్తులను నియమించడం లేదు. ఇలాంటి ఆరోపణలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్నాయి. ఇవి సందర్భానుసారం సామాజిక మాధ్యమాల్లోనూ చూస్తుంటాం కూడా. 2019లో సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 13, 16లను కేంద్ర ప్రభుత్వం సవరించి సమాచార కమిషనర్ల పదవీ కాలాన్ని నిర్ణయించే బాధ్యతను కట్టబెట్టుకుంది. కేంద్రం తీరుతో సమాచార కమిషనర్ల స్వతంత్రతకే ముప్పు తలెత్తిందని, సమాచార హక్కు చట్టం ఉనికి ప్రమాదమని సమాచార నిపుణుల నుంచి విమర్శలెన్నో వచ్చాయి. ఆర్‌టీఐ జబ్బు పడిన చట్టంగా మారిందని వ్యాఖ్యలు కూడా చేశారు.**

డాక్టర్.చంటి

ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వాలు నాలుగు గోడల మధ్యలో పాలన చేస్తున్నట్టు కాకుండా పారదర్శకంగా చేస్తున్నట్టు ఉండాలి. పౌరులకు తెలియని స్థలమనేది ఉండకూడదు. రహస్య ప్రాంతాల్లో అవినీతి పెరిగిపోతుంది. అదే బహిరంగ ప్రదేశాల్లోనైతే నిర్మూలించబడుతుంది అని అమెరికా మాజీ అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ అన్నారు. మన దేశంలో సమాచార హక్కు చట్టం ( రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ -2005 ) అమలులోకి వచ్చి ఇరవై ఏండ్లు పూర్తిఅయ్యింది. దేశ ప్రజాస్వామ్య పునాదిని పటిష్టంగా ఉంచే కీలకమైన చట్టాల్లో ఇది ఒకటి. ఓటు హక్కు తర్వాత అంతటి ప్రాధాన్యత కూడా దీనికే ఉంది. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి రెండు దశాబ్దాలైన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఇన్నేళ్లయినా కానీ ఆర్టీఐ అమలు తీరు మేడి పండు చందంగానే ఉంది. సమాచార పారదర్శకతపై ప్రభుత్వాలు, అధికారులు చెప్పే మాటలకు చేతల్లో పొంతనే లేదు. సమాచార హక్కు చట్టం ద్వారా ఆఫీసుల్లో పాలన రికార్డుల వివరాలను పొందడానికి ఎన్నో సవాళ్లను, అడ్డంకులను, వైఫల్యాలను ఎదుర్కొంటున్నారు. దీనికి పాలకులు, అధికారుల నిర్లక్ష్యం, పొరపాట్లు, వ్యవస్థాగత లోపాలు వంటివే కారణాలుగా ఉన్నాయని చెప్పొచ్చు. రాజ్యాంగం తర్వాత అంతటి ప్రాముఖ్యత ఆర్టీఐకే దక్కింది. పార్లమెంట్ చేసిన చట్టాల్లో ఇదొక మైలురాయిగా నిలిచిపోయింది. అవినీతి నిర్మూలన, విధుల్లో బాధ్యతారాహిత్యాన్ని తగ్గించడంతోపాటు పారదర్శకతను పెంపొందించడం, సుపరిపాలనను అందించడం ఈ చట్టం ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయి. పంచాయతీ నుంచి ప్రధాని ఆఫీసుదాకా.. వివిధ స్థాయిల్లో జరిగే అవినీతిని బయటపెట్టడం, జవాబుదారీతనాన్ని పెంచడం, అభివృద్ధి, సంక్షేమాలపై తెలుసుకోవడం, ప్రభుత్వ రికార్డుల తనిఖీ ఆర్టీఐ సామాన్యులకు కల్పించిన ఒక ప్రధాన అస్త్రం కూడా. ఇది అమలులోకి వచ్చి ఇరవై ఏళ్లు అయినా దీనికి తొలి అడుగు పడినది దశాబ్దాల కిందటే అని చెప్పొచ్చు. 1976లో ఉత్తరప్రదేశ్ స్టేట్ వర్సెస్ రాజ్ నారాయణ్ కేసులో సుప్రీం కోర్టు తీర్పునిస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులు తమ పని తీరుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు తప్పకుండా ఇవ్వాల్సిందే.! సమాచార హక్కు రాజ్యాంగ ప్రాథమిక హక్కుల్లో అంతర్భాగమని, స్వేచ్ఛ హక్కు 19(1)(ఏ)లో ఇమిడి ఉందని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాతనే సమాచార హక్కు చట్టం రూపొందించుకోవాలనే ఆలోచన పాలకుల్లో వచ్చింది. అనంతరం 2005 నుంచి అమలులోకి వచ్చింది.

రెండు దశాబ్దాల కాలంలో సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారులు సాధించిన విజయాలెన్నో ఉన్నాయి. ఇందుకు ఉదాహరణగా 2జీ స్పెక్ట్రం కేటాయింపులు, కామన్వెల్త్ గేమ్స్, కోల్ గేట్‌స్కామ్ అవినీతి గుట్టు బయట పెట్టడంలో ఆర్టీఐ కీలకంగా నిలిచింది. జాతీయ ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్, రికార్డుల తనిఖీలో ఎంతో సమర్థవంతంగా వినియోగించుకునేలా దోహదపడింది. ఇకదరఖాస్తుదారులకు అడ్డంకులు కూడా చాలా ఎక్కువే. సమాచారం ఇచ్చేందుకు




అధికారులు కావాలనే ఆలస్యంచేయడం, లేదా అసంపూర్తిగా ఇవ్వడం, లేదంటే దరఖాస్తులను తిరస్కరించే పరిస్థితులను నూటికి తొంభై శాతం మంది ఎదుర్కొంటుంటారు. అవినీతి బహిరంగ పరిచే ఆర్టీఐ కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడం, దాడులు వంటివి చేస్తున్నారు. ఇప్పటివరకు వందల మంది కార్యకర్తలు హత్యకుగురయ్యారు. వేలమంది దాడులు ఎదుర్కొన్నారు. దేశంలో సామాన్యులు సమాచార హక్కును పొందడంలో ఎన్నో ఇబ్బందులు, అడ్డంకులను ఎదుర్కొంటున్నట్టు సర్వేలు తేల్చిచెబుతున్నాయి. 30 రోజుల గడువులోపు ఇవ్వాల్సిన సమాచారానికి నెలల, ఏండ్లకు ఏళ్లు ఎదురు చూడాల్సి పరిస్థితులు నెలకొన్నాయి. ఇందుకు ప్రభుత్వాలు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం, పారదర్శకత పాటించకపోవడం కారణాలని సమాచారనిపుణులు సైతం పేర్కొంటున్నారు. దేశంలోని పౌరులకు ఆర్టీఐ ఒక శక్తిమంతమైన సాధనం అయినప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో సరిగా అవగాహన కల్పించడం లేదు. ప్రచారం చేయడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లోని చాలా మందికి ఆర్టీఐ ఉందనేది కూడా తెలియదు. తద్వారా ఆఫీసుల్లో సమాచారాన్ని పొందే హక్కు సామాన్యులకు దక్కడం లేదు. పాఠశాల స్థాయి నుంచే సమాచార హక్కు ప్రాధాన్యతపై అవగాహన పెంపొందించాలి. కేంద్ర, రాష్ట్రాల కమిషన్ల వెబ్ సైట్లు కూడా యూజర్ ఫ్రెండ్లీగా లేవు. అప్లికేషన్ల ఫాలోఅప్, ఓటీపీల్లో లేట్, పేమెంట్ ఫెయిల్యూర్లు వంటి టెక్నికల్ ఇష్యూలు దరఖాస్తుదారులకు ఇబ్బందిగా మారాయి. దరఖాస్తుదారులు కావలసిన సమాచారం పొందేందుకు నగదును చెల్లిస్తున్నా.. సమాచారం ఇవ్వకుండా.. చట్టాన్ని సరిగా అమలు చేయకుండా నీరుగార్చుతున్నారు. ఇలాంటివి కూడా చట్టాన్ని బలహీనం చేస్తూ పారదర్శకతకు విఘాతంగా మారాయి. ఆర్టీఐ కమిషన్లను బలోపేతంచేసి.. డిజిటల్ టెక్నాలజీని మెరుగుపరచాలని దరఖాస్తుదారులు, సమాచార నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్టీఐ విజయవంతం అమలవ్వాలంటే కమిషన్లను క్రమానుగతంగాబలోపేతం చేస్తుండాలి. మౌలిక వసతులు కల్పిస్తుండాలి. దరఖాస్తులను, అప్పీళ్లను సకాలంలో పరిష్కరించాలి. ఇలా సమాచారం వేగంగా, స్పష్టంగా పొందినప్పుడే సామాన్యులుప్రజాస్వామ్య వ్యవస్థలో చురుకుగా భాగస్వాములవుతారు. ఇలా చేయాల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంది. ఆఫీసుల్లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తుంటే ప్రజలు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షిస్తారు. మెరుగైన సేవలను అందడంతోపాటు అధికారుల్లో పారదర్శకత కూడా పెరుగుతుంది. అవినీతి తగ్గుతుంది. ఇలాంటి చర్యలు తీసుకున్నప్పుడే ప్రజాస్వామ్య విజయవంతానికి ఓటు హక్కు మాదిరిగానే సమాచార హక్కు తయారవుతుంది. దేశంలో కేంద్ర, రాష్ట్రాలకు వేర్వేరుగా సమాచార హక్కు కమిషన్లు ఉన్నప్పటికీ ఎవరూ చట్టాన్ని సరిగా అమలు చేయడం లేదు. కేంద్ర, రాష్ట్రాల్లోని కమిషన్లలో ఏటేటా లక్షల్లో దరఖాస్తులు పేరుకుపోతున్నాయి. అప్పీళ్లపైనా విచారణ వేగంగా, సరిగా జరగడంలేదు. ఆర్టీఐ కమిషన్ల నియామకాల్లోనూ రాజకీయ అధికార జోక్యం కూడా ఎక్కువే. సకాలంలో నియామకాలు చేయడం లేదు. కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నాయి. నిబద్ధత కలిగిన వ్యక్తులను నియమించడం లేదు. ఇలాంటి ఆరోపణలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్నాయి. ఇవి సందర్భానుసారం సామాజిక మాధ్యమాల్లోనూ చూస్తుంటాం కూడా. 2019లో సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 13,16లను కేంద్ర ప్రభుత్వం సవరించి సమాచార కమిషనర్ల పదవీ కాలాన్ని నిర్ణయించే బాధ్యతను కట్టబెట్టుకుంది. కేంద్రం తీరుతో సమాచార కమిషనర్ల స్వతంత్రతకే ముప్పు తలెత్తిందని, సమాచార హక్కు చట్టం ఉనికి ప్రమాదమని సమాచార నిపుణుల నుంచి విమర్శలెన్నో వచ్చాయి. ఆర్‌టీఐ జబ్బు పడిన చట్టంగా మారిందని వ్యాఖ్యలు కూడా చేశారు. ●

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతం అవసరం!

కె. విజయ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం అని పదేపదే చెబుతున్నప్పటికీ, కనిపిస్తున్న వాస్తవాలు మాత్రం దీనికి విరుద్ధంగా ఉన్నాయి. నిజమైన బలోపేతం అంటే పిల్లల సంఖ్య పెరగాలి, సరిపడా ఉపాధ్యాయులు ఉండాలి, వారికి బోధనకు పూర్తి స్థాయి సమయం ఉండాలి, పాఠశాలల్లో గుణాత్మక విద్య వికసించాలి. కానీ నేడు ఈ అవసరాలకు బదులుగా సమస్యలే పెరుగుతున్నాయి. గత మూడు విద్యా సంవత్సరాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఇలాతగ్గిపోయింది. 2023-24లో 81,08,406 మంది విద్యార్థులుండగా 2024-25లో 78,69,714, 2025-26కి76,02,854 తగ్గిపోతూ వస్తున్నది. ప్రతి సంవత్సరం లక్షల్లో పిల్లలు ప్రభుత్వ పాఠశాలల నుండి జారిపోతుంటే, ఇది బలోపేతానికి సంకేతమా లేక బలహీనతకా? గత ప్రభుత్వం అమలు చేసిన సంస్కరణలను ప్రస్తుత ప్రభుత్వం అప్పుడు విమర్శించింది. ఇప్పుడు వాటిని రద్దు చేయకుండా అదే దారిలో మరిన్ని దుష్పరిణామక చర్యలను తీసుకువస్తున్నది. విద్యా సంవత్సరం మొదలైన రోజు నుంచే పాఠాలు చెప్పే అవకాశాన్ని యాప్లు, రికార్డులు, మీటింగ్లు, అప్రయోజక కార్యక్రమాలు అడ్డుకుంటున్నాయి. లీప్ యాప్లో 70 రకాల టైల్స్, విద్యామిత్ర, ఐఎమ్ఎమ్ఎస్, దీక్ష, పిఎం,ఎస్ఎస్ఏ వంటి అప్లికేషన్ల పనులు ఉపాధ్యాయుల సమయాన్ని పూర్తిగా ఆక్రమిస్తున్నాయి. ఆన్లైన్ ట్రైనింగులు, 20 రోజులపాటు యోగా డే, మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమాలు ఇవన్నీ కలిపి బోధనా పీరియడ్లను తీవ్రంగా తగ్గించాయి. పరీక్షల మూల్యాంకనం గందరగోళంగా ఉందని ఉపాధ్యాయుల అభిప్రాయం. ఎన్ఇపి విధానాల బలవంతపు అమలు పరిస్థితులను మరింత క్లిష్టం చేశాయి. ఇతర రాష్ట్రాల్లో ఎప్పుడూ చూడని విధంగా ఉపాధ్యాయులు "పాఠాలు చెప్పనీయండి' అంటూ ఉద్యమానికి దిగాల్సిన పరిస్థితి వచ్చింది.



పిల్లలు తగ్గిపోతున్నారు, ఉపాధ్యాయులు తగ్గుతున్నారు, తరగతులు విలీనమవుతున్నాయి. పాఠశాలలు మూతపడుతున్నాయి. 9 రకాల పాఠశాలలతో గందరగోళం పెరిగింది. ఈ పరిస్థితుల్లో విద్యను బలోపేతం చేస్తామనడం ఎలా నమ్మాలి? ఉపాధ్యాయుల బోధనకన్నా డిజిటల్ ట్రాకింగ్, యాప్లు, గణాంకాలు ముఖ్యమయ్యాయి. పిల్లల అభ్యసనానికి అవసరమైన వాతావరణం బలహీనమైంది. వర్క్ ఫౌండేషన్, ఎస్ఎఫ్ఐఆర్ నివేదికల ప్రకారం ఉపాధ్యాయులు అత్యధిక ఒత్తిడికి గురవుతున్నారు. సెలవుల్లో కూడా వృత్తికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. నిరంతరఆన్లైన్ గణాంకాల సమర్పణ ఒక నియమంగా మారింది. 35 దేశాల సర్వేలో భారత యువత ఉపాధ్యాయ వృత్తిని8వ స్థానంలో మాత్రమే ఎంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉపాధ్యాయులపై జరుగుతున్న ఒత్తిడి, గౌరవహీనత దీనికి ప్రధాన కారణాలు. మాతృభాషలో బోధన నిలిపివేత, పూర్తిగా ఆంగ్ల మాధ్యమం, 9 రకాల పాఠశాలలు, సింగిల్ మీడియం కారణంగా ఉపాధ్యాయుల తగ్గింపు, ప్రాథమిక పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల బదిలీలు, 12వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు, బడ్జెట్ కేవలం రూ.10 కోట్లు మాత్రమే. ఒకే ఏడాదిలో 2,66,860 మంది పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకుమారడం. ఈ సంఖ్యలు ప్రభుత్వ విద్యావ్యవస్థపై పెరిగిన అనుమానం విధానాల వైఫల్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. నష్టదాయక సంస్కరణలను తక్షణం రద్దు చేయాలి. ఉపాధ్యాయులను పూర్తిగా బోధనకే పరిమితం చేయాలి. పరీక్షా, మూల్యాంకన విధానాల పునర్విమర్శ, ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక నిధుల కేటాయింపు, ఎన్ఇపి 2020 రద్దు, రాష్ట్ర అవసరాలకు అనుగుణమైన విధానం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలతో విస్తృత చర్చలు చేయాలి. విద్యారంగం బలోపేతం కావాలంటే మాటలు కాదులోపాలను అంగీకరించి, విధానాలను సరిచేసి, ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేదిశగా ప్రభుత్వం నడవాలి. విద్యను వ్యాపారీకరణ వైపుకు లాకెళ్లే మార్గాలను విడనాడి, పిల్లల అభివృద్ధి కేంద్రంగా ఉండే పాఠశాల వ్యవస్థను పునర్నిర్మించడం ద్వారా మాత్రమే నిజమైన బలోపేతం జరుగుతుంది. ●

# కుటీర పరిశ్రమలే సాంకేతిక విప్లవ మూలాలు

చిటికెన కిరణ్ కుమార్

మనిషి జీవనప్రస్థానంలో నిత్యం ముందడుగు వేస్తూ వచ్చిన ప్రధానమైన శక్తి సృజనాత్మకత. ఆ సృజనాత్మకత మొదట చూపిన రూపం చేతివృత్తులు. మట్టి ముద్దతో కుండలు చేయడం నుంచి, చేనేత బట్టలు నేయడం వరకు, చెక్కతో పనిముట్లు తయారు చేయడం నుంచి లోహాలతో ఆయుధాలు మలచడం వరకు అన్నీ మొదటి దశల సాంకేతిక ఆవిష్కరణలే. ఇవే తర్వాతి తరాల శాస్త్ర విజ్ఞానానికి పునాదులయ్యాయి. చేతివృత్తుల పుట్టుకలో విజ్ఞాన విత్తనాలు ప్రాచీన కాలంలో మనిషి ప్రకృతిని పరిశీలిస్తూ తన అవసరాలకు అనుగుణంగా సాధనాలను రూపొందించుకున్నాడు. మట్టి, చెక్క, రాయి, లోహాలు వంటి సహజ వనరులను ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకున్నాడు. ఒక కుండ తయారు చేయడానికి అవసరమైన తిప్పే చక్రం సూత్రం, చక్రం నుంచే రవాణా సాంకేతికత పుట్టుకకు దోహదపడింది. చేనేత బట్టలు నేయడానికి ఉపయోగించిన నూలు ముగ్గు సూత్రం, నేటి ఆటోమేటిక్ లూమ్స్, కంప్యూటరైజ్డ్ టెక్స్టైల్ పరిశ్రమలకు బీజమైంది. కుటీర పరిశ్రమలు అంటే కుటుంబ స్థాయిలో, గ్రామస్థాయిలో జరిగే ఉత్పత్తి కార్యకలాపాలు. ఇవి పెద్ద పరిశ్రమల పుట్టుకకు ముందు వాణిజ్యానికి, శిల్పకళకు, పరిశ్రమలకు విత్తనాలు వేశాయి. ఉదాహరణకు, లోహ పనులు చేసిన చిన్న చిన్న వర్క్‌షాప్‌లు నేటి భారీ మెటలర్జీ పరిశ్రమలకు పునాది. మట్టి పనులు చేసిన కుంచెలు, ఇటుకల తయారీదారులు నేటి సిమెంట్, నిర్మాణ రంగానికి మార్గదర్శకులు. చేనేత బట్టలు నేసిన నేయుగాళ్ల నేటి టెక్స్టైల్ మిల్స్‌కి ఆద్యులు. మొదటి మానవుడు వాడిన రాయి పరికరం, తర్వాతి తరాల మెషిన్ టూల్స్‌కు మార్గం చూపింది. కుండ చక్రం నుంచి మిల్లులు, ఆ తర్వాత విద్యుత్ ఆధారిత యంత్రాల వరకు మార్పు ఒకే పంథా. కుటుంబ అవసరాల కోసం తయారీ నుంచి మార్కెట్‌కి సరఫరా చేసే దిశగా ప్రయాణం మొదలైంది. ఇది ఆధునిక గ్లోబల్ ట్రేడ్‌కు పునాది. లోహం కరిగించడం, రంగులు తయారు చేయడం, నూలు మలచడం ఇవే తర్వాతి రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం, యంత్ర శాస్త్రానికి మొదటి పాఠాలు. నేటి సాంకేతిక ప్రపంచంపై పభావం ప్రస్తుత డిజిటల్ యుగంలో కూడా చేతివృత్తుల ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తాయి. ఒక మొబైల్ ఫోన్ రూపకల్పనలోనూ, ఒక కంప్యూటర్ ప్రోగ్రాం నిర్మాణంలోనూ 'హ్యాండ్‌మేడ్' ఆలోచనలే పునాది. ఉదాహ రణకు, నూలు ముగ్గులో ఉన్న పద్ధతి ఆధారంగా పంచ్ కార్డులు తయారై, అవే మొదటి కంప్యూటర్లకు డేటా ప్రాసెసింగ్ సిస్టమ్స్ అయ్యాయి. ఇదే కుటీర పరిశ్రమలు ఇచ్చిన సాంకేతిక వారసత్వం. చేతివృత్తులు కేవలం ఆర్థిక అవసరాలకే కాకుండా, ఒక సమాజపు సాంస్కృతిక స్వరూపాన్ని



కూడా ప్రతిబింబించాయి. కుండలు, బొమ్మలు, చేనేతలు, చెక్క పనులు ఇవి మన కళాత్మకతను ప్రపంచానికి చూపించాయి. అదే సృజనాత్మకత ఆధునిక డిజైన్ టెక్నాలజీలలో కొనసాగుతోంది. ముగింపు ఆలోచన నేటి సాంకేతిక విప్లవం ఒకే రోజులో పుట్టినది కాదు. ఇది శతాబ్దాల కృషి, అనుభవం, పరిశోధన, ప్రయోగాల ఫలితం. ఆ ప్రయాణంలో మొదటి అడుగులు వేసింది చేతివృత్తులే. కుటీర పరిశ్రమలు సమాజానికి ఆర్థిక స్వావలంబన ఇచ్చినట్లే, శాస్త్ర సాంకేతిక విప్లవానికి ఆలోచనా శక్తి, ప్రయోగ పటిమ అందించాయి. కాబట్టి మనం ఈ రంగాలను కేవలం సంప్రదాయం అని చూసుకోకుండా, నేటి టెక్నాలజీ మూలాలు అని గౌరవించాలి. ప్రపంచ నాగరికత గమనాన్ని వెనక్కి తిప్పి చూస్తే, ప్రతి అభివృద్ధి వెనుక ఒక చేతివృత్తి జాడ తప్పక కనిపిస్తుంది. మనిషి తన చేతులతో సృష్టించిన వస్తువులు కాల క్రమేణా యంత్రాల రూపంలో విస్తరించాయి. ఒక బుట్ట నేసిన పద్ధతి నేడు ప్లాస్టిక్ మోల్డింగ్ పరిశ్రమగా మారింది. ఒక గిన్నెను మలిచిన కళ నేడు ఆటోమేటెడ్ సిరామిక్స్ పరిశ్రమగా అభివృద్ధి చెందింది. ఈ క్రమంలో, చిన్న స్థాయి వృత్తులు ఎప్పుడూ పెద్ద మార్పులకు ద్వారం తీశాయి. మనిషి మొదటిసారి మట్టిని ఉపయోగించి పళ్లెం, కుండ వంటివి చేసినప్పుడు, పదార్థ శాస్త్రపు తలుపులు తెరిచాడు. ఇనుము కరిగించి పనిముట్లు చేసినప్పుడు, మెటలర్జీకి దారి చూపాడు. చేనేతలో రంగులు వేసినప్పుడు రసాయన శాస్త్రపు ప్రాథమికాలను తెలుసుకున్నాడు. ఒకే విత్తనం నుంచి వేల కొమ్మలు విరజిమ్మినట్లే, చేతివృత్తులే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వృక్షానికి మూలమయ్యాయి. కుటీర పరిశ్రమలు కేవలం కుటుంబ ఆర్థికస్థితిని బలోపేతం చేయడమే కాదు, సామాజిక వ్యవస్థలో సహకార భావనను పెంచాయి. ఒక గ్రామంలో వడ్రంగి, కులాయి, నేయుగాడు, బంగారు, కుంచె ప్రతీ వృత్తి ఒకదానిని మరొకటి పూర్తి చేస్తూ, సమాజానికి సమగ్రతను ఇచ్చింది. ఈ సహకార వ్యవస్థే ఆధునిక పరిశ్రమలలో 'టీమ్ వర్క్' అనే భావనకు పునాది అయింది. నేటి కార్పొరేట్ రంగాలు గర్వంగా చెప్పుకునే మేనేజ్‌మెంట్ సూత్రాలు, అప్పట్లో సహజంగా గ్రామజీవనంలో నడిచేవే. ఇండస్ట్రియల్ రివల్యూషన్ యూరప్‌లో పుట్టిందని చెప్పినా, దానికి కావలసిన ప్రాథమిక స్ఫూర్తి మానవ సమాజాలందరిలోనూ ఉన్న చిన్నస్థాయి వృత్తుల ద్వారానే వచ్చింది. కుదుర్చిన కర్రను చక్రంలా తిప్పడం, నూలును వడిగా కట్టడం, మెటల్‌ను పులుమడం ఈ సాధారణ ఆవిష్కరణలే శతాబ్దాల తర్వాత యంత్ర విప్లవానికి దారితీశాయి. మన సమాజంలో చేతివృత్తులు కేవలం సాంకేతిక పరిణామానికి మాత్రమే కాదు, సౌందర్యాన్వేషణకు కూడా బాట వేసాయి. ఒక మట్టి బొమ్మలోని రూపకల్పన, ఒక నకలులోనిఅందం, ఒక బట్టలోని నూలుపోగుల నైపుణ్యం ఇవి నేటి డిజిటల్ డిజైనింగ్ వరకు స్ఫూర్తినిచ్చాయి. కళ, శిల్పం, విజ్ఞానం, మూడు కలిసిన ప్రథమ వేదికే చేతివృత్తులు. ఈరోజు డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ ఇవి అంతరిక్షాన్ని తాకుతున్నా, వాటి విత్తనాలు మట్టిలోనే ఉన్నాయి. ఒక కూలీ చేతి చెమటలో, ఒక నేతవాళ్ల నూలు పోగులో, ఒక శిల్పి మలచిన విగ్రహంలో ఉన్నాయి. ఈ మూలాలను మరచిపోకుండా గౌరవించగలిగితేనే భవిష్యత్ సాంకేతికతకు దృఢమైన దారి సుగమమవుతుంది. ●

# పీజీ స్పాట్ అడ్మిషన్లపై సందిగ్ధత..!

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు23, ప్రభాతవార్త: పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లపై సందిగ్ధం నెలకొంది. 2025-26 పీజీ కోర్సుల్లో ప్రవేశాల బాధ్యత శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నిర్వహించింది. అర్హత పరీక్ష, అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయ్యి నెలరోజులు దాటింది. రెండో విడత (చివరి) కౌన్సెలింగ్ ప్రక్రియ అక్టోబరు 13నుంచి 15 వరకు సీట్లు పొందిన



అభ్యర్థులు ఆయా కళాశాలల్లో ప్రవేశాలు పొందేలా అడ్మిషన్ల నిర్వాహకులు షెడ్యూల్ పూర్తి చేశారు. రెండు విడతల తరువాత కూడా కొన్ని యూనివర్సిటీల్లో పీజీ కోర్సులలో సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిసింది. స్పాట్ అడ్మిషన్లు నిర్వహించుకునే అవకాశం వర్సిటీలకు లేదు. గతంలో ప్రభుత్వం అనుమతి ఇచ్చిన తరువాతే ఈ విధానంలో అడ్మిషన్లు నిర్వహించారు. ఈ ఏడాది స్పాట్ అడ్మిషన్లపై ఇంతవరకు వర్సిటీకి సమాచారం లేదని తెలిసింది. స్పాట్ అడ్మిషన్లపై విద్యాశాఖ మంత్రి అనుమతి కోసం వర్సిటీలు వేచిచూస్తున్నాయి. నాగార్జున యూనివర్సిటీ క్యాంపస్ కళాశాలల్లో పీజీ స్పాట్ అడ్మిషన్ల కోసం ఆయా కోర్సుల్లో దరఖాస్తులు పీజీ అడ్మిషన్ల కార్యాలయంలో ఉన్నాయి. పీజీ సెట్‌లో కొన్ని కోర్సుల్లో తక్కువ అడ్మిషన్లు వచ్చాయి. చాలామంది నచ్చిన కోర్సులో చేరేందుకు స్పాట్ అడ్మిషన్‌లకు దరఖాస్తు చేసుకున్నారు. నవంబరు నెల కూడా ముగుస్తున్న సమయంలో స్పాట్ అడ్మిషన్‌లు ఇస్తారా..! లేదా? అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా ఉంది.

## ఆకట్టుకున్న వాయిద్యాలతో దేశభక్తి గీతం

గుంటూరు కల్చరల్, నవంబర్ 23, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని శ్రీపద్మావతి కళ్యాణమండపం వేదికగా సంస్కార భారతి అధ్యక్షులు ఇండ్ల





శ్రీధర్‌బాబు, వారి బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భరతమాత పూజాదినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం పాఠశాల 1నుంచి 1వ తరగతి విద్యార్థులకు వీణ, వయోలిన్, తబల, మృదంగం, వేణువు, కీబోర్డు, హార్మోనియం వంటి అనేక వాయిద్యాలతో ఒక దేశభక్తి గీతాన్ని వినిపించడం, చిత్రలేఖనం పోటీల్లో మందారబొమ్మ, నెమలి, జాతీయ జంతువు బొమ్మను వేసి రంగులు వేయుట, ఎం.ఎస్.ప్రసాద్‌చే స్వాతంత్ర్యానంతరం భారతదేశం ముద్రించిన నాణేల ప్రదర్శన జరిగింది. సభా కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, అతిధులు పాల్గొని చిన్నారులకు ప్రయోజనాత్మక సందేశాన్ని అందించారు. చిన్నారులకు సంస్థవారు ప్రశంసా పత్రాలను, బిస్కెట్ ప్యాకెట్స్ అందించారు.

## జీవనశైలి మార్పులతోనే మంచి ఆరోగ్యం సాధ్యం

గుంటూరు కల్చరల్, నవంబర్ 23, ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన ఆరోగ్యసభలో ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ సిహెచ్ పవన్‌కుమార్ ప్రదానవక్తగా పాల్గొని ప్రసంగించారు. ఆనారోగ్య సమస్య రాకుండా చూసుకుంటే




మంచిదన్నారు. ముఖ్యంగా పెద్ద వయస్సు వారు చాలా ఆనారోగ్య సమస్యల నుండి బయటపడవచ్చున్నారు. స్త్రీలలో గర్భాశయక్యాన్సర్ రాకుండా 9నుంచి 25సంవత్సరాల మధ్యలో హెచ్‌పివి వ్యాక్సిన్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమానికి టివి సాయిరామ్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, సభలో విశ్రాంత ఇంజనీర్ ఘనశ్యామాచారు యలు, విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ళ ప్రసాదరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## విద్యార్థులకు చేయూత అభినందనీయం

గుంటూరు వెస్ట్, నవంబర్ 23, ప్రభాతవార్త: విద్యాదానం మహాదానమని, విద్యార్థులకు చేయూతనందించటం అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. శనివారం స్థానిక లాలాపేట బాలికల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు 12వ




వార్డు కార్పొరేటర్ ఖాజా మొహిద్దీన్ చిష్టి సహకారంతో విద్యార్థులకు ఉచితంగా పదో తరగతి మ్యాథ్స్ మోడల్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో గణిత శాస్త్రం ప్రధానమని చెప్పారు.

## పల్నాడు జిల్లా మేదర సంఘం అధ్యక్షుడిగా జోరిగ శ్రీనివాసరావు

అమరావతి నవంబర్ 23 ప్రభాతవార్త. పుణ్యక్షేత్రమైన అమరావతి పట్టణంలో రాష్ట్ర మేదర సంగం అధ్యక్షుడు జోరిగ మస్తాన్ రావు అధ్యక్షతన పల్నాడు జిల్లా మేదర సంఘం అధ్యక్షుడిగా జోరిగ శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా తుమ్మల వెంకటేశ్వరరావు కోశాధికారిగా నాగినేని లక్ష్మీనారాయణ ప్రచార కార్యదర్శిగా కొండ హనుమంతరావు ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షుడు జోరి గ శ్రీనివాసరావు తెలిపారు. సంఘం అభివృద్ధికి సహకరిస్తా అని ఆయన అన్నారు.



# గుంటూరు వార్త



## నేడు ప్రజా సమస్యలపై కార్పొరేషన్‌లో ఫిర్యాదుల స్వీకరణ

### కమిషనర్ పులి శ్రీనివాసులు



గుంటూరు కార్పొరేషన్, నవంబర్ 23 ( ప్రభాత వార్త ) : గుంటూరు నగరంలో ప్రజల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా సోమవారం డయల్ యువర్ కమిషనర్, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఫిర్యాదులు తీసుకోవడం జరుగుతుందని నగర కమిషనర్ పురి శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 9. 30 నుంచి 10:30 వరకు ఒక గంటపాటు నేరుగా కార్పొరేషన్ ల్యాండ్ ఫోన్ నెంబర్ 08632224202కు కాల్ చేసి సమస్యలు వివరిస్తూ ఫిర్యాదు స్వీకరించడం జరుగుతుందన్నారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో ఒంటిగంట వరకు పీజీఆర్‌ఎస్ లో భాగంగా నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## సత్య సాయి బాబా మార్గంలో ప్రజలు నడవాల్సిన అవసరం ఉంది

గుంటూరు కార్పొరేషన్, నవంబర్ 23 ( ప్రభాత వార్త ) : శ్రీ సత్య సాయి బాబా చేసిన సేవలు స్మరించుకుంటూనే ఆయన చూపిన ఆధ్యాత్మిక మార్గంలో ప్రజలు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం మందిరంలో ఆయన



చిత్రపటానికి పూలమాలలు వేసి నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, కార్పొరేషన్ అధికారులు, కార్పొరేటర్లు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహిస్తున్న సందర్భంగా కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహిస్తున్నారని, ఆయన చేసిన సేవలను, ఆధ్యాత్మికతను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పిస్తున్నారన్నారు. ముఖ్యంగా ఆయన మన రాష్ట్రంలోని వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఎన్నో గ్రామాలకు తాగునీరు సరఫరా, విద్యా, వైద్యం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించడం తెలిపారు. ప్రజలు ఆయన్ని స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు ఈరంటీ వరప్రసాద్, వేముల జ్యోతి పద్మజ, ఇర్రి ధనలక్ష్మి, సాదు రాజేష్, డిప్యూటీ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్, సీఎం ఓహెచ్ డాక్టర్ శాంతి కళ, ఇంచార్జి ఎస్‌ఈ సుందరామిరెడ్డి, మేనేజర్ బాలాజీ భాష, ఉపాసెల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సింహాచలం, వివిధ విభాగాల సూపర్ టెండెంట్‌లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం....వెబ్ సైట్ లో పిజి ఆర్ ఎస్ అర్జీలు

గుంటూరు వెస్ట్, నవంబరు 23, ప్రభాతవార్త: : మీకోసం వెబ్ సైట్ లో పిజి ఆర్ ఎస్ అర్జీలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో నేరుగా అందించవచ్చని, అదేవిధంగా అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించే



వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.జి.ఆర్.ఎస్కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల వివరాలను 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీల వివరాలు వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, వాటికి సంబంధించిన సమాచారం తెలుసుకొనుటకు 1100 డబల్ వన్ డబల్ జీరో కి నేరుగా ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## పనుల నాణ్యతలో రాజీ పడొద్దు

### మాయాబజారులో సీసీ డ్రెయిన్ నిర్మాణాలను పరిశీలించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు వెస్ట్, నవంబర్ 23, ప్రభాతవార్త: అభివృద్ధి పనుల్లో నాణ్యాతా ప్రమాణాలు పాటించాలని, పనులు వేగవంతంగా నిర్వహించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఆదివారం స్థానిక మాయాబజారులోని జీటీ రోడ్డులో నిర్మాణంలో ఉన్న సీసీ డ్రెయిన్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎంత వరకు పనులు పూర్తయ్యాయి. ఎప్పటిలోగా పూర్తి చేయాలి. ఎంత మేర మెటీరియల్ వినియోగిస్తున్నారు. ఎంత క్యాలిటీ పాటిస్తున్నారు ? వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వర్షాలు కురిస్తే మాయాజజారు జీటీ



రోడ్డులో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని, ఇప్పుడు సీసీ డ్రెయిన్ నిర్మాణం పూర్తయితే ఆ సమస్య ఉండబోదని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, ఎక్కడా రాజీ లేకుండా చూస్తున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏ కాలనీకి వెళ్లినా, ఏ ప్రాంతంలో అడుగు పెట్టినా మురుగు రోడ్లపైనే కనిపించేదని పేర్కొన్నారు. రోడ్లన్నీ గుంతలు తేలి కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా ఉండేవని విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టామని, మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, నిర్దిష్ట సమయంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## అలరించిన మహతీ స్వరసుధ సంగీత విభావరి

గుంటూరు కల్చరల్, నవంబర్ 23, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై మహతీ స్వరసుధ అధ్యక్షురాలు పత్రి నిర్మల ఆధ్వర్యంలో రజతోత్సవ 11వ ప్రత్యేక సినీ సంగీత విభావరి జరిగింది. గాయనీ, గాయకులు రాజ్యలక్ష్మి, జరీనా, సువర్ణ విద్య, హారిక, హరికృష్ణ, వీరయ్య, వలీ, డాక్టర్ వీర రాఘవ, కృష్ణ ప్రసాద్, డాక్టర్






మురళీ బాబురావులు అలనాటి మధుర గీతాలను శ్రావ్యంగా ఆలాపించి అభిమానులను అలరించారు. వీరికి కీబోర్డుపై రవిబాబు, తబలపై ఎస్.వెంకట్, ప్యాడ్స్‌పై కె.చంద్ర వాయిద్య సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సూరపనేని రామచంద్రమూర్తి, జయలక్ష్మి దంపతులు శ్రీకాంత్ ఎండోమెంట్, గుంటూరు వారి సౌజన్యంతో కార్యక్రమం జరిగింది. సంస్థ ప్రధాన కార్యదర్శి కె.మదన్మోహన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అమరేశ్వరుని కార్తీక మాస ఆదాయం కోటి 57 లక్షల 82 వేల 956 రూపాయలు

అమరావతి, నవంబర్ 23 ప్రభాతవార్త: పంచారామ క్షేత్రమైన శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవస్థానం లో కార్తీక మాస సందర్భంగా వచ్చినటువంటి నెలవారి ఆదాయం.. శ్రీ బాల చాముండిక సమేత శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానము అమరావతి.. కార్తీక మాస





సందర్భంగా వచ్చినటువంటి ఆలయ ఆదాయం ప్రత్యేక దర్శనములు ద్వారా: 46,86,050.00/ కార్తీక మాసము అభిషేకముద్వారా: 14,91,900.00/కార్తీక మాస పరోక్ష నిత్యాభిషేక పూజ ద్వారా: 13,95,000/ లడ్డు ప్రసాదము ద్వారా: 20,40,495/ అన్నదానము విరాళములద్వారా: 6,37,384/లక్షబిల్వార్చన ద్వారా: 3,02,900/విరాళములు మరియు ఇతర సేవలు అన్నీ కలిపి: 1,95,425/ హుండీలద్వారా: 50,33,802/మొత్తము ఆదాయం: 1,57,82,956/హుండీల లెక్కింపు కార్యక్రమంలో సహాయక కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి ఈవో రేఖ పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాలు

గుంటూరు వెస్ట్, నవంబరు 23, ప్రభాతవార్త:: సత్య సాయి శత జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు మండల స్థాయి నుండి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సత్య సాయి సేవా సమితి సౌజన్యంతో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎపి టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మండవ మోహన కృష్ణ పాల్గొని సత్య సాయి చిత్ర పటానికి జ్యోతి ప్రజ్వలన, పూలమాలంకరణ చేశారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సత్య సాయి సమాజానికి దిక్సూచి అన్నారు. సత్య సాయి స్ఫూర్తి ప్రదాత అని పేర్కొన్నారు. విద్యా, వైద్య రంగాలతో పాటు, తాగు నీటి ప్రాజెక్టులు దాహార్తిని తీర్చుతూ సమాజానికి ఎంతో ప్రయోజనం పొందడం జరుగుతుందని అన్నారు. బాబా స్వయంగా పాటించి, ఆచరించి చూపారని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని చెప్పారు. పిల్లలకు సత్య సాయి బోధనలు ఎంతగానో తోడ్పడతాయని, తల్లిదండ్రులు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు బాబాను ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని సూచించారు. ప్రజలతో ప్రేమగా, ఆప్యాయతతో మాట్లాడటంకు బాబాను అనుసరించాలని అన్నారు.



స్వయం సంకల్పం తీసుకోవాలని కోరారు. బాబా ఎనలేని మానవతా విలువలు బోధించారని అన్నారు. ప్రేమ, సత్యం, అహింస, ధర్మం, శాంతి ప్రతి మనిషి పరమార్థం అని భగవాన్ సత్య సాయి బోధనలు అపురూపమని చెప్పారు. ఎపి టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మండవ మోహన కృష్ణ మాట్లాడుతూ ప్రేమ తత్వమే సేవా తత్వంగా బాబా భావించారన్నారు. అనేక రకాలుగా సమాజంలో పరివర్తన కల్పించారని పేర్కొన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ సత్య సాయి ప్రపంచానికి గొప్ప వరం అన్నారు. సమాజానికి నైతిక విలువలు నేర్పిన వ్యక్తి అన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ సత్య సాయి ఖి డివైన్ సోల్ ఖి అన్నారు. సత్య సాయి స్థాపించిన ప్రాజెక్ట్స్ వలన సమాజం ఎంతో ప్రయోజనం పొందుతుందని చెప్పారు. సత్య సాయి అడుగుజాడల్లో నడవాలి, గొప్ప సమాజాన్ని స్థాపించాలని కోరారు.

సత్య సాయి సేవా సమితి అధ్యక్షులు నరసింహ రాజు మాట్లాడుతూ చిన్న పనిని గొప్పగా చేయాలని సూచించారని చెప్పారు. ఏదైనా మన మంచికే అనుకోవాలని భగవాన్ సూచించారని తెలిపారు. త్రికరణ శుద్ధి కలిగి ఉండాలని స్వామి చెప్పారని తెలిపారు. పంచేంద్రియాలనూ నియంత్రించాలని, ధర్మార్థ కామ మోక్షాలను జయించాలని సూచించారని తెలిపారు. సత్య సాయి సేవా సమితి సభ్యులు సాయి శంకర్ మాట్లాడుతూ మనిషిగా పుట్టి మహనీయుడు అయ్యారన్నారు. నీ ధర్మాన్ని నీవు పాటించు అని సూచించారని తెలిపారు. సమాజానికి సత్య సాయి బోధనలు శిరోధార్యం అన్నారు. మానవతా ధర్మం, నిజాయితీ వంటి గొప్ప బోధనలు చేశారని చెప్పారు. బాబా మాతృ మాటను శిరోధార్యంగా భావించారని తెలిపారు. తల్లి కోరిక మేరకు ఆసుపత్రిని, విద్యా సంస్థలను నిర్మించారని చెప్పారు. సత్య సాయి బాల వికాస కేంద్రాలను ఏర్పాటు చేసి గుణాత్మక విద్యకు ప్రాధాన్యతను ఇచ్చారని తెలిపారు. ప్రేమ, సేవా పదాలే పరమార్థాలుగా భావించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ,

డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి ్మ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా మత్స్య శాఖ అధికారి పి.ఎన్.కిరణ్ కుమార్, సత్య సాయి సేవా సమితి సభ్యులు పి.వి.ఎస్ రాజు, మహంకాళి శ్రీనివాస్, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



### బంగి రామ్మూర్తి ప్రధమ వర్ధంతి
చిలకలూరిపేట, నవంబర్ 23, ప్రభాతవార్త: చిలకలూరిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ బంగి రామ్మూర్తి ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు.

## జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు
చిలకలూరిపేట, నవంబర్ 23, ప్రభాతవార్త: జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న చెకుముకి సంబరాలలో భాగంగా ఆదివారం పట్టణంలోని సాధినేని చౌదరయ్య రెసిడెన్షియల్ పాఠశాలలో పల్నాడు జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షులు కె వి.రమణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.యస్.లక్ష్మణ్ రావు హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత వెలికితీసేందుకు, మరియు సైన్స్ పట్ల ఆసక్తి కలిగించేందుకు ఈ సంబరాలు దోహద పడతాయన్నారు.



జిల్లాల్లోని వివిధ మండలాలకు చెందిన 25 ప్రవేటు గవర్నమెంట్ పాఠశాలల టీములు పాల్గొన్నాయి. టీంకు ముగ్గురు విద్యార్థుల వంతున 75 మంది విద్యార్థులు 50 మంది ఉపాధ్యాయులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ప్రవేటు పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం వినుకొండ గీతం పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం మాచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినులు కైవసం చేసుకుని కాకినాడలో ఈ డిసెంబర్ 21,22,23 తేదీలలో జరిగే రాష్ట్ర సంబరాలకు ఎంపికయ్యారు. కాగా ప్రవేటు పాఠశాలల విభాగంలో చిలకలూరిపేట కు చెందిన చైతన్య లిటిల్స్ విద్యార్థులు గెలుపొందారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.చలపతిరావుతో పాటు పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్థానిక జనవిజ్ఞాన వేదిక నాయకులు పాల్గొన్నారు.

## గత పాలకులు అభివృద్ధిని విస్మరించి..అవినీతిని ఆదరించారు : ప్రత్తిపాటి
యడ్లపాడు, నవంబర్ 23, ప్రభాతవార్త : నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణంలో చంద్రబాబు నాయకత్వానికి జాతీయస్థాయిలో మంచి పేరుందని, ప్రజలకు అత్యవసరమైన రోడ్లు, ఇతర మౌళిక వసతుల కల్పన పనుల్లో కూటమి ప్రభుత్వం రాజీ పడబోదని మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మండల కేంద్రం యడ్లపాడులో 60లక్షలతో నిర్మించిన నూతన సీసీరోడ్డు, డ్రైన్లు 44లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం ప్రారంభించిన అయన 2.23కోట్లతో చేపట్టిన లింగారావుపాలెం, యడ్లపాడు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి మైదవోలు గ్రామ మంచినీటి చెరువులో 15లక్షలతో ఏర్పాటు చేసిన గ్రావిటీ పైప్ లైన్ ప్రారంభించారు.

**పనిచేయని వారిని పట్టుకొని వేలాడేవారు..కూటమి ప్రభుత్వ అభివృద్ధిపై ఆలోచించుకోవాలి :**

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలుచేసి మొత్తం ఖజానా లూటీ చేసినా కూడా కూటమిప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్య మంత్రి చంద్రబాబు రోడ్ల నిర్మాణ, మరమ్మత్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి యుద్ధ ప్రాతి పదికన పనులు పూర్తిచేయించారని, గత ప్రభుత్వంలో నియోజకవర్గం నుంచి మంత్రిగా పనిచేసిన వారు మండలంలో ఏనాడైన ఒక్క రోడ్డుపై చిన్న గుంతను కూడా పూడ్చలేదని, అంతకముందు టీడీపీ ప్రభుత్వంలో టెండర్లు పిలిచిన ఫిరంగిపురం, లింగారావుపాలెం రోడ్డు పనుల్ని కూడా పూర్తిచేయలేదన్నారు. ఐదేళ్లలో పనులు చేయని వైసీపీని అపార్టీ నాయకుల్ని పట్టుకొని వేలాడేవారు పనిచేసేవారిపై నమ్మకం ఉంచాలని, కూటమిప్రభుత్వం చేస్తున్న మంచిపై ఆలోచించాలని సూచించారు. 17నెలల పాలనలో అధికారుల సాయంతో అన్ని మండలాల్లో రోడ్లనిర్మాణం ప్రారంభించి చాలావరకు పూర్తిచేయడం జరిగిందన్నారు. యడ్లపాడు మండల కేంద్రానికి అన్ని గ్రామాలను అనుసంధానిస్తూ రోడ్ల నిర్మాణం చేపటామన్నారు. బోయపాలెం, చెంఘీస్ఖాన్‌పేట, మధ్య ఇప్పటికే రోడ్డు పూర్తైందని, యడ్లపాడు, ఉన్నవ మధ్య రోడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడా కనీసం గ్రామాల రోడ్లపై కూడా తట్ట మట్టి వేయలేదన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జీ తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, ఎమ్ వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి పి వెంకయ్య, కూర్రా రత్తయ్య, కె రఘురామారావు, ఎమ్ సుబ్బారావు, ఎమ్ నాగేశ్వరరావు, వెంకట రత్తయ్య, పి రాఘవయ్య, పోతురాజు, శ్రీధర్‌కుమార్, టి రాజేష్, సాదినేని సుధీర్, లక్ష్మీ ప్రసాద్, కక్కెర నాగేశ్వరరావు, కట్టా శ్రీహరి, తహశీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో హేమలత తదితరులు పాల్గొన్నారు.



## సత్య సాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే
నరసరావుపేట,నవంబర్ 23 ప్రభాతవార్త :: సత్య సాయి బాబా శతజయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు డాక్టర్ సుధారాజేశ్వరి దంపతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రేమ తత్వమే మానవత్వం సమానత్వమే సాయి తత్వం అని ప్రపంచానికి చాటి చెప్పిన బాబా మార్గం అనుసరణియమన్నారు. బాబా వేలాదిమందికి విద్య,వైద్యం ప్రజా సౌకర్యాలను ఉచితంగా అందించారని గుర్తు చేశారు. వారి సేవా మార్గంలో నడుస్తూ ప్రజలకు సేవలందించడమే కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. బాబా భక్తులు ఆదర్శవంతమైన జీవితాన్ని గడపడం సంతోషమన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తో పాటు తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం నాయకులు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీశైల మల్లికార్జున స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే.... శ్రీశైల మల్లికార్జున స్వామిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మహాదర్శనం నిర్వహించారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు. అర్చకులు ఆశీస్సులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండోదైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పవిత్ర వాతావరణం లో దైవదర్శనం ప్రశాంతంగా జరిగిందన్నారు. స్వామి వారి కృపతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఈ సందర్భంగా ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో వారి వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## స్టేడియంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం: ఎమ్మెల్యే
నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త : జిల్లా స్టేడియంలో క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. క్రీడా ప్రాంగణాన్ని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సందర్శించారు. ఈనెల 30 నుండి స్టేడియం లో ప్రారంభము అయ్యే 69 వ రాష్ట్ర స్థాయి అండర్17 బాలుర మరియు బాలికల ఫుట్ బాల్ ఆటల పోటీలకు గ్రౌండ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఆట పోటీలకు సరిపోయేలా గ్రౌండ్ ను తయారు చేస్తున్నట్లు పోటీల నిర్వాహకులతో మాట్లాడి, భరోసా ఇచ్చారు. గ్రౌండ్ ఆటలు ఆడుతున్న వారితో కాసేపు ముచ్చటించారు. సరదాగా కాసేపు క్రికెట్ ఆట ఆడారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చే యువ ఆటగాళ్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబుతో పాటు కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గొలమారి నిశ్చితార్ధ వేడుకల్లో పాల్గొన్న డా. గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి
ముప్పాళ్ల నవంబర్ 23 ప్రభాతవార్త: ముప్పాళ్ల మండలం చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన గొలమారి వెంకట రామిరెడ్డి విజయ లక్ష్మీ కుమార్తె కవిత రెడ్డి ద్వారకా నాథ్ రెడ్డి గార్ల నిశ్చితార్ధ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త ..డా గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ 'గజ్జల'



సత్తెనపల్లి రూరల్ నవంబర్23 ప్రభాతవార్త:సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల భార్గవ్ రెడ్డి కంటేపూడి గ్రామంలో జంగా సీతారామరెడ్డి నగర్ కాలనీలో పలుకూరి హనుమంతరావు కుమారుడైన పలుకూరు ఆకాష్, సరస్వతి నూతన వధూవరులను దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు పురుషోత్తం, కళ్యం విజయభాస్కర్ రెడ్డి , పాల్గొనడం జరిగింది అలాగే గ్రామ పెద్దలు జంగా చంద్రశేఖర్ రెడ్డి తదితరులున్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి: జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా
నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త ::ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదివారం తెలిపారు. కలెక్టరేట్ లో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదులు తీసుకురావాలని కోరారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా విజ్ఞప్తి చేశారు.

## రజక కుటుంబానికి న్యాయం చేయాలి
రొంపిచర్ల,నవంబర్ 23 ప్రభాతవార్త:: బరంపేటలోని రజక కుటుంబానికి చెందిన ముటుకూరి మణికంఠ కు అధికారులు న్యాయం చేయాలని రజక సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



స్థానిక సత్తెనపల్లి రోడ్డులో మణికంఠ టీ స్టాల్ లో పనులు చేసుకుంటుండగా ఆదివారం దుడ్డు సుబ్బారావు అనే వ్యక్తి కొబ్బెర బోండాలు నరికే కత్తితో తలపై దాడి చేయడం జరిగిందన్నా రు. అదృష్టవసాత్తు ప్రాణా ప్రాణాపాయము జరగలేదని అమరావతి రజక ఐక్యవేదిక అధ్యక్షులు ఉదయగిరి వెంకటస్వామి, ఎంఆర్పిఎస్ నాయకులు పోలిపోగు రాములు, ఎస్టీ సెల్ నియోజవర్గం అధికార ప్రతినిధి రోజా రాణి తెలిపారు. ఈ దాడి వెనుక పాత కక్షలు వీరి మధ్య ఏమైనా ఉన్నాయా అనే విషయంపై పోలీసు అధికారులు పరిశీలించాలన్నారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అమరావతి రజక ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో అమరావతి రజక ఐక్యవేదిక సభ్యులు మెరపల్లి శ్రీనివాసరావు, నడికూడ సత్యనారాయణ మిరపని సుబ్బారావు దమ్మాటి కోటేశ్వరావు తదితరులున్నారు.

## ఘనంగా సత్యసాయి శతజయంతి వేడుకలు
నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త : స్థానిక కోటబజార్ లోని సత్య సాయిబాబా మందిరంలో ఆదివారం నరసరావుపేట సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో స్వామి వారి శతజయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి బాబా భక్తులకు అందజేశారు. నరసరావుపేట ఛాంబర్ ప్రెసిడెంట్ వనమా సాంబ సదాశివ రావు, కునిశెట్టి జనార్ధన రావు గురూజీచే 25 మంది పేదలకు అమృత కలశాలు, జీవనోపాది నిమిత్తం 3 కుట్టుమిషన్లు ఒకరికి రబ్బింగ్ మిషన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి భజన మండలి కన్వీనర్లు కునిసెట్టి సత్య సాయి, ప్రసాద్, 48 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం 600 మందికి అన్నప్రసాద వితరణ చేశారు.

## సత్యసాయి సేవలు అనుసరణీయం : జిల్లా ఎస్పీ
నరసరావుపేట క్రైమ్,నవంబర్ 23 ప్రభాతవార్త "ప్రేమ, సేవ, సత్యం, ధర్మం, శాంతి విలువలను స్మరించుకుని సమాజసేవ చేయడమే నిజమైన ఆధ్యాత్మికత" అని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అన్నారు. ఆదివారం బాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా పోలీసు ప్రధాన కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు, ఇతర పోలీస్ అధికారులు కలిసి శ్రీసత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎస్పీ బి కృష్ణారావు మాట్లాడుతూ, భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సమాజ సేవే నిజమైన ఆధ్యాత్మికత అని సందేశం ఇచ్చారని తెలిపారు. భగవాన్ సత్య సాయి బాబా బోధించిన సేవా భావం, ప్రేమ మరియు సమానత్వం వంటి సందేశాలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా బోధించిన "మానవసేవే మాధవసేవ" అనే సందేశాన్ని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) జెవి. సంతోష్, ఆర్.ఐ గోపీనాథ్, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఏఎంలో ఘనంగా వాలెడిక్టరీ కార్యక్రమం
నకరికల్లు, నవంబర్ 23 ప్రభాతవార్త: నరసరావుపేట మండలంలోని కేసనుపల్లి గ్రామంలోని ఎంఏఎం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ యూనిట్ -I ఆధ్వర్యంలో నిర్వహించిన 7 రోజుల ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆదివారం వాలెడిక్టరీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ ఎమ్.అర్ శేషగిరిరావు, జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దివ్యతేజ మూర్తి హాజర య్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల సేవాభావాన్ని అభినందించారు. సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందన్నారు.ఎన్ఎస్ఎస్ వంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఏఎం కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. రాజిని, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్లకోసం, చెత్త సేకరణ కోసం డబ్బులు వసూలు దారుణం: డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
నరసరావుపేట, నవంబర్23 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రకాష్ నగర్ లో రోడ్డు వేయడానికి అక్కడున్న ప్రజల నుంచి కూటమి ప్రభుత్వం రూ. 4 లక్షల రూపాయలు వసూలు చేసిందని పల్నాడు జిల్లా వైసీపీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా డాక్టర్ గోపిరెడ్డి పట్టణంలోని 31 వ వార్డు, పాలపాడు రామిరెడ్డి పేట కనెక్టింగ్ రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎప్పుడు మున్సిపాలిటీ అధికారులు రోడ్లు వేయడానికి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయలేదన్నా రు.అనధికారికంగా ప్రజల నుంచి ఎందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు.



అనధికారికంగా డబ్బులు వసూలు చేసి రోడ్లు వేయటం మంచి పద్ధతి కాదన్నా రు. ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఏ రకంగా రేపు ఎన్నికలకు ప్రజల ముందుకు వస్తారన్నారు. పట్టణంలోని వల్లప్ప చెరువు వైపుపోయే రోడ్డు పూర్తిగా గుంతల మయమై ఉందని, వాహనాలే కాక పాదాచారులకు కూడా ఈ రోడ్డుపై నడవడానికి ఎంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. అదే రోడ్డులో ఒక దూడ చనిపోయి ఉన్న, మున్సిపల్ అధికారులు దాన్ని అక్కడ నుంచి తీసివేయాలేదన్నారు. దీంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వ్యాపించిందని తెలిపారు. వల్లప్ప చెరువు నుంచి నీరు నిత్యం కిందకి పారుతూ ఉండటంతో అక్కడ హైవే రోడ్డు కూడా పాడైపోయిందన్నారు. వల్లప్పచెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మిస్తే పాదాచారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. అనధికారికంగా ఉన్న చెత్త డంపు లను ఎత్తివేయాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయించాలి: ఎస్టీయు
చిలకలూరిపేట, నవంబర్ 23, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ డిమాండ్ చేస్తుందని తెలిపారు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణంలోని ఎస్టియూ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎస్టియు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2010 ముందు ఉపాధ్యాయులుగా



నియామకమైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయం ఇవ్వాలని తెలిపారు పేట పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి వడ్లన జయప్రకాష్ నాదెండ్ల మండల అధ్యక్షులు మాక్బుల్ బాషా దుర్గాప్రసాద్ ఎడ్లపాడు మండల అధ్యక్షులు జి కోటేశ్వరరావు సతీష్ కుమార్ మండల అధ్యక్షులు షేక్ మస్తాన్ వలితదితరులున్నారు.

## గత పాలకులు ప్రజాసమస్యల్ని విస్మరించారు : ప్రత్తిపాటి
చిలకలూరిపేట, నవంబర్ 23, ప్రభాతవార్త: కంటి వైద్య శస్త్రచికిత్సల నిర్వహణ, పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించడంలో శంకర కంటి ఆసుపత్రి విశేషకృషి చేస్తోందని, ప్రయాణికుల్ని సకాలంలో గమ్యస్థానాలకు చేర్చడంలో ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న ఆర్టీసీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఏపీ.ఎస్. ఆర్.టీ.సీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి ఆర్టీసీ సిబ్బంది, ప్రజలకోసం సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఉచిత కంటివైద్య శిబిరాన్ని ప్రారంభించిన



అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారుకంటిచూపు లేకుంటే ఎన్ని ఉన్నా ఉపయోగం లేనట్టే.. ఆర్టీసీ సిబ్బందికి ఉచిత వైద్యసేవలు అందించేందుకు ప్రముఖ ఆసుపత్రులు చొరవ చూపాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి నిర్వహిస్తున్న 37వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్న ప్రత్తిపాటి.. రోగులను దేవుళ్లలా చూసే ఏకైక వైద్య సంస్థ శంకర కంటి ఆసుపత్రి మాత్రమేనన్నారు. పేదల్ని ప్రేమించాలన్న సత్యసాయి భోధనల్ని ఆచరణలో అమలు చేస్తున్న శంకర కంటి ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యసిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. కంటిచూపు లేకుంటే ఉన్ని ఉన్నా ఉపయోగం లేదన్న ప్రత్తిపాటి.. కళ్లను కాపాడుకోవడంలో నిర్లక్ష్యం తగదన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహించే ఉచిత వైద్య శిబిరాల విజయవంతంలో కంచర్ల శ్రీనివాసరావు పాత్ర ఎంతో ఉందన్నారు. బస్టాండ్ అభివృద్ధి పనులు అంచనాలు వెంటనే రూపొందించండి.. ఆర్టీసీ సిబ్బంది సమస్యల పరిష్కారం, బస్టాండ్ ఆధునికీకరణ అభివృద్ధి విషయంలో తానెప్పుడూ ముందే ఉంటానన్న ప్రత్తిపాటి.. అభివృద్ధి పనుల అంచనాల్ని త్వరగా సిద్ధం చేయాలని స్థానిక ఆర్ ఎం కు సూచించారు. డీఎంతో చర్చించి వీలైనంత త్వరగా బస్టాండ్ అభివృద్ధి పనుల్ని ప్రారంభిద్దామని కార్మిక పరిషత్ నాయకులకు ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. గత పాలకులు స్వామి భక్తికి పెంచిపోషించి... ప్రజాసమస్యలు విస్మరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు తమ విలాసాలు, రాజభోగాల కోసం సత్కారాలు, పొగడ్తలనే విషసంస్కృతితో కూడిన స్వామి భక్తిని పెంచి పోషించారన్నారు. పేదల సంతోషంలో తన ఆనందాన్ని వెతుక్కునే నిస్వార్థ నాయకుడైన చంద్రబాబు పాలనలో ఇలాంటి వ్యక్తిగత ప్రయోజనాలకు స్థానం లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. కూటమిప్రభుత్వంలో అలాంటి వాటికి స్థానం లేదన్న ఆయన.. పేదలకు సేవ చేసేవారు.. వారి కడుపు నింపేవారంటే తమకు ఎప్పుడూ అభిమానమేనని, సూచించారు. పేదల మనసుల్లో స్థానం పొందడాన్ని మించిన సత్కారం.. సన్మానం. సంతృప్తిని మించింది ఏదీ ఉండదనే వాస్తవాన్ని అభిమానులు, పార్టీశ్రేణులు గుర్తించాలన్నారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు , కెల్లంపల్లి ఆచయ్య, పావులూరి వెంకటేశ్వర్లు , ఆర్టీసీ ఆర్ఎం అజిత్ కుమారి, డీఎం రాంబాబు, డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్టీసీ ప్రెసిడెంట్ ముప్వ సుబ్బారావు, సెక్రెటరీ ప్రసాద్, ఆర్టీసీ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమతో ప్రజల హృదయాల్లో నిలిచిన ఆధ్మాత్మిక యోగి సత్యసాయి
చిలకలూరిపేట, నవంబర్ 23, ప్రభాతవార్త: భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల వేళ ఆయన చూపిన సేవామార్గం ప్రపంచవ్యాప్తంగా కొనియాడబడటం, పాలకులకు ఆదర్శంగా నిలవడం మనకెంతో గర్వకారణమని, అనంతపురం ప్రజలకు ఉచిత తాగునీరు అందించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా విద్య, వైద్యాన్ని అందించిన మహనీయుడిగా ప్రజల హృదయాల్లో నిలిచారని మాజీమంత్రి ప్రత్తిపాటి తెలిపారు. ప్రేమ, కరుణతో నిండిన సామాజిక సేవతో ప్రజల హృదయాల్లో గొప్పస్థానం సంపాదించిన ఆధ్మాత్మిక రూపంగా సత్యసాయి నిలిచారని ప్రత్తిపాటి కొనియాడారు. సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బాబా చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, తన సందేశం వినిపించారు.



ప్రేమించడం, ప్రేమించబడటమే మానవాళికి ఇచ్చే గొప్ప గౌరవంగా తన బోధనల్ని విశ్వవ్యాప్తం చేసిన సత్యసాయిబాబా సేవల్ని ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. జనసేన ఇంచార్జ తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో సురేష్‌రెడ్డి పరిశీలన



చిలకలూరిపేట, నవంబర్ 23, ప్రభాతవార్త: ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి చిలకలూరిపేట ఆర్టీసీ బస్టాండ్ లో సదుపాయాల గురించి బిజెపి నాయకులతో కలిసి పరిశీలించడం జరిగినది. సురేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరాంకుశం శ్రీనివాసరావు గారు, అసెంబ్లీ కన్వీనర్ తాడిపర్తి జయరామిరెడ్డి గారు, మాజీ ఉమ్మడి గుంటూరుజిల్లా అధ్యక్షులు పోటు పూర్ణచంద్ర రావు గారు, ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి గారు, నాదెండ్ల మాజీ మండల అధ్యక్షులు ఆల శివకోటిరెడ్డిగారు తదితరులు పాల్గొన్నారు.

## బింగి రామ్మూర్తి ప్రధమ వర్ధంతి



చిలకలూరిపేట, నవంబర్ 23, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని, ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు మాజీ మునిసిపల్ చైర్మన్ బింగి రామ్మూర్తి ప్రధమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

## జాలయ్య మృతికి సంతాపం
చిలకలూరిపేట, నవంబర్ 23, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన ఉప్పాల జాలయ్య నిన్న రాత్రి స్వర్గస్తులైనారు. 9వ వార్డ్, జాలయ్య కాలనీ లోని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.





చిలకలూరిపేట పట్టణ వాస్తవ్యులు ఉప్పాల శ్రీనివాస రావు తండ్రి జాలయ్య గత రాత్రి స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్.

## అన్నదాన కార్యక్రమం
చిలకలూరిపేట, నవంబర్ 23, ప్రభాతవార్త: రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం ఆధ్వర్యంలో అసిస్టెంట్ గవర్నర్ పోలిశెట్టి రాఘవయ్య మనవరాలు లలిత సహస్ర పుట్టినరోజు సందర్భంగా చీరాల రోడ్డులోని బాపూజీ వృద్ధాశ్రమమునందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కొల్లా సింగారావు, దాసు నాయన, మోహన్ తదితరులు పాల్గొన్నారు



# బాపట్ల జిల్లా వార్త



## సత్యసాయి శత జయంతి సందర్భంగా మాజీ వీసి అన్నదానం

మంగళగిరి, నవంబరు23, (ప్రభాతవార్త): భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా మంగళగిరి మండలంలోని నవులూరులో ఉన్న షారోన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న షారోన్ చిల్డ్రన్ హోమ్‌లో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య పట్టేటి రాజశేఖర్, జయంతి దంపతులు షారోన్‌లో ఉన్న విద్యార్థులకు అల్పాహారం, అన్నదాన అందించేందుకు వితరణ ఇచ్చారు. సేవలకు మార్గదర్శకులుగా ఉన్న సత్యసాయి మార్గం ప్రతీ ఒక్కరిని సేవా మార్గం వైపు నడిపిస్తుందని హోమ్ నిర్వాహకులు స్పష్ట పేర్కొన్నారు. సకల జనుల సంతోషం, సౌభాగ్యం కోసం సాయిబాబా పరితపించారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా అన్నదానానికి దాతృత్వం అందించిన ఆచార్య పి.రాజశేఖర్, జయంతి దంపతులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు

తాడేపల్లి,నవంబర్ 23,(ప్రభాతవార్త): మంగళగిరి రూరల్ పరిధిలో క్రికెట్ ఆన్‌లైన్ బెట్టింగ్ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు.శనివారం మంగళగిరి గ్రామీణ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ వివరాలను వెల్లడించారు.ఎస్పై చిరుమామిళ్ల వెంకటేష్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు చినకాకాని ప్రాంతంలోని ఎన్నారై హాస్పటల్ వెనుక ఎస్‌ఎన్ రెడిడెన్సీ అపార్ట్‌మెంట్‌లోని ఒక ఫ్లాట్‌లో క్రికెట్ ఆన్‌లైన్ బెట్టింగ్ జరుగుతుందని గుర్తించిన పోలీసులు దాడులు



నిర్వహించారు.అక్కడి నుండి కొక్కిలిగడ్డ ఏసన్న అద్దేపల్లి వినీత్‌కుమార్, బాలు,ప్రవీణ్, సూర్య పారిపోవడంతో వారిని శుక్రవారం ఎన్నారై జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు.ఈ కేసులో ఇందుకూరి బాల కృష్ణంరాజు, కొక్కిలిగడ్డ ఏసన్న,మనోహర్,ప్రవీణ్,సూర్యప్రకాష్‌లను పోలీసులు అరెస్టు చేశారు.నిందితుల నుంచి రూ.6,30,000ల నగదు,ఐదు ల్యాప్‌టాప్‌లు,32మొబైల్ ఫోన్లు,22బ్యాంక్ పాస్‌బుక్స్,11చెక్‌బుక్స్,30ఏటిఎం కార్డులతో పాటు పలు ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.ప్రధాన నిందితుడు మనోహర్ ఆన్‌లైన్ గేమింగ్‌కు అలవాటు కావడంతో టెలిగ్రామ్ ద్వారా అందిన లింక్‌ను నమ్మి డబ్ల్యూ ఎక్స్‌చేంజ్.కామ్, ఆల్‌పేనల్.కామ్ వంటి పలు సైట్ ద్వారా అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలను ప్రారంభించినట్లు విచారణలో తేలిందని ఆయన వెల్లడించారు.ఇందుకోసం తెలియని వ్యక్తుల ఆధారకార్డులు సిమ్ కార్డులు,బ్యాంక్ ఖాతాలను తెరిచిన మొత్తం 30అకౌంట్లు వస్తాయని నమ్మించి కష్టమర్లను మోసగించేవారని చెప్పారు.డిపాజిట్లు,విత్‌డ్రాలు,అకౌంట్ బ్యాలెన్స్ వంటి కార్యకలాపాలను నిందితులు కలిసి నిర్వహించినట్లు వివరించారు.ఆన్‌లైన్ బెట్టింగ్‌లలో పాల్గొనేవారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరిస్తూ,యువతను మోసపూరిత వ్యవహారాలకు దూరంగా ఉంచాలని పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు డిఎస్పీ మురళీకృష్ణ స్పష్టం చేశారు.సమావేశంలో గ్రామీణ సిఐ ఏవి బ్రహ్మం,గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకటేష్,కేసు ఛేదించడంలో పాల్గొన్న పోలీసు సిబ్బంది కె.అంకమ్మరావు,జి.శ్రీనివాసరావు లు ఉన్నారు.

## ఆధ్యాత్మికతే ప్రశాంతతకు మూలం

పొన్నూరు, నవంబరు 23,(ప్రభాతవార్త): ఆధ్యాత్మికతే ప్రశాంతతకు మూలమని ప్రాచీనులు సూచించారని భారతీయ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్)నాయకుడు జిన్నారం విఠలరెడ్డి అన్నారు. స్థానిక శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయస్వామివారిని కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. తాను మొదటి నుంచి



ఆంజనేయస్వామి భక్తుడినని, అందులోనూ స్వయంభూవై వెలసిన వీరాంజనేయస్వామివారు అంటే తనకు ఎంతో ప్రీతిపాత్రమన్నారు. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్నారన్నారు. వీరాంజనేయస్వామి వారిని ఎన్నిమార్లు దర్శించుకున్నా తనివి తీరదన్నారు. దేవాలయం ప్రాంగణంలోకి అడుగిడగానే ఏదో తెలియని అనుభూతి కలుగుతుందన్నారు. తాను అనేక పర్యాయాలు స్వామివారిని దర్శించుకొని ఆయన ఆశీస్సులు పొందానన్నారు. ప్రస్తుతం కుటుంబ, బంధు,మిత్రులతో స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో అర్చకస్వాములు కృష్ణమా చార్యులు, ఫణికుమార్ తదితరులు స్వామివారి అష్టోత్తర, సహస్రనామార్చనలు నిర్వహించారు. స్థానికంగా ఉన్న పలువురు నాయకులు విఠలరెడ్డికి ఘన స్వాగతం పలికారు.

## ప్రధాని నరేంద్రమోడి ముందుచూపుతో దేశాభివృద్ధి

పొన్నూరు, నవంబరు 23,(ప్రభాతవార్త): పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ డాక్టర్ వడ్లమాను సురేష్ రచించిన నరేంద్రమోడి నూతన భారతదేశ రూపకర్త-ముందుచూపు అనే పుస్తకాన్ని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, జీడీసీ ఎమ్మెస్ చైర్మన్ వడ్లమాను హరిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్లమాను హరిబాబు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా, సాంకేతిక పరంగా ముందుకు తీసుకెళ్తున్న ఘనత



ప్రధానమంత్రి నరేంద్రమోడికే దక్కుతుందన్నారు. కింది స్థాయి నుంచి ఢిల్లీ వరకు భారతదేశ ప్రజానీకానికి వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలను, జాతీయ విద్యావిధానం-2020 ప్రజలకు చేరవేయడంలో ఎంతో కృషి చేస్తున్నారన్నారు. సువరిపాలనకు సంబంధించిన విషయాలను పొందుపరుస్తూ పుస్తకాన్ని రచించిన రచయిత డాక్టర్ వడ్లమాను సురేష్‌ను ధన్యవాదాలు. ఈ సందర్భంగా పుస్తకం ప్రతులను పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పొన్నూరు మండలాధ్యక్షుడు వడ్లమాను ఉదయ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్‌కు పూర్వ వైభవం తేవాలి

పొన్నూరు, నవంబరు 23,(ప్రభాతవార్త): లయన్స్‌క్లబ్‌కు పూర్వ వైభవం తేవాలని లయన్స్ క్లబ్ పిడిజి సి.బాలస్వామి సూచించారు. స్థానిక లయన్స్‌పాలి సర్వస్ సెంటర్‌లో ఆదివారం రీజనల్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ సేవా-స్నేహం ప్రధాన ఉద్దేశంగా లయన్స్‌క్లబ్‌లు సాగుతున్నాయన్నారు. మరో అతిథి కె.విజయచంద్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్‌ల బలోపేతానికి సభ్యులను చేర్పడంతోపాటు వారిలోని సేవాభావం అందుకు సంబంధించిన సభ్యత్వ రుసుమును సకాలంలో చెల్లించే విధంగా చూడాలన్నారు. పొన్నూరు లయన్స్‌క్లబ్ గతంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు



సాధించిన వారికి స్కాలర్‌షిప్‌లు, సామాజిక శ్రీమంతాలు, అగ్నిప్రమాద బాధితులకు చేయూత అనే అనేక కార్యక్రమాలు జరిగేవన్నారు. అయితే గత ఐదేళ్ల కాలంలో లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో వెనుకబడిందని చెప్పారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ స్వర్ణపురి మహిళా క్లబ్ సేవా కార్యక్రమాలు చేయడంలో పరుగెడుతుందన్నారు. తాము ఎక్కడికి వెళ్లినా పొన్నూరు క్లబ్‌లు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకోవాలని చెప్తుంటామన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రీజియన్ చైర్మన్ పరాశరం రంగపల్లి మాట్లాడుతూ రానున్న కాలంలో అన్ని క్లబ్‌లు యాక్టివ్‌గా పనిచేసే విధంగా చూస్తామన్నారు. క్లబ్‌ల పనితీరు మెరుగు అయ్యేందుకు ఇప్పటికే సభ్యులకు అనేక పర్యాయాలు సూచనలు, సలహాలు, శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డి.యజ్ఞనారాయణ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళా అధ్యక్షురాలు బేతాళ రూన్సీరాణి, మాజీ అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి, లయన్స్‌క్లబ్ నాయకులు ఆకుల సాంబశివరావు, సూరినేని ఆంజనేయులునాయుడు, సూరా రామారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బల్లేరియా బ్లిట్జ్ చెస్ ఛాంపియన్ ధూళిపాళ్ల



పొన్నూరు, నవంబరు 23,(ప్రభాతవార్త): బల్గేరియాలోని అసినోవ్‌గ్రాడ్ నగరంలో బల్గేరియా చెస్ స్పోర్ట్స్ ఫెడరేషన్ సారథ్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో ధూళిపాళ్ల బాలచంద్రప్రసాద్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. టోర్నమెంట్‌లో 9రౌండ్లకు గాను 7.5 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచాడు. నవంబరు 9నుండి 15 వరకు జరిగిన తుర్కియేలోని మెర్సిన్ నగరంలో టర్కిష్ చెస్ ఫెడరేషన్ సారథ్యంలో నిర్వహించిన మెర్సిన్ ఇంటర్నేషనల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో నాల్గవ స్థానంలో నిలిచి తన ప్రతిభను నిరూపించాడు. ఈ సందర్భంగా బాలచంద్రప్రసాద్‌ను పలువురు కోచ్‌లు, బంధువులు, గురువులు అభినందించారు.

## నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని క్రికెట్ టోర్నమెంట్

మంగళగిరి, నవంబర్ 23, ప్రభాతవార్త: జనవరి 23 తేదీన మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని ప్రతి ఏటా నిర్విస్తున్నట్లే ఈ ఏడాది కూడా మంగళగిరి ప్రీమియర్ లీగ్4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య తెలిపారు. ఈ టోర్నమెంట్ విశేషాలతో కూడిన వాల్‌పోస్టర్‌ను నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు బోగి వినోద్ ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో టీడీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రతిభ గల క్రికెటర్లు వెలుగులోకి రావడానికి ఇలాంటి లీగ్‌లు ఉపకరిస్తాయని పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి మంగళగిరిలో పెద్ద ఎత్తున ప్రీమియర్ లీగ్



పోటీలను అద్భుతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. లీగ్4లో 120 టీమ్ లు పాల్గొనున్నట్లు చెప్పారు. మంగళగిరి నియోజకవర్గ క్రీడాకారులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. లోకేషన్ తేదీలు త్వరలో ప్రకటిస్తామన్నారు. ఈవెంట్ స్పాన్సర్లగా సాయి పావని కన్స్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి డేవ్, వీ వైబ్ ఈవెంట్స్ సంస్థలు వ్యవహరిస్తాయన్నారు. ప్రతి మ్యాచ్‌ను గోపి టీవి యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రచారం అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రీమియర్ లీగ్, సిజన్4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ 3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ. లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో బహుమతులు ప్రధానం చేస్తారన్నారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్రతి మ్యాచ్ కి రూ. 3 వేలు జవ్వాది కిరణ్ చందు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ. 50 వేలు వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలు కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలు గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 తాడిబోయిన మహేష్ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు నవంబర్ 30వ తేదీ లోపు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని వివరించారు. మరెన్ని వివరాలకు 98664 83147, 6303097355 నెంబర్లకు కాల్ చేసి టోర్నమెంట్ కు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని యువకులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. ఎంట్రీ ఫీజు లేదన్నారు. మొత్తం 15 మంది ఆధార్ కార్డు జీరాక్స్, ఓటర్ కార్డు జీరాక్స్ మరియు లేటెస్ట్ ఫోటోను మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయములో అందజేయాలన్నారు. ప్రతి మ్యాచ్ కు గంటకు ముందు టోర్నమెంట్ ఆర్గనైజర్లకు మీ యొక్క టీమ్ మొత్తం రిపోర్ట్ చేయాలన్నారు. ఆఫీసులో సబ్మిట్ చేసిన లిస్ట్ లో ఎటువంటి మార్పులు చేయడానికి అవకాశం లేదన్నారు. ఒక జట్టులో ఉన్న క్రీడాకారుడు మరొక జట్టులో ఆడడానికి అనుమతి లేదని చెప్పారు.

## ఘనంగా ఆర్తిమల్ల పుట్టినరోజు వేడుకలు

పెదకూరపాడు, నవంబర్ 23, ప్రభాతవార్త: జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆర్తిమల్ల రమేష్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం తన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా





కార్యకర్తలు గ్రామ నాయకులు పెదకూరపాడు ఆర్తిమల్ల నివాసానికి చేరుకుని కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నరసరావుపేట టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొని బర్త్డే కేకు తినిపించారు. పెదకూరపాడు మండలంలో టిడిపి ఏకతాటిపై నిలబడి ఐక్యతతో పని చేశారంటే అత్తిమల్ల రమేష్ చొరవ ఎంతగానో ఉందని ఆయన అన్నారు. పార్టీ కోసం కమిట్మెంట్ కలిగిన మంచి నాయకుడు మండలంలో విలువలతో కూడిన నాయకత్వం చేసిన వ్యక్తి రమేష్ అని అన్నారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని రమేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి ముంతాజ్ ఆర్తిమల్ల రమేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 61 పుట్టినరోజు సందర్భంగా 60 కేజీల కేకును అభిమానులు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.విచ్చేసిన కార్యకర్తలకు అభిమానులకు రమేష్ మంచి విందు ఏర్పాటు చేశారు.

## నేషనల్ క్యాడెట్ కార్ప్ 78వ వ్యవస్థాపక దినోత్సవం లో పాల్గొన్న పి.ఏ.యస్ కళాశాల ఎన్.సి.సి విద్యార్థులు

పెదనందిపాడు నవంబర్ 23 .(ప్రభాతవార్త) ఎన్.సి.సి 78వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆదివారం. పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్.సి.సి విద్యార్థులు పేరడ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ .సి.సి ఆఫీసర్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీర రాఘవయ్యలు మాట్లాడుతూ .దేశవ్యాప్తంగా ఈ రోజు ఫాదర్ ఆఫ్ ఎన్.సి.సి ఇన్




ఇండియా బ్రిగేడియర్ ఎమ్.ఎల్. రావత్ ని స్మరిస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని. స్వాతంత్ర్య ఉద్యమంయానంతరం 1948 లో నాటి భారత రక్షణ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సూచనలు మేరకు ఎమ్.ఎల్. రావత్ ఎన్.సి.సి ట్రై కాడెట్ ఫోర్సెస్ కు రూపకల్పన చేసినారు. తరువాత మొదటగా ఢిల్లీలో నవంబర్ లో ఎన్.సి.సి,ఆఫీసెస్ ప్రారంభించటం జరిగింది. నాటి నుండి ప్రతి సంవస్సరం నవంబర్ 4వ ఆదివారం ఎన్.సి.సి, రైజింగ్ దేగామనముజరుపుకుంటున్నామన్నారు.ఎన్.సి.సి క్యాడెట్స్ అందరు యూనిటీ, డిసిప్లైన్, ధైర్యం, లీడర్షిప్,దేశభక్తి కట్టుబడి తమ జీవితం లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎన్.సి.సి క్యాడెట్స్ ని కళాశాల పాలక వర్గ సభ్యులు అభినందించినారు.

# క్షురేపల్లె నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల వైద్యశాల సాకారం ప్రశ్నార్థకం?

### -అమలుకాని సిఎం ఆదేశాలు -పూర్తిస్థాయి వైద్యం కోరుతున్న ప్రజలు

రేపల్లె-ప్రభాతవార్త: ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులను ఆదేశించినప్పటికీ నియోజకవర్గ కేంద్రమైన రేపల్లె పట్టణంలో కార్యరూపందాల్చుటంలేదు.వైద్య చికిత్సతో పాటు వ్యాధుల నివారణ,ప్రజల జీవనశైలిపై అవగాహన పెంపొందించాలంటే

ప్రజారోగ్య ప్రాధాన్యతను గుర్తించాలని చంద్రబాబు నాయుడు నాలుగు నెలల కిందట జరిగిన వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ అధికారుల సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు.ఎన్నో కుటుంబాలకు వైద్యఖర్చులు భారంగా మారిన తరుణంలో వ్యాధుల నివారణతోనే స్థిరమైన పరిష్కారం లభిస్తుందని సిఎం స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటనతో రేపల్లె నియోజక వర్గంలోని ప్రజలు 100 పడకల ఆస్పత్రి అందుబాటులోకి వచ్చేస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వపరంగా ఆరోగ్యం విషయంలో వైద్య విధానం ప్రధాన భూమిక పోషిస్తున్న తరుణంలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలనేది ప్రజల చిరకాలవాంఛ.

**కలుషిత ఆహారంతో అనారోగ్యం..**

అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు సరైన వైద్య చికిత్సను రోగులు కోరుకుంటున్నారు.ఆర్థికంగా ఉన్నవారికి లేనివారికి ఆరోగ్యమే మహాభాగ్యం అనే వాస్తవం గుర్తుకు వస్తోంది.ప్రపంచంలో విలువైనవి బంగారం,వెండి ఆభరణాలు కావని కేవలం ఆరోగ్యం మాత్రమే అత్యంత విలువైనదనే జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయం సత్యమని అందరూ అంగీకరించాల్సిందే.సంపాదనపైనే ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తూ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యధోరణి అవలంభించటంతో వ్యాధులు తాండవం చేస్తున్నాయి.తినే ఆహారం కలుషితం.చాలా మంది ఫాస్ట్‌ఫుడ్‌ను తెప్పించుకుని ఆకలితీరిందిలే అనే భావనకు అలవాటుపడుతున్నారు.ఆ ఆహారం ఆరోగ్యప్రమాణాలకు అనువుగా ఉందా లేదా అనే విషయాన్ని గమనించలేకపోతున్నారు.మితిమీరిన ఫుడ్ కలర్స్ ఆహారంతో భోజన ప్రియులను వ్యాపారులు ఆకర్షిస్తుంటే ఎటువంటి కల్తీ జరగటంలేదని నిర్ధారించాల్సిన ప్రజారోగ్య శాఖ అధికారుల విధులు మొక్కుబడిగానే సాగుతున్నాయనే విమర్శలు ప్రజల నుంచే వస్తున్నాయి. ఫుడ్ పాయిజన్ అయిందనే కేసులు పెరుగుతున్నాయంటే ఫాస్ట్ ఫుడ్స్ సెంటర్ల పాత్ర ఏ విధంగా ఉందో తేటతెల్లమవుతోంది. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న వ్యాపారులపై ఏ స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారో సంబంధిత అధికారులకే ఎరుక.రేపల్లె ప్రాంతంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ పెరిగిపోతున్నాయి. వీరికి అనుమతులిచ్చేటప్పుడు అధికారులు ఎటువంటి నిబంధనలు పాటిస్తున్నారో వారికే తెలియాలి.ప్రజలు మాత్రం అనారోగ్యానికి గురవుతున్నారు.

**చాలీచాలని 30 పడకల వైద్యశాల..**

రేపల్లె పట్టణంలోని 30 పడకల ప్రభుత్వ వైద్యశాల సేవలు అందరికీ అందటంలేదు. రోజుకు 300 మందికి మాత్రమే వైద్య సేవలు అందుతునాన్నయి.డెంగ్యూ,విషజ్వరాలు,వాంతులు,విరోచనాలు వంటి వ్యాధులకు చికిత్స,హైడ్రోసెల్,ఫైల్స్,గర్భసంచి శస్త్ర చికిత్సలకు వైద్యం లభిస్తుంది.నెలలో 40 మంది గర్భిణీల ప్రసవానికి వైద్య చికిత్స అందుతోంది.గుండె సంబంధిత వ్యాధి నివారణకు అందించే రూ.50 వేల విలువైన వ్యాక్సిన్ అందుబాటులో ఉంది.గుంటూరు ప్రభుత్వ వైద్యశాల వైద్యనిపుణుల సలహా సూచనలను పరిగణలోకి తీసుకుని ఈ వ్యాక్సిన్ వినియోగిస్తున్నారు.అత్యవసర కేసులకు వైద్యం చేస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ ప్రతి 3 నెలలకు రోగుల మందులకు కేటాయించే బడ్జెట్ పూర్తిగా సరిపోవటంలేదు.రోగుల అవసరాన్ని బట్టి ప్రత్యామ్నాయంగా మందులను తెప్పించుకోవాల్సి వస్తున్నదని వైద్యశాల అధికారులే అంగీకరిస్తున్నారు.కుక్కకాటు,పాముకాటు నివారణకు సంబంధించి వ్యాక్సిన్ అందుబాటులోనే ఉంది.అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందుబాటులో ఉంటే ప్రైవేటు కార్పొరేట్ వైద్యశాలలకు వెళ్ళే వ్యయప్రయాసలు తప్పుతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**100 పడకల వైద్యశాల ఏర్పాటు చేయాలి..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు గోదావరి జిల్లా కత్తిపూడి నుండి ప్రకాశం జిల్లాలోని ఒంగోలు వరకు ఏర్పాటు చేసిన 216 జాతీయ రహదారికి కూతవేటు దూరంలోని రేపల్లె పట్టణంలో ప్రభుత్వ పరంగా ఆధునిక వైద్య సేవలను అందించే మెరుగైన అరోగ్య సంరక్షణను ప్రజలు కోరుకుంటున్నారు.రేపల్లె నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ 30 పడకల వైద్యశాల స్థాయిని 100 పడకల స్థాయికి పెరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇలా జరిగితేనే ఐసియు,సిసియు వంటి అత్యవసర సేవలు,శిశువులు,కౌమారదశలో ఉన్నవారి ఆరోగ్యసంరక్షణ వైద్యం(పీడియాట్రిక్స్),కంటికి కనిపించని శరీరం లోపలి అవయవాల చిత్రాలను రూపొందించటానికి వినియోగించే సాంకేతిక పరిజ్ఞానం(డయాగ్నస్టిక్ ఇమేజింగ్)లో భాగంగా రోగ నిర్ధారణ చికిత్స కోసం శరీర అంతర్భాగాలను చూడటానికి ఎక్స్‌రేలు,అల్ట్రాసౌండ్,సిటి స్కాన్,ఎంఆర్ఐ పద్ధతులు,కణజాల నమూనాలు,రక్త పరీక్షలు,శరీర ద్రవాల విశ్లేషణ వంటి ప్రయోగశాల పరీక్షలు నిర్వహించటం.చికిత్సకు మార్గనిర్దేశం చేయటం,రోగి సంరక్షణలో కీలకపాత్ర పోషించటం(పాథాలజీ),జనరల్ మెడిసిన్ వంటి ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి.మెదడు,నాడీ వ్యవస్థ,కిడ్నీ,పక్షవాతం తదితర వ్యాధులకు సంబంధించిన వైద్యం అందుబాటులోకి తేవాలని తీరప్రాంత ప్రజలు కోరుతున్నారు.జాతీయ రహదారికి సమీపంలో ఉండే వైద్యశాల కారణంగా రహదారి ప్రమాద బాధితులకు సకాలంలో వైద్యసేవలు అందుతాయి.30 పడకల వైద్యశాలలోనే 48 మంది వైద్య సిబ్బంది పనిచేస్తున్నారు.100 పడకల వైద్యశాలగా రూపాంతరం చెందితే వైద్య సిబ్బంది సంఖ్య పెరుగుతుంది. ఉద్యోగవకాశాలు పెరుగుతాయి. రేపల్లె తీరప్రాంత ప్రజల ఆరోగ్యప్రమాణాలు మెరుగుపడతాయి.ఆధునిక వైద్యసేవలను ప్రజలు ఆశిస్తున్నందున ప్రభుత్వ పాలకులు, అధికారులు స్పందించాల్సి వుంది.

## సత్యసాయి శతజయంతి పూజలు

రేపల్లె, నవంబరు 23,ప్రభాతవార్త:సత్యం,ధర్మం,ప్రేమ,శాంతి,సేవా కార్యక్రమాలతోనే విశ్వమానవ శ్రేయస్సు సాధ్యమని పుటపర్తి శ్రీ సత్యసాయిబాబా నిరూపించారని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్





శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు టిడిపి సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు. ఆదివారం రేపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా ఉన్న దేవాలయంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సత్యసాయిబాబాకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.భక్తి శ్రద్ధలతో భక్తులు భజనలు నిర్వహించారు.ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రజలను భక్తిమార్గంలో ముందుకు తీసుకువెళ్ళిన ఘనత భగవాన్ సత్యసాయిబాబాకే దక్కుతుందన్నారు. బాబా అనుగ్రహం అందరిపైనా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సాంబ శివరావు,రేపల్లె మండల రెవెన్యూ అధికారి మోర్ల శ్రీనివాసరావు,బి.సి సెల్ అధ్యక్షుడు పంతాని సాయికుమార్,మేకా రామకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## 26న రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ

రేపల్లె,నవంబరు 23,ప్రభాతవార్త:పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఈ నెల 26వ తేదీ సాయంత్రం 4 గంటలకు రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ జరుగుతుందని కమిటీ ఛైర్మన్ అందె శ్యామ్ ఆదివారం తెలిపారు.విభిన్న జాతులు,కులాలు,మతాలు కలిగిన భారత దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని ఎన్నో వ్యయప్రయాసలకోర్చి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగం 1949 సంవత్సరం నవంబరు 26వ తేదీ ఆమోదం పొందిందని ఆయన పేర్కొన్నారు.రేపల్లెలో నిర్వహించే సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

రేపల్లె,నవంబరు 23,ప్రభాతవార్త:మండలంలోని బేతపూడి పంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆదివారం రేపల్లె ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్లు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ సంచులు వినియోగించరాదని ఎన్నో అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదాన్ని ముందుగానే ప్రజలు గుర్తించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఎం.దాసు సూచించారు.దత్తత గ్రామమైన బేతపూడిలో రేపల్లె జాతీయ సేవా పథకం వాలంటీర్లు నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం రెండో రోజుకు చేరింది.



# బయోడీజిల్ బంకులో ఘోర అగ్నిప్రమాదం

## మంటల్లో ఒకరు సజీవ దహనం, ఒకరికి తీవ్రగాయాలు

మాచర్ల, నవంబరు 23 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా రెంటచింతల మండలం పాలువాయి జంక్షన్ సమీపంలో ఉన్న బయో డీజిల్ బంకులో లారీ నుంచి డీజిల్ అన్‌లోడ్ చేసే సమయంలో మోటారు





వేయడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడి వ్యాపించాయి. దీంతో అక్కడ పనిచేస్తున్న ఓ వ్యక్తి మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. మరొకరికి తీవ్రగాయాలు కావడంతో 108 అంబులెన్సులో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న మాచర్ల అగ్ని మాపక సిబ్బంది హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



విజయపురిసౌత్, నవంబరు 23 ప్రభాతవార్త: విజయపురిసౌత్ పోలీసు స్టేషన్ పరిధిలో కృష్ణానదిపై గల కొత్త వంతెన దిగువన సుమారు 100 మీటర్ల దూరంలో ఆంధ్రా వైపు ఒడ్డున గుర్తు తెలియని మృతదేజం పడి ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. చనిపోయిన వ్యక్తి 45-50 సంవత్సరాల వయసు కలిగి, పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో, గుర్తుపట్టలేని స్థితిలో ఉంది. తెల్లనిచొక్కా, బనియన్, ఖాకీరంగు ప్యాంటు, నల్లని బెల్టు ధరించి ఉన్నాడు. కుడి చేతికి వెంకటేశ్వరస్వామి వెండి ఉంగరం ఉంది. శవం ఆచూకీ తెలిసిన వారు నాగార్జునసాగర్ ఎస్సై 9440900884, పోలీసు స్టేషన్ 08642 278219, రూరల్ సీఐ 9440796229 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని పోలీసులు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన పిన్నెల్లి

విజయపురిసౌత్, నవంబరు 23 ప్రభాతవార్త: మాచర్ల మండలం కొప్పునూరు గ్రామానికి చెందిన బొమ్ము శ్రీనివాస్ కుమార్తె ఝూన్సీ రాణి పుష్పాలంకరణ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు

విజయపురిసౌత్, నవంబరు 23 ప్రభాతవార్త: శ్రీసత్యసాయిబాబా శత జయంతి వేడుకలు విజయపురిసౌత్‌లోని సాయిబాబా మందిరంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం సుమారు వెయ్యి మందికి అన్నదానం చేశారు. సాయంత్రం సాయిబాబా ఆలయ కమిటీ సిబ్బంది భక్తులు కలిసి ఆయన జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఉదయం నుంచి బాబా భక్తులు భారీ సంఖ్యలో ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పల్నాటి ఉత్సవాల్లో కీలక ఘట్టం లంకన్న ఒరుగు

### లంకన్నకు ప్రాణప్రతిష్ట చేసిన పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ

కారంపూడి, నవంబరు 23 ప్రభాతవార్త: పల్నాటి ఉత్సవాల్లో చివరి రోజు కల్లిపాడు కార్యక్రమంలో లంకన్న ఒరుగు కార్యక్రమం జరిగింది. వీరుల దేవాలయం ప్రాంగణంలో లంకన్న కార్యక్రమం ఎంతో రసవత్తరంగా జరిగింది. కల్లిపాడు రోజు ఉదయాన్నే పూజారులు, ఆచారులు లంకన్నను ప్రాణం లేని వ్యక్తిగా ఒకరిని తయారు చేసి ఆలయ ప్రాంగణంలోని లంకన్న ఒరుగు స్థలంలో ఒకచోట పడుకోపెట్టి విద్యావంతులు, ఆచారవంతులు లంకన్న ఒరుగు కథ చెప్పారు. ముందుగా గ్రామోత్సవం నిర్వహించి అంకాళమ్మ తల్లి, చెన్నకేశవస్వామి దేవాలయంలో కొణతములకు పూజలు నిర్వహించారు. పీఠాధిపతి పిడుగు తరుణ్‌చెన్నకేశవ ఇంటి వద్దకు వెళ్లి పీఠాధిపతిని వెంట తీసుకుని లంకన్న ఒరుగు వద్దకు వెళ్లి పీఠాధిపతి వచ్చి లంకన్నకు తీర్థం ఇచ్చి ప్రాణప్రతిష్ట చేశారు. ఆ సమయంలో గోవిందా గోవిందా, జై చెన్నకేశవ నినాదాలతో వీరుల దేవాలయం మారుమోగింది. మరోవైపు ఆచారవంతులు కత్తిసాము చేపట్టి శంకుతీర్థ మండపంలో ఉన్న పీఠాధిపతి వద్దకు వచ్చి తీర్థం తీసుకొని వెళ్లారు. దీంతో లంకన్న ఒరుగు కార్యక్రమం ముగుస్తుంది. ఈ లంకన్న ఒరుగు కార్యక్రమంలో ఇప్పటికీ లంకన్న వంశీకులు పాల్గొంటారు.



## పల్నాటి వీరుల తిరునాళ్ల సందర్భంగా అన్నదానం

కారంపూడి, నవంబరు 23 ప్రభాతవార్త: వీరుల తిరునాళ్ల సందర్భంగా శ్రీవాసవీ సేవా అన్న ప్రసాద కమిటీ ఆధ్వర్యంలో సుమారు 4000 మందికి పైగా అన్నదానం చేసినట్లు ఫౌండర్ భవిరిశెట్టి రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో అన్నదానం





చేసినట్లు చెప్పారు. పల్నాటి వీరుల తిరునాళ్లకు వచ్చిన వీరాచార వంతులు, భక్తులకు, వచ్చిన ప్రజలకు అన్నదానం చేసినట్లు చెప్పారు. నారాయణ సేవా కార్యక్రమంలో వాసవీ దేవస్థాన అధ్యక్షులు మధు హనుమంతరావు, కమిటీ పాలకవర్గం, నాగేశ్వరస్వామి దేవస్థాన ఛైర్మన్ యక్కల శ్రీనివాసరావు, మండల సంఘం అధ్యక్షులు ఎస్పీఆర్ కృష్ణ, కమిటీ సభ్యులు, యువజన సంఘం అధ్యక్షులు సముద్రాల సాయి, కమిటీ సభ్యులు, వాసవీ జాగృతి అధ్యక్షులు కరలపాటి నారాయణ, వాసవీ మహిళా సంఘం అధ్యక్షురాలు గుండా మల్లేశ్వరి, కమిటీ సభ్యులు, వ్యాపార వర్గాలు, ఏపీ గ్రామీణ బ్యాంకు మేనేజరు, సిబ్బంది, కారంపూడి మండల పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబరు 14న ఏపి 4వ చిత్రకళా సంత

విజయవాడ నవంబర్ 23 ప్రభాతవార్త : ప్రపంచ తెలుగు చిత్రకారుల సమాఖ్య ఆద్వర్యంలో డిసెంబరు 14న ఏపి 4వ చిత్రకళా సంత నిర్వహించబడుతుందని సమాఖ్య అధ్యక్షుడు ఎస్ఎంపిరాన్ తెలిపారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ తెలుగు చిత్రకారుల సమాఖ్య 2012లో స్థాపించబడి అంచలంచెలుగా ఎన్నో చిత్రకాళ ప్రదర్శనలు, ఆర్ట్ క్యాంపులు, సెమినార్స్, చారిటీ కార్యక్రమాలు నిర్వర్తిస్తూ 2015 నుండి మేము కళాదర్శిని వేదికగా ఎ.పి.చిత్రకళా సంత పేరుతో జాతీయ మెగా ఆర్ట్ ఫెస్టివెల్ నిర్వహిస్తూన్నామని, ఇప్పటికి మూడు చిత్రకళా సంత కార్యక్రమాలు విజయవంతముగా నిర్విహించటం జరిగినదని సగర్వముగా తెలియచేస్తున్నామన్నారు.ఈ 4వ చిత్రకళా సంతకు దూరదర్శిని మరియు టి.టి.డి కళ్యాణ మండపం రోడ్డు, విజయవాడ వేధిక కానుంది. ఆంధ్రప్రదేశ్



కల్చర్ మరియు క్రియేటివిటి కమీషన్ మరియు విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ వారి కొలాబరేషన్తో జరుగుతుంది.

**చిత్రకళా సంత ప్రధాన ధ్యేయము:** 1) చిత్రకళా సంతలో దేశవ్యాప్తముగా అనేక మంది చిత్రాకారులు వారికి కేటాయించిన స్టాల్స్లో పెయింటింగ్స్ ప్రదర్శనకు ఉంచుతారు. ఆంధ్రా మరియు ప్రాంతీయ చిత్రకారులకు బయట రాష్ట్రాల కళాకారులతో సంబంధాలు మెరుగు పడి వారి వర్క్ స్టైల్ విధానాలు అభివృద్ధి చెందుతాయి.

2) సామాన్య ప్రజలకు తక్కువ ధరలకే విలువైన పెయింటింగ్స్ కొనుక్కునే సదవకాశం దొరుకుతుంది. ప్రతి సామాన్యుడి ఇంటికి ఒక్కొక్క పెయింటింగ్ను చేర్చాలనేది ప్రధాన ధ్యేయము.

3) విజయవాడ మరియు అమరావతి ప్రాంతమును ఆర్టు సెంటర్గా మార్చాలని కృషిచేస్తున్నాము. దేశవ్యాప్తముగా కళాకారులు ప్రదర్శనకు వస్తున్నందున విజయవాడ కళా సెంటర్గా మారుతుంది.

4) ప్రజలకు కళాకారులకు మధ్య అవగాహన పెంచి సంస్కృతి సంప్రదాయ బద్దమైన కళాకృతులను భావి తరాలకు అందించాలని కృషిచేస్తున్నాము. బొమ్మలు వేయించే వారు ఉంటే మన ప్రాంతీయ కళాకారులు ఆర్ధికంగా స్థిర పడతారు.

5) బాల చిత్రకారులకు ఇటువంటి కళావేదికలు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి.

అని వివరాలు విలేకరులకు వివరించారు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు గోళ్ళ నారాయణరావు సెక్రటరీ, జి.ఆర్.కె పోలవరపు సాంస్కృతిక సమితి, విజయవాడ.ప్రపంచ తెలుగు చిత్రకారుల సమాఖ్య సభ్యులు అధ్యక్షులు: ప్రొఫెసర్ యస్.యం. పీరాన్ హైదరాబాద్.ఉపాధ్యక్షులు: యస్. విజయకుమార్ గుంటూరు, టి.వెంకటరావువిజయవాడ, అలహరి రామువిజయవాడ,డా॥ గోనే లింగరాజు హైదరాబాద్,ప్రధాన కార్యదర్శి బాలయోగి, కె ధర్మాజిగూడెం,సహ కార్యదర్శులు:జి.మురళీ కృష్ణవిజయవాడ, కె. శ్రీనువాసరావు, విశాఖపట్టణం,యస్.కె ఇస్మాయెల్ గుంటూరు,రెడాన్ యస్.కె విజయవాడ ఎగ్జిక్యూటివ్ సభ్యులు: డి.వెంకటరెడ్డి ధర్మాజిగూడెం,హిమకిరణ్ హైదరాబాద్,వేణుమాధవ్ విజయరాయ్, సర్వేశ్వరరావు చింతలపూడి వర్షా హైదరాబాద్. రావూరి దుర్గాంజలి సకినేటిపల్ల తదితరులు పాల్గొని వివరాలతో కూడిన పోస్టర్ను ఆవిష్కరించారు.

## నివాసాల నడుమ మురుగు నీటి తటాకాలు


తిరువూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :తిరువూరు నగర పంచాయతీ 9వ వార్డ్‌లో నివాసాల నడుమ ఖాళీ స్థలాల్లో నిలుస్తున్న నీరు దుర్గంధం వెదజల్లుతోంది.వార్డులో దోమల బాధతో ప్రజలు



అల్లాడుతున్నారు.ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి నీటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు కోరిన నగర పంచాయతీ అధికారులు స్పందించట్లేదని వార్డ్ ప్రజానీకం ఆవేదన వెలిబుచ్చుతోంది.

## రచ్చబండలో కోటి సంతకాల సేకరణ

తిరువూరు, నవంబర్ 23, ప్రభాతవార్త : తిరువూరు మున్సిపాలిటీ పరిధిలో 4వ వార్డు పరిధిలో



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ ప్రజా ఉద్యమం కార్యక్రమంలో పాల్గొన్న 4వ వార్డు కన్వీనర్ కంటె చెన్నారావు, పార్టీ నాయకులు పాలెం గోపాలరావు, గుదేదల పుల్లారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమేజాన్ పే నుండి ట్రావెల్ డీల్స్

విజయవాడ నవంబర్ 23 ప్రభాతవార్త : నవంబర్ 18 నుండి డిసెంబర్ 9 వరకు అమేజాన్ పే తమ ఫ్లాగ్ షిప్ ఇంపాజిబుల్ ట్రావెల్ డీల్స్ 2025 పండగను ప్రకటించింది, గణనీయమైన ఆదాలతో విమానాలపై 20శాతం వరకు తగ్గింపును, హోటల్ బుక్కింగ్స్‌పై 60శాతం వరకు తగ్గింపును కస్టమర్లకు అందిస్తోంది. ఈ ట్రావెల్ డీల్స్‌లో ప్రసిద్ధి చెందిన ఢిల్లీ-లండన్, చెన్నై -సింగపూర్, ముంబయి-దుబాయ్‌లకు పరిమిత సమయంలో అతి తక్కువ ధరల ఆఫర్ల ప్రయోజనం కస్టమర్లు పొందవచ్చు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 23,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఈ సోమవారం కూడా మున్సిలప్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో కూడ నిర్వహిస్తున్నట్లు ఇంఛార్జి కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గర లోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయాలతో పాటు ప్రధాన కార్యాలయంలో కూడ అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలి : డిజిపి హరీష్‌కుమార్ తుప్తా

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 23,ప్రభాతవార్త: డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన భాధ్యత ఉందని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో ప్రజలు కూడ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈగల్ విభాగాధిపతి ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆకే రవికృష్ణఅధ్వర్యంలో ఫిట్ ఇండియా-సండే ఆన్ సైకిల్ ర్యాలీ'లో భాగంగా డ్రగ్స్ వద్దు బ్రో-సైకిలు తొక్కు బ్రో అనే నినాదంతో అనే నినాదంతో అజిత్‌సింగ్‌నగర్ పోలీస్టేషన్ పరిధిలో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిజీపి హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే ఈగల్ సంస్థ స్థాపించబడిందన్నారు. కాని రాష్ట్రంలో గంజాయి సాగు నియంత్రణ లోకి వచ్చిందని కానీ, వినియోగం ఇంకా కొనసాగుతోందన్నారు. 'డ్రగ్స్ వినియోగం ఆపేందుకు సమాజం కూడా ముందుకు రావాలని కోరారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాడాల్సిన భాధ్యత ఉందని,డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన భాధ్యత ఉందన్నారు.డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో ప్రజలు కూడ భాగస్వాములు కావాలన్నారు. డ్రగ్స్ వల్ల జాతీయ సంపదకు నష్టం,యువత భవిష్యత్తు దెబ్బతింటుందని,డ్రగ్స్ బారినపడి యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం డ్రగ్స్‌పై యుద్దబేరి మోగించిందని,డ్రగ్స్ ఉత్పత్తిని పూర్తిగా కట్టడిచేసేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు.డ్రగ్స్ అంతం కోసం ప్రతి ఒక్కరూ భాధ్యతగా ఉంటూ డ్రగ్స్ నిర్మూలన క్రమంలో పోలీసు శాఖతో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. డ్రగ్స్ వలన కలిగే అనర్ధాలను చాటుతూ ప్రజా చైతన్యం కోసం వివిధ కార్యక్రమాల ద్వారా ప్రచారం చేస్తున్నామన్నారు.

# కారంపూడి పల్నాడు ఉత్సవాల్లో అపశృతి

### ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

కారంపూడి, నవంబరు 23 ప్రభాతవార్త: కారంపూడి పల్నాటి వీరుల ఉత్సవాల చివరిరోజు అయిన కల్లిపాడు రోజు అపశృతి చోటుచేసుకుంది. దైవాలు కడిగేందుకు ఆచారవంతులు నాగులేరులో దిగడంతో అదే సమయంలో విద్యుత్తు వైరు తగిలి నాగులేరు పడటంతో ఇద్దరు ఆచారవంతులు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. గమనించిన స్థానికలు హుటాహుటీన వారిని స్థానిక ప్రైవేటు వైద్యశాలకు తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చిలుకలూరిపేటకు చెందిన పల్లపు జాలనరసింహం (45) మృతి చెందారు. మరొకరు ప్రకాశం జిల్లా పుల్లలచెరువుకు చెందిన ఆచారవంతుడు అంకారావుగా గుర్తించారు. అంకారావు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గుంటూరుకు తరలించారు. పల్నాటి ఉత్సవవాల్లో ఒక్కసారిగా ఇలాంటి ఘటన చోటు చేసుకోవడంతో ఆచారవంతులు, పల్నాడు పీఠం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## వైసీపీ మండల, గ్రామకమిటీ పరిశీలకుల నియామకం

కారంపూడి, నవంబరు 23 ప్రభాతవార్త: వైసీపీ కారంపూడి మండల గ్రామ పరిశీలకులుగా సీనియర్ వైసీపీ నాయకులను నియమించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రెండు గ్రామాలకు ఒక పరిశీలకుని చొప్పున నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం తెలిపారు. పేటసన్నెగండ్ల, వేపకంపల్లి గ్రామాలకు జడ్పీటీసీ షఫీ, ఇనుపరాజుపల్లి, భట్టువారిపల్లి గ్రామ పరిశీలకులుగా కారంపూడి పట్టణ అధ్యక్షులు బొమ్మిన అల్లయ్య, ఒప్పిచర్ల, నరమాలపాడు గ్రామాలకు మండల యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, గాదెవారిపల్లి, చినగార్లపాడు గ్రామాలకు నియోజకవర్గ మేధావుల సంఘం అధ్యక్షులు జడ్డా కోటిరెడ్డి, కాచవరం, చినకొదమగుండ్ల గ్రామాలకు నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు అన్నపరెడ్డి పుల్లారెడ్డి, కారంపూడి, పెదకొదమగుండ్ల గ్రామాలకు పరిశీలకులుగా రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి కొమ్మిరెడ్డి నల్లగురవారెడ్డి, మిరియాల, లక్ష్మీపురం గ్రామాలకు జిల్లా యువజన విభాగం నాయకులు బైరెడ్డి బసివిరెడ్డిని నియమించారు. ఈ నియామకాలు పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నియమించారని మండల పార్టీ అధ్యక్షులు తెలిపారు.

## 25న హజరత్ అతావుల్లాబాబా 89వ జన్మదినోత్సవ వేడుకలు

ఎ కొండూరు, నవంబర్ 23, ప్రభాతవార్త : సూఫీ శిరోమణి బాబా హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ ఔలియా అల్లా వారి 89వ జన్మదినోత్సవ వేడుకలు ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో ఈ నెల 25న మంగళవారం బాబె ఎ బాగ్దాద్ సూఫీ మహాపీఠం ఎ కొండూరు మండలం చీమలపాడు అతావుల్లా బాబా దర్బార్ అండ్ దర్గాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు బాబా అతా వారి ఆధ్యాత్మిక వారసుడు బాబె ఎ బాగ్దాద్ ద్వితీయ మహా పీఠాదిపతి సూఫీ మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ తాజ్ ఖాదరీ బాబా ఆదివారం మీడియాకు తలెఇపారు. ఈ దర్బార్ అండ్ దర్గాలో కులమతాల కతీతంగా పెద్ద ఎత్తున పాల్గొనే బాబా వారి భక్తులకు ద్వితీయ పీఠాధిపతి ఖాజా బాబా వారి దివ్య హస్తాల నుండి అమృత సమానమైన అన్నప్రసాదం పుచ్చుకున్నత పుణ్యఫలంగా విచ్చేసి భక్తులు తరిస్తారని అతావుల్లా బాబా ఆధ్యాత్మిక వారసుడు రెండో పీఠాదిపతి ఖాజా బాబా తెలిపారు. అతావుల్లా బాబా వారి అనుయాయులందరూ ఆత్మీయ ఆహ్వానంగా భావించి తరలివచ్చి బాబా వారి కృపా కటాక్షాలు పొందాలని ఖాజా బాబా కోరారు. కార్యక్రమంలో జాఫర్ షరీఫ్ తాజ్ ఖాదర్‌బాబు తనయ బొగ్దాది పాల్గొన్నారు.



## సత్యసాయిబాబా మానవతా విలువలు ఆదర్శం.. సూఫీ సేవాసదన్ చైర్మన్ ఎస్ఎం ఫైజాన్

ఎ కొండూరు, నవంబర్ 23, ప్రభాతవార్త : సూఫీ సేవాసదన్ కార్యాలయంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవ కార్యక్రమాన్ని సూఫీ సేవా సదన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ ఫైజాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైజాన్ మాట్లాడుతూ సత్యసాయిబాబా మానవతా విలువలు వారి బోధనలని వారి



సేవాభావం భావితరాలకు స్పూర్తిగా నిలవాలని బాబా వారి మానవతా విలువలు సేవాభావం మనందరికి ఆదర్శం కావాలని బాబా బోధించిన బోధనలు ప్రేమ సత్యమార్గం మానవత్వం సేవాభావం ఉదార స్వభావంతో నడుచుకుంటూ ఆధ్యాత్మికంతో నడుచుకుంటూ ఆధ్యాత్మికంతో పాటు ప్రేమ సత్యం ధర్మం శాంతి అహింసా అనే మానవతా విలువల ద్వారా బాబా వారికి నిజమైన నివాలులర్పించినట్లని ఫైజాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ల దామోదర్ గుప్తా, ఎండి రహెమాన్, ఎస్ఎం యజ్దాని, ఎండి సల్మాన్ తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి బాబా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వృద్ధాశ్రమంలో పళ్ళు ఆహారము పంపిణీ చేశారు.

## రాడ్డు చెన్నారావు సేవాభావం ప్రశంసనీయం

### - మృతుడు విద్యాశాఖ సిఆర్‌పి నాగపండు కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం

ఎ కొండూరు, నవంబర్ 23, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామానికి చెందిన ఎంపిపి కాలసాని నాగలక్ష్మి భర్త జిల్లా వైసిపి బిసి సెల్ ఉపాధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్డు) కులమతాలకతీతంగా పార్టీల కతీతంగా పేద కుటుంబాలకుల ఏ బాధ వచ్చినా నేనున్నాననే ఒక భరోసా కల్పిస్తూ తనవంతు సాయం అందిస్తూ పేద బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూతనందిస్తున్న గొప్ప మానవతా వాది రాడ్డు చెన్నారావు అని



మండల ప్రాంత ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాల ప్రజలు ప్రశంసిస్తున్నారు. వైఎస్ జగనన్న పార్టీ ఆవిర్భావం నుండి మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పేద ప్రజల ఈతిబాధల్లో పాలు పంచుకుంటూ గత 10 సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మానవతా విలువలకు సేవాభావానికి స్నేహానికి అద్ద పండుతున్న రాడ్డు చెన్నారావు విశేష సేవలు ప్రతి ఒక్కరిలో స్పూర్తిని రగిలించాలని రాడ్డు అన్నా అని పిలవగానే చిరునవ్వులు చిందిస్తూ ఆప్యాయంగా పలకరించి పేద ప్రజల గుండెల్లో ఉన్న నిరాశ, నిస్పృహలను తొలగించి వారితో చిరునవ్వులు ఆనందభాష్పాలు జాలువిరుస్తుండడం రాడ్డు గొప్ప మానవతా వాదిగా ఇటీవల గుండెపోటుతో అకాల మృతి చెందిన జి.నాగపండు విద్యాశాఖతో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్‌లో నిస్వార్థంగా 15ఏళ్లు సిఆర్‌పిగా సేవలందిస్తున్న నాగపండు గిరిజన పేద కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం నాగపండు కుటుంబానికి అందించి తన ఉదార స్వభావం సేవాభావాన్ని చాటుకోవడం పట్ల రేపూడి తండా గ్రామ గిరిజన సుగాలీలు మండల ప్రాంత ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గందం వెంకన్న చౌదని (వెంకన్నబాబు) చిన్నబాబు వైసిపి శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

## అమేజాన్ మెటా రేబాన్ వేరబుల్ ఆఫరింగ్

విజయవాడ నవంబర్ 23 ప్రభాతవార్త :

"అమెజాన్.ఇన్"పై నవంబర్ 21న మెటా రేబాన్ స్మర్ట్ గ్లాస్‌లు ప్రారంభమయ్యాయి. అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న వేరబుల్ శ్రేణుల్లో ఇది ప్రీమియం వేరబుల్ శ్రేణిగా అమెజాన్ గ్రేట్ ఇండియా ఫెస్టివల్ 2025లో సుమారు 40 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఏఐ సామర్థ్యాలను రోజు వారి క్షణాల్లోకి తీసుకువచ్చే డివైజ్‌లని అమెజాన్ ఇండియా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ డైరెక్టర్ జేబాఖాన్ అన్నారు.

24-11Pg5 9_24-11Pg5.qxd 23/Nov/25 10:26 PM Page 1



# మళ్లీ ప్రచారరథం ఎక్కిన విజయ్

## కరూర్ దుర్ఘటన తర్వాత ప్రజల్లోకి వచ్చిన టివికె అధినేత

## కాంచీపురం జిల్లాలోని పార్టీ కేడర్‌తో సమావేశం



**చెన్నై,నవంబరు 23:** తమిళనాడులో తన రాజకీయ ప్రచారాన్ని ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టివికె) అధినేత విజయ్ పునః ప్రారంభించారు. ఇందులో భాగంగా కాంచీపురం జిల్లాలోని మూడు తాలూకాలకు చెందిన ఎంపిక చేసిన పార్టీ క్యాడర్‌తో ఆయన రహస్యంగా సమావేశమయ్యారు. కరూర్ తొక్కిసలాట ఘటన తర్వాత దాదాపు మూడు నెలల పాటు నిలిచిపోయిన ప్రచార కార్యక్రమాలను తిరిగి ప్రారంభించడంపై ఈ సమావేశంలో చర్చించారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, చేపట్టబోయే కార్యక్రమాలపై విజయ్ తన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా కరూర్‌లో జరిగినటువంటి తొక్కిసలాట వంటి దురదృష్టకర ఘటనలు మళ్లీ జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన కార్యకర్తలకు కీలక సూచనలు చేశారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేసినట్లు తెలిసింది. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని స్థాపించిన విజయ్, కరూర్‌లో నిర్వహించిన తొలి బహిరంగ సభలోనే తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆ సభలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించడంతో విజయ్ తన ప్రచారాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ క్రమంలో డిసెంబర్ 4న సేలంలో ర్యాలీ నిర్వహించేందుకు టివికే పార్టీ పోలీసుల అనుమతి కోరగా, వారు తిరస్కరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయ్ తన తదుపరి అడుగులను ఆచితూచి వేస్తున్నారు. డిఎంకేపై విమర్శలు గుప్పించారు. డిఎంకేది దోపిడీ భావజాలమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ వారసత్వ రాజకీయాలకు, ర్యాడికల్స్‌కు నిలయమని విమర్శించారు.

సమానత్వం కోసం తన పాలసీలను ఆయన వివరించారు. పేద, పెద్ద అనే తేడా చూపకుండా అందరినీ సమానంగా చూడాలనేదే తన పార్టీ పాలసీ అని చెప్పారు. కరూర్ తొక్కిసలాట అనుభవం నేపథ్యంలో ఈ సమావేశానికి తగిన జాగ్రత్త చర్యలు తీసు కున్నారు. సదస్సు కోసం ఓ ప్రైవేటు కాలేజీ ప్రాంగణాన్ని ఎంచుకొన్నారు.

దాదాపు 1500 మందికి క్యూఆర్‌కోడ్ పాస్‌లు ఇచ్చి.. వారిని మాత్రమే అనుమతించారు. సభకు వచ్చే వారి కోసం ఆహారం, నీరు, ఇతర ఏర్పాట్లు చేశారు. అనుమతులు లేనివారు రాకుండా ప్రాంగణం చుట్టూ షీట్లు అమర్చారు. కాగా నిర్వహించిన కార్యకర్తలు ముఖ్యనాయకుల సమావేశంలో డిఎంకేపై విమర్శలు గుప్పించారు. డిఎంకేది దోపిడీ భావజాలమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఆ పార్టీ వారసత్వ రాజకీయాలకు, ర్యాడికల్స్‌కు నిలయమని విమర్శించారు. సమానత్వం కోసం తన పాలసీలను ఆయన వివరించారు. పేద, పెద్ద అనే తేడాచూపకుండా అందరినీ సమానంగా చూడాలనేదే తనపార్టీ పాలసీ అని చెప్పారు. కరూర్ తొక్కిసలాట అనుభవం నేపథ్యంలో ఈ సమావేశానికి తగిన జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. సదస్సు కోసం ఓ ప్రైవేటు కాలేజీ ప్రాంగణాన్ని ఎంచుకొన్నారు.

## హైకమాండ్ ఆదేశాలకు కట్టుబడి ఉంటా

### - కర్ణాటక సిఎం



**బెంగళూరు, నవంబరు 23:** కర్ణాటక రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు తీవ్రమైన నేపథ్యంలో సిఎం సిద్ధ రామయ్య కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో బెంగళూరులో సమావేశమయ్యారు. ఈ భేటీ తర్వాత సిద్ధరామయ్యమాట్లాడుతూ పార్టీ సంస్థాగత అంశాలు, స్థానిక సంస్థల ఎన్నికలపైనే చర్చించామని, నాయకత్వ మార్పు ప్రస్తావన రాలేదని స్పష్టం చేశారు. సిఎం మార్పు అనేది కేవలం మీడియా సృష్టేనని ఆయన కొట్టిపారేశారు. అయితే, అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలు ఎక్కడికైనా వెళ్లొచ్చు. కానీ చివరికి అధిష్టానం ఏదిచెబితే అది మేమంతా అంగీకరించాలి. అది నేనైనా, డికె శివకుమార్ అయినా సరే" అని ఆయన పేర్కొన్నారు. అధిష్ఠానం పిలిచినప్పుడు ఢిల్లీవెళ్తానని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తయిన నేపథ్యంలో, సిఎం పదవిని పంచుకోవాలన్న ఒప్పందం ఉందని కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ వర్గం వాదిస్తోంది. ఈ క్రమంలోనే ఆయన వర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఇటీవల ఢిల్లీ వెళ్లి అధిష్ఠానాన్ని కలిశారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ అనిశ్చితి ప్రభుత్వం, పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని నిఘా వర్గాలు కూడా నివేదిక ఇచ్చినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో ఖర్గే సిద్ధరామయ్యను ఢిల్లీకి రావాలని ఆహ్వానించారు.

మరోవైపు, ఈ రాజకీయ సంక్షోభాన్ని ఎన్డీయే తనకు అనుకూలంగా మలుచుకుంటోంది. కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి మాట్లాడుతూ కర్ణాటకలో ఊహించని రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటాయని, కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ము లాటలు తారస్థాయికిచేరాయని ఆరోపించారు. స్థానిక ఎన్నికల లోపు ఈ ప్రతిష్ఠంభనకు తెరదించాలని, పాలనను గాడిలో పెట్టాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## శబరిమలకు పోటెత్తుతున్న భక్తులు

### లక్షల సంఖ్యలో పెరిగిన దర్శనాలు



**తిరువనంతపురం:** కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. మండలం, మకరవిలక్కు వార్షిక ఉత్సవాల నేపథ్యంలో భక్తులు తరలివస్తున్నారు. తొలివారంలోనే ఏకంగా 5.75లక్షల మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నట్లుగా అధికారులు వెల్లడించారు. భక్తుల తాకిడి కొనసాగుతుందని, అడపాదడపా వర్షాలు కురుస్తున్నా ఎలాంటి ఆటంకాలు లేకుండా శబరిమలయాత్ర కొనసాగుతుందని, భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. భక్తుల కోసం క్యూ షెల్టర్ల వద్ద ఎక్కువ సేపు నిరీక్షించాల్సిన అవసరం లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఇదిలా ఉండగా భక్తుల రద్దీ నేపథ్యంలో ఏర్పాట్లపై మంత్రి వీఎన్ వాసవన్ ట్రావెన్ కోర్ దేవస్వం బోర్డు అధికారులతో సమీక్ష నిర్వహించారు. పంపలో నిర్వహించిన ఈ సమావేశంలో రద్దీకి అనుగుణంగా స్పాట్ బుకింగ్‌ను రద్దుబాటు చేయాలని నిర్ణయించారు. ఎక్కువ మంది భక్తులకు దర్శనాలుకల్పించేందుకు వీలుగా 18 మెట్లను ఎక్కే భక్తుల సంఖ్యనుపెంచాలని సూచించారు. గత సంవత్సరం ఈ సీజన్‌లో 53.6 లక్షల మంది అయ్యప్ప భక్తులు శబరి మలను సందర్శించారు. ఈ సారి ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు.

## 28 పాయింట్ల అజెండా రష్యానుంచి వచ్చిందే!

### ట్రంప్‌ను ఏకిపారేస్తున్న యూరోపియన్ దేశాలు

**క్యీవ్, నవంబరు 23:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళిక తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇది తన తుది ప్రతిపాదన కాదని ట్రంప్ స్పష్టంచేసినప్పటికీ, నవంబర్ 27లోగా అంగీకరించాలంటూ ఉక్రెయిన్‌పై తీవ్రఒత్తిడి తెస్తున్నారు. మరోవైపు, ఈ ప్రణాళికలో చాలా మార్పులు అవసరమని ఉక్రెయిన్ మిత్రదేశాల కూటమి తేల్చిచెప్పింది. వైట్‌హౌస్ వద్ద విలేకరులతో మాట్లాడిన ట్రంప్ ఒకవేళ జెలెన్‌స్కీ ఈ ఒప్పందాన్ని అంగీకరించకపోతే, ఆయన చివరి వరకు పోరాడుకోవచ్చని వ్యాఖ్యానించారు. శాంతిస్థాపనే తమ లక్ష్యమని, ఎలాగైనా దాన్ని సాధిస్తామని అన్నారు. ఈ ప్రణాళికపై మరో తీవ్రమైన ఆరోపణ తెరపైకి వచ్చింది. 28 పాయింట్లు ఉన్న ఈ పత్రం వాస్తవానికి రష్యా నుంచి వచ్చిందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సెనేటర్లకు చెప్పినట్లు రిపబ్లికన్ సెనేటర్ మైక్ రౌండ్స్ వెల్లడించారు. అయితే ఈ వ్యాఖ్యలపై విదేశాంగ శాఖ అధికారికంగా స్పందించ లేదు. ప్రస్తుతం ఉక్రెయిన్ ఆధీనంలో ఉన్న తూర్పు దొనెట్స్క్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి దళాలను ఉపసంహరించు కోవాలని, దొనెట్స్క్, లుహాన్స్క్, క్రిమియాలపై రష్యా నియంత్రణను అంగీకరించాలని ఇందులో ఉంది. అంతేకాకుండా, ఉక్రెయిన్ సైన్యాన్ని 6 లక్షల మందికి పరిమితం చేయాలనే నిబంధనపై పశ్చిమ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాకుండా ఐరోపా దేశాలు కూడా ఈ 28 పాయింట్ల అజెండాపై తీవ్ర వ్యతిరేకతకనబరిచాయి. ఇకపై జరిగే చర్చల్లో ఐరోపా ప్రతినిధి బృందం ఉంటుందని, ఐరోపాకూటమి పరోక్షంగా జరిగే చర్చలను స్వాగతించలేమని ఈ అజెండా మొత్తం రష్యాకు అనుకూలంగా ఉందని, ఉక్రెయిన్‌కు ఆత్మహత్యాసదృశమని కూడా ధ్వజమెత్తాయి.

# జి-20 సదస్సులో మోడీ తీర్మానాలు ఆమోదం



**జోహాన్స్‌బర్గ్, నవంబరు 23:** దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో జరుగుతున్న జి-20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, సదస్సును బహిష్కరించినప్పటికీ వాతావరణ మార్పులు, ఇతర ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడంపై సభ్య దేశాలు ఒక కీలక ఉమ్మడి తీర్మానాన్ని ఆమోదించాయి. సదస్సు ప్రారంభోత్సవంలో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా మాట్లాడుతూ జి-20 సమగ్రతను కాపాడతామని, గ్లోబల్ సౌత్, ఆఫ్రికా ఖండం ప్రాధాన్యతలకు అజెండాలో చోటు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారానికి ఆరు కీలక ప్రతిపాదనలను ఉంచారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఉగ్రవాద సంబంధాలపై పోరాటానికి ప్రత్యేక చొరవతీసుకోవాలని పిలుపునిచ్చారు. దీంతో పాటు జి-20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్, ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్, గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ వంటి అంశాలను ఆయన ప్రతిపాదించారు. అయితే, ఈ తీర్మానాన్ని అమెరికా తీవ్రంగా వ్యతిరేకించింది.

దక్షిణాఫ్రికా జి20 అధ్యక్ష పదవిని దుర్వి నియోగం చేస్తోందని, సమూహం మౌలిక సూత్రాలను దెబ్బతీస్తోందని వైట్‌హౌస్ పేర్కొంది. దక్షిణాఫ్రికాలో జాత్యహంకార, శ్వేతజాతీయుల వ్యతి రేక విధానాలు అమలవుతున్నాయని ఆరోపిస్తూ ట్రంప్ ఈ సదస్సును బహిష్కరించాలని ఆదేశించారు. ఈ తీర్మానంలో సంక్లిష్ట ఖనిజాల (క్రిటికల్ మినరల్స్) ఫ్రేమ్‌వర్క్ ఏర్పాటుకు, వాతావరణ మార్పులను ఎదుర్కొనేం దుకు నిధులను బిలియన్ల నుంచి ట్రిలియన్లకు పెంచాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. తీర్మానంలో ఉక్రెయిన్ ప్రస్తావన ఒకసారి మాత్రమే వచ్చిన ప్పటికీ, సదస్సు వేదికగా పశ్చిమ దేశాల నేతలు ఈ అంశంపై చర్చలు జరుపుతున్నారు. అమెరికా శాంతి ప్రణాళిక లీక్ అయిన నేపథ్యంలో యూరోపియన్ నేతలు ఒక ప్రకటన విడుదల చేసారు.

# చండీఘర్ ఎప్పటికీ పంజాబ్‌దే..

## రాజ్యాంగ సవరణల ప్రతిపాదనలపై పంజాబ్ ఆగ్రహం!



**న్యూఢిల్లీ, నవంబరు 23:** కేంద్రపాలిత ప్రాంతమైన చండీఘర్‌ను రాష్ట్రపతి ప్రత్యక్ష నియంత్రణలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. ప్రస్తుతం పంజాబ్ గవర్నర్ పాలన కింద ఉన్న చండీఘర్‌ను రాజ్యాంగంలోని ఆర్టికల్ 240 కిందకు తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించింది. ఈ మేరకు రాజ్యాంగ సవరణకు సంబంధించిన చండీఘర్ బిల్లును పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. పంజాబ్‌లోని అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), కాంగ్రెస్, శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి) నేతలు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. పంజాబ్, హర్యానాకు ఉమ్మడిరాజధానిగాఉన్న చండీఘర్ కేవలం పంజాబ్‌కే చెందుతుందని అన్నారు. పంజాబ్ నుంచి చండీఘర్‌ను వేరు చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతున్నదని ఆ పార్టీల నేతలు ఆరోపించారు. మరోవైపు ఈ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. చండీఘర్ బిల్లుపై ఇంకా తుదినిర్ణయం తీసుకోలేదని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. 'కేంద్రపాలిత ప్రాంతమైన చండీఘర్‌కు చట్టాలను సులభతరం చేసే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. తుది నిర్ణయం తీసుకోలేదు. చండీఘర్ పరిపాలన లేదా పంజాబ్ లేదా హర్యానాతో దాని సాంప్రదాయ సంబంధాల గురించి ఈ ప్రతిపాదనలో ఏమీ లేదు. అందరిని సంప్రదించిన తర్వాత చండీఘర్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మాత్రమే ఏదైనా నిర్ణయం తీసుకుంటాం. రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చండీఘర్ విషయంలో ఎలాంటి బిల్లును తీసుకురావాలని కేంద్రం యోచించడంలేదు' అని ఎక్స్‌లోపేర్కొంది. నిజానికి స్వాతంత్ర్యానికి పూర్వం అవిభక్త పంజాబ్‌కు లాహోర్ రాజధానిగా ఉంది. తూర్పు పంజాబ్ రాజధానిలేకుండా కొనసాగింది. అప్పటికేంద్రం కొత్తనగరం నిర్మాణంచేసారు. 240 అధికరణం ప్రకారం అండమాన్‌నికోబార్, లక్షద్వీప్, దాద్రానగర్ హవేలీ, దామన్ దయ్యూ కేంద్ర పాలిత ప్రాంతాలపై రాష్ట్రపతికే అధికారాలున్నాయి. 131వ సవరణతో చండీఘర్‌నుకూడా 240 అధికరణంలోకి తీసుకువస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతం అయిన చండీఘర్ పాలనా బాధ్యతలు పంజాబ్ గవర్నర్‌చూస్తారు. రాజ్యాంగ సవరణజరిగితే అధికారాలన్నీ రాష్ట్రపతికి వెళ్లిపోతాయి. చండీఘర్‌నగరం పంజాబ్ హర్యానాల సరిహద్దుల్లో ఉంది. చండీఘర్‌తోపాటు పంజాబ్‌లోని మొహాలి, హరియాణాలోని పంచకుల ప్రాంతాలను కలిపి పెద్దనగరంగా చూస్తారు. దీనితో రెండు రాష్ట్రాలు కూడా చండీఘర్‌ను వదులుకోడానికి సుముఖంగా లేవు.

# భారత్ ఒక సంపూర్ణ హిందూ దేశం!

## ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్

**లక్నో,నవంబరు 23:** భారత్ ఒక హిందూ సమాజమని, ఈదేశం ఒక హిందూ దేశమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆదివారం లక్నోలో జరిగిన దివ్య గీతా ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమంలో ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరయ్యారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాట్లాడుతూ భగవద్గీత బోధనలు ప్రతీ యుగానికి, ప్రతీ పరిస్థితికి మార్గనిర్దేశం చేస్తాయని అన్నారు. ప్రస్తుతం సమాజంలో భౌతిక సంపద పెరుగుతున్నప్పటికీ, శాంతి, నైతికత, సంతృప్తి కొరవడుతున్నాయి. దీనికి పరిష్కారం మన సనాతన జీవన విలువలలోనే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సమస్యల నుంచి పారిపోకుండా, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని శ్రీకృష్ణుడు గీతలో బోధించారని గుర్తు చేశారు. భారతదేశ చరిత్రను ప్రస్తావిస్తూ, ఒకప్పుడు విశ్వగురువుగా వెలుగొందిన మన దేశంపై శతాబ్దాల పాటు దండయాత్రలు జరిగాయని, ఆలయాలను ధ్వంసం చేసి బలవంతపు మతమార్పిడులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. "అయితే, ఆ దండయాత్రల రోజులు ఇప్పుడు పోయాయి. మనం అయోధ్య రామమందిరంపై కాషాయ పతాకాన్ని ఎగురవేశాం" అని ఆయన అన్నారు.

# మన స్నేహం కలకాలం ఉండాలి

## పిఎం మోడీని ఉద్దేశించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ పోస్టు




**ప్యారిస్, నవంబరు 23 :** భారత్‌తో స్నేహం కలకాలం ఉండాలని ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ అన్నారు. దక్షిణాఫ్రికాలోని జొహెన్నెస్‌బర్గ్ వేదికగా జరిగిన జి-20 సదస్సులో మోడీతో సమావేశం తర్వాత ఆయన ఇరుదేశాల మధ్య బంధం గురించి సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. 'భారత ప్రధాని, ప్రియమిత్రుడు నరేంద్రమోడీకి ధన్యవాదాలు. ప్రపంచ దేశాలు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ.. కలిసి ముందుకు వెళ్లినప్పుడే అవి బలంగా మారుతాయి. అదేవిధంగా మన దేశాల మధ్య స్నేహం చిరకాలం ఉండాలి' అని పేర్కొన్నారు. సదస్సులో మోడీతో ఉన్న ఫొటోను షేర్ చేశారు. అంతకుముందు జరిగిన జి-20 శిఖరాగ్రసదస్సులో మేక్రాన్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ సంక్షోభాలను పరిష్కరించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జి-20 కూటమి ఉనికి ప్రమాదంలో ఉందన్నారు. ప్రధాన సంక్షోభాలను పరిష్కరించేందుకు కలిసి కట్టుగా పోరాడటంలో కూటమి ఇబ్బంది పడుతోందన్నారు. కొన్ని ప్రాధామ్యాలపై సమష్టిగా కృషి చేయకుంటే జి-20 ప్రమాదంలో పడుతుందని ప్రపంచ నేతలు గుర్తించాలన్నారు.

**ప్రపంచ దేశాధినేతలతో మోడీ భేటీ..**

జొహెన్నెస్‌బర్గ్‌లో శనివారం జరిగిన జి-20 దేశాల శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోడీ సహా ప్రపంచ దేశాధినేతలు పాల్గొన్నారు. ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్, కెనడా ప్రధాని మార్క్ కార్నే, ఫ్రాన్స్, కొరియా, బ్రెజిల్ దేశాధినేతలతోనూ మోడీ భేటీ అయ్యారు. ఉగ్రవాదులకు, మాదకద్రవ్యాలకు మధ్యనున్న సంబంధాలకు అడ్డుకట్ట వేద్దామని భారత ప్రధాని నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. ఈ మేరకు కూటమి దేశాలు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని ప్రతిపాదించారు.

# అతి త్వరలో కెనడా పౌరసత్వ నిబంధనల్లో మార్పులు!



**ఒట్టావా, నవంబరు 23:** కెనడా పౌరసత్వం కోసం ఎదురుచూస్తున్న వారికి మరికొన్నాళ్లలో ఓ సానుకూల కబురు వెలువడనుంది. ఆ దేశం అతి త్వరలోనే పౌరసత్వ నిబంధనలు సవరించనుంది. ఈ మేరకు సిటిజన్‌షిప్ యాక్ట్‌ను సవరిస్తూ బిల్-సి3కు రాజు నుంచి ఆమోద ముద్ర లభించింది. దీంతో అతి త్వరలోనే ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో ఫెడరల్ గవర్నమెంట్ తేదీలను ప్రకటించనుంది. ఇప్పటికే ఆ దేశంలో చర్చనీయాంశంగా ఉన్న సెకండ్ జనరేషన్ కటాఫ్‌లోని సమస్యలను పరిష్కరించింది. గతంలో ఉన్న నిబంధన విదేశాల్లో జన్మించిన కెనడా వాసులకు ఆటోమేటిక్‌గా పౌరసత్వం సంక్రమించకుండా అడ్డుకునేది. దీంతో ఇలా నష్టపోయిన వారితో ఆ దేశంలో 'లాస్ట్ కెనెడీయన్స్' పేరిట గ్రూప్ కూడా ఏర్పడింది. వాస్తవానికి 2009లో తెచ్చిన పరిమితి ప్రకారం విదేశాల్లో జన్మించిన పిల్లల తల్లిదండ్రుల్లో కనీసం ఒకరైనా కెనడాలో పుట్టడమో.. కన్నుమూయడమో జరిగిన వారికే పౌరసత్వాన్ని పరిమితంచేసింది. కానీ, ఒంటారియో న్యాయస్థానం ఈ నిబంధన రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. దీనిని ప్రభుత్వం కూడా అంగీకరించి.. అప్పీల్‌కు వెళ్లలేదు.

తాజాగా తెచ్చిన బిల్ సీ-3 ప్రకారం పాత నిబంధన ప్రకారం పౌరసత్వం కోల్పోయిన వారందరికీ ఇప్పుడు ఇవ్వనున్నారు. దీని ప్రకారం కెనడా బయట జన్మించిన తల్లిదండ్రులు పిల్లలను కనడానికి లేదా దత్తత తీసుకోవానికి ముందు కనీసం 1,095 రోజులు దేశంలోనే ఉన్నట్లు నిరూపించుకోవాలి. యుకె, అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో పౌరసత్వ ప్రక్రియలో ఇటువంటి విధానాలను పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ దేశ మంత్రివర్గం తేదీ నిర్ణయించగానే ఇది అమలులోకివస్తుంది. న్యాయ స్థానంకూడా దీని అమలు తుదిగడువును 2026 జనవరి నాటికి పొడిగించింది. ఒక్కసారి ఇది అమల్లోకి రాగానే పౌరసత్వదరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని లాయర్లు పేర్కొన్నారు.

# సంక్షిప్తంగా..

## పైలట్ కుటుంబం మొత్తం దేశసేవలోనే...



**దుబాయి, నవంబరు 23:** దుబాయ్ ఎయిర్ షోలో తేజస్ జెట్ కుప్పకూలిన విమాన పైలట్ కుటుంబం మొత్తం దేశసేవలోనే కొనసాగింది. హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన నమాన్ష్ కుటుంబం మొత్తం దేశసేవలో నిమగ్నమై ఉంది. ఆయన తండ్రి జగన్నాథ్ శ్యాల్ సైన్యంలో పనిచేసి పదవీ విరమణ చేశారు.తల్లి వీణ గృహిణి కాగా, నమాన్ష్ భార్య అఫ్షాన్ కూడా ఎయిర్ ఫోర్స్‌లో ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. నమాన్ష్ దుబాయ్ ఎయిర్ షోలో ప్రదర్శన చేస్తున్న సమయంలో అఫ్షాన్ కోల్‌కతాలో ట్రైనింగ్ తీసుకుంటు న్నారు. ప్రమాద వార్త తెలిసి హుటాహుటిన కోయంబత్తూరులోని అత్తామామల వద్దకు చేరుకున్నారు. నమాన్ష్, అఫ్షాన్ దంపతులకు ఆర్య (7) అనే కుమార్తె ఉంది. కాగా, హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రా జిల్లా పతియాల్కర్ గ్రామంలో నమాన్ష్ అంత్యక్రియలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈరోజు సాయంత్రం అంత్యక్రియలు పూర్తవుతాయని బంధువులు తెలిపారు.

## కరెంటు తీగ తగిలి దగ్ధం అయిన స్లీపర్‌బస్సు

**జైపూర్, నవంబరు 23:** రాజస్థాన్‌లో పెళ్లి బృందాన్ని ఎక్కించుకోవడానికి వెళ్తున్న ఓ స్లీపర్ బస్సులో భారీ అగ్నిప్రమాదం జరిగింది. కిందకు వేలాడుతున్న హైటెన్షన్ విద్యుత్ తీగ తగలడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో సమీపంలో పశువులను మేపుతున్న ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ధోల్‌పూర్ జిల్లా రాజఖేడా పోలీస్ స్టేషన్ పరిధిలోని సమోనా గ్రామంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సాయంత్రం 5:15 గంటల సమయంలో ఓ స్లీపర్‌బస్సు పెళ్లి బృందాన్ని ఎక్కించుకునేందుకు సమోనా గ్రామానికి బయలుదేరింది. మార్గమధ్యంలో కిందకు వేలాడుతున్న హైటెన్షన్ విద్యుత్‌తీగను డ్రైవర్ అంచనా వేయలేకపోయాడు. దీంతో బస్సు పైభాగం వైర్‌కుతగలడంతో ఒక్కసారిగా విద్యుత్ ప్రసరించి మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే బస్సు మొత్తం అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో పక్కనే పశువులను మేపుతున్న భగవాన్ దేవి అనే మహిళకు తీవ్ర కాలిన గాయాలయ్యాయి.

## నెలరోజుల్లో జన్‌సూరజ్ కొత్త కమిటీలు

**పాట్నా,నవంబరు 23:** రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జనసురాజ్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం నేపథ్యంలో పార్టీలో భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర స్థాయి నుంచి పంచాయతీ స్థాయి వరకు ఉన్న అన్ని సంస్థాగత కమిటీలను తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. నెలన్నర రోజుల్లో కొత్త కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టంచేసింది. పాట్నాలో జరిగిన పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు జనసురాజ్ పార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ మసిహుద్దీన్ తెలిపారు. పార్టీ అధ్యక్షుడు ఉదయ్ సింగ్ గైర్హాజరీలో బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. పార్టీ సమన్వయకర్త ప్రశాంత్ కిశోర్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

## మిస్ యూనివర్స్ పోటీల్లో రిగ్గింగ్!




**మెక్సికోసిటీ, నవంబరు 23:** మిస్ యూనివర్స్ 2025 పోటీలు తీవ్ర వివాదంలో చిక్కుకున్నాయి. మెక్సికోకు చెందిన ఫాతిమా బోష్ విజేతగా నిలిచిన కొద్ది గంటల్లోనే, పోటీల న్యాయనిర్ణేతల్లో ఒకరైన ఒమర్ హర్ఫౌచ్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ పోటీల్లో రిగ్గింగ్ జరిగిందని, విజేతను ముందుగానే నిర్ణయించారని ఆయన ఆరోపించారు. మిస్ యూనివర్స్ యజమాని రౌల్ రోచాకు, విజేత ఫాతిమా తండ్రికి మధ్య ఉన్న వ్యాపార ఒప్పందాల కారణంగానే ఆమెను గెలిపించారని బాంబు పేల్చారు. "మిస్ మెక్సికో ఒక ఫేక్ విన్నర్" అంటూ ఒమర్ హర్ఫౌచ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. పోటీల ఫైనల్‌కు 24 గంటల ముందే తాను ఈ విషయాన్ని ఓ అమెరికన్ ఛానెల్‌కు వెల్లడించానని తెలిపారు. దుబాయ్‌లో జరిగిన సమావేశంలో రౌల్ రోచా, ఆయన కుమారుడు తనను కలిసి, వ్యాపార ప్రయోజనాల కోసం ఫాతిమాకే ఓటు వేయాలని ఒత్తిడి చేశారని ఒమర్ ఆరోపించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను 2026 మే నెలలో డాక్యుమెంటరీలో బయటపెడతానని ఆయన పేర్కొన్నారు.

24-11pg6exHMNWJQE 10_24-11pg6exHMNWJQE.qxd 23/Nov/25 11:44 PM Page 1



# మంచి స్వతహాగానే ప్రకాశిస్తుంది: రత్నాకర్




**పుట్టపర్తి, నవంబరు 23, ప్రభాతవార్త:** 'సూర్యుడు ఉదయించినప్పుడు వెలుగు ఉందని ప్రపంచానికి చెప్పాల్సిన అవసరం ఉందా? మంచి పని చేస్తే అది తనంతట తానే ప్రకాశిస్తుంది' అని భగవాన్ సత్యసాయి బాబా తనకు బోధించారని శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ ఉద్ఘటించారు. భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్.జె.రత్నాకర్ భావద్వేగంతో ప్రసంగించారు. ప్రశాంతి నిలయంలోనే నిలిచిపోయి, స్వామి దివ్య పాదసేవలో జీవితం అర్పించాలని తాను తన తల్లికి మాట ఇచ్చాను అన్నారు. భగవాన్ శాశ్వత సన్నిధిని పునరుద్ఘాటిస్తూ, స్వామి మిషన్ నిత్యం సజీవంగా, విస్తారంగా కొనసాగుతోందన్నారు . ఎందుకంటే భక్తులు ప్రతి క్షణం స్వామి మార్గదర్శకత్వాన్ని, రక్షణను అనుభవిస్తూనే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా తనకు వ్యక్తిగతంగా బోధించిన అనేక లోతైన పాఠాలను హృదయపూర్వకంగా స్మరించుకున్నారు. ప్రతి అడుగులోనూ స్వామి తనను మార్గనిర్దేశం చేసి, తన జీవితం, సేవ మార్గాన్ని ఎలా తీర్చిదిద్దారో వివరించారు. గంగా నదిలో మునిగి స్నానం చేయడం వల్ల గంగా నదిని మనం పవిత్రం చేయడం లేదని, మనల్ని మనం పునీతుల్ని చేసుకుంటున్నామని అలాగే, గంగా నది లాగ శ్రీ సత్య సాయి సేవా సంస్థలు ఎప్పటికీ నిలిచే ఉంటాయని, శ్రీ సత్య సాయి సేవా సంస్థల్లో చేరడం ద్వారా, సేవ చేయడం ద్వారా ప్రతి ఒక్కరు తమని తాము పునీతులుగా చేసుకోవడానికి అవకాశం కలుగుతుందనీ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు చెప్పారన్నారు. ఇటువంటి బలమైన నమ్మకంతో, విశ్వాసంతో, సంకల్పంతో 7.5 లక్షల మంది శ్రీ సత్య సాయి సేవా సంస్థల సభ్యులు నిరంతరం సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారన్నారు. తమ అత్యంత రద్దీ షెడ్యూళ్లలోను సమయం కేటాయించి హాజరైన అతిథులందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశ్యారు. వారి సాన్నిధ్యం ఈ శతజయంతి వేడుకలకు మరింత విశేషతను చేకూర్చిందన్నారు.

# జగన్ విమర్శలను తిప్పి కొట్టిన రామానాయుడు



## నాడు నిద్రపోయారా అంటూ విమర్శలు

**పాలకొల్లు, నవంబరు 23 ప్రభాతవార్త:** కృష్ణానది జల వివాదాలకు సంబంధించి ట్రిబ్యునల్2 ముందు వాదనలు వినిపించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రాసిన లేఖపై రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రంగా స్పందించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జరిగిన మీడియా సమావేశంలో జల వనరులకు సంబంధించి జగన్ వైఖరిని తూర్పారబట్టారు. దెయ్యాలు వేదాలు వల్లించడం, దొంగే దొంగ దొంగ అని అరవడం మాదిరి రాష్ట్ర ప్రయోజనాలను తను దెబ్బ కొట్టి కూటమి ప్రభుత్వం పై బురద చల్లడం విడ్డూరంగాను వింతగాను ఉందన్నారు. ఐదేళ్లపాటు అధికారమిస్తే.. అప్పుడు ఎక్కడ నిద్రపోయారు.. జల వనరులపై మీరు ఇప్పుడు ప్రదర్శిస్తున్న కపట ప్రేమ అప్పుడు ఏమైపోయింది అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అతి కీలకమైన నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసింది మీరు కదా? రాష్ట్ర జీవనాడి పోలవరం తో పాటు రాయలసీమ, ఉత్తరాంధ్ర నీటిపారుదల ప్రాజెక్టులన్నిటిని నిర్వీర్యం చేసి పడుకోపెట్టేసింది మీరు కాదా? అంటూ నిలదీశారు మీ తిరోగమన పాలన వల్ల, అసమర్ధ అవినీతి విధానాల వల్ల రాష్ట్ర జలవనుర్లన్నీ అధోగతి పాలవడం వాస్తవం కాదా అని అడిగారు . సదరు ప్రాజెక్టులన్ని పాతికేళ్ల వెనక్కి వెళ్ళి పోవడానికి కారకులు మీరేనని విమర్శించారు. జస్టిస్ బ్రిజేష్ కుమార్ నేతృత్వంలోని కృష్ణానది జల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్ 2 వేయడానికి, దాని అంకురార్పణకు మీ చేతకానితనం కాదా అని నిలదీశారు. 2020లో అధికారంలో ఉన్నది.. మీరు, తెలంగాణకు కెసిఆర్, అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ అప్పటి ముఖ్యమంత్రి కెసీఆర్ రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలు తుంగలో తొక్కి మన రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా మాట్లాడుతుంటే మీరు ఎపెక్స్ కౌన్సిల్లో నిద్రపోయారా అంటూ మంత్రి రామానాయుడు నిలదీశారు.

# భీమవరంలో కేంద్రమంత్రి క్యాంప్ కార్యాలయం

**భీమవరం, ప్రభాతవార్త:** రాజకీయాలకతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా భీమవరంలో నూతనంగా ఆధునిక సదుపాయాలతో నిర్మించిన తన క్యాంపు కార్యాలయం పనిచేస్తుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరంలోని నరసయ్య అగ్రహారంలో నూతనంగా నిర్మించిన కేంద్ర సహాయమంత్రి క్యాంపు కార్యాలయాన్ని ఆదివారం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, భీమవరం ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పాందువ్వ శ్రీను తదితరులు కలిసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ గోపి మూర్తి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరి, ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, టీడీపీ సీనియర్ నాయకులు మెంటే పార్థసారథి, రామరాజు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి ్మ,బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీదేవితోపాటు కూటమి నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మకు శుభాకాంక్షలు తెలియజేశారు.



సూర్య ఉపాసన, రద్దీగా వున్న క్యూలైన్లను క్రమబద్ధీకరిస్తున్న ఇఓ, దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

# దుర్గమ్మ ఆలయంలో లోక కల్యాణార్థం సూర్య ఉపాసన

**ఇంద్రకీలాద్రి, నవంబరు 23, ప్రభాతవార్త:** దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం నాడు లోకకల్యాణార్ధం సూర్య ఉపాసన సేవను నిర్వహించారు. ఆదిత్య హృదయం, అరుణ పారాయణ, సూర్య నమస్కారాలు, సూర్యాష్టకం తదితర ఉపాసనలతో పాటు పురుషసూక్తం పఠిస్తూ పూజాదికాలు నిర్వహించిన అనంతరం ద్వాదశ సూర్యభగవానునికి నివేదనలు, ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విజయవాడకు చెందిన కోగంటి వెంకటరామయ్య, కుటుంబసభ్యులు వెంకట కృష్ణారావు, ప్రజ్ఞలు రు1,01,116ల విరాళాన్ని ఆదివారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలం దించారు.



# నెల్లూరులో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు

**నెల్లూరు, నవంబర్ 23, ప్రభాతవార్త-వైద్యం :** ఎంపీ వేమిరెడ్డి, అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి ట్రాఫిక్ సిగ్నల్స్ పాయింట్స్ ప్రారంభించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి నగరంలో ఏడు చోట్ల సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు సిగ్నల్స్ లో ప్రజలు తూచా తప్పకుండా పాటించాలన్న మంత్రి అక్రమ కట్టడాల తొలగింపునకు ఆక్రమణదారులు సహకరించాలన్న మంత్రి నారాయణ నెల్లూరులో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు సిగ్నల్స్ పాయింట్ను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. మంత్రి ఆదేశాలతో రూ.1.39 కోట్ల నిధులు వెచ్చించి నెల్లూరు నగరంలోని హరనాధపురం, రామలింగాపురం, వీఆర్సీ, కనకమహల్ సెంటర్ లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ ను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రూరల్ టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఎస్పీ అజితా వేజెండ్ల లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు.

# కన్నులపండువగా సత్యసాయి శతజయంత్యుత్సవం

## ప్రముఖులు, భక్తకోటితో పోటెత్తిన హిల్ వ్యూ స్టేడియం



ఆదివారం పుట్టపర్తిలో స్వర్ణ రథంపై సత్యసాయి చిత్రపటం ఊరేగింపు దృశ్యం

**పుట్టపర్తి రూరల్, నవంబరు 23, ప్రభాతవార్త:** ఒక వైపు అగ్రశేణి ప్రముఖుల కోలాహలం మరో వైపు అసంఖ్యాక భక్తుల ఆగమనంతో పుడమిపై స్వర్ణకాంతుల సౌరభాన్ని తలపిస్తూ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవం కన్నులపండుగా జరిగింది. ఆదివారం ప్రేక్షకులే పర్వతగిరుల్లా తలపిస్తూ తమ ఆరాధ్య దైవం సత్యసాయీశుని శతజయంతి మహోత్సవ సంబరాలు అంబరాన్నంటేలా దేదీప్యమానంగా పుట్టపర్తి పురవీధులు మార్మోగాయి. దేశ విదేశాల నుండి లక్షలాదిమంది భక్తులు జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఆదివారం ఉదయం 08:00 గంటలకు హిల్ వ్యూ స్టేడియంలో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సత్యసాయి చిత్రపటాన్ని స్వర్ణ రథంలో కొలువు తీర్చి ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ రాష్ట్రాల సేవా సంస్థల అభ్యర్థులు వారి రాష్ట్రంలోని ప్రసిద్ధ దేవాలయాలను ప్రదర్శిస్తూ వేషాలను ధరించారు. మేళ తాళాలతో, విద్యార్థుల నాట్యాల ప్రదర్శిస్తూ ఉండగా, ప్రముఖ గాయకుడు మనో, వాయిద్య కారుడు శివమణిల సారథ్యంలో "కదిలింది కదిలింది సాయి రథం.. సత్యరథం..." అంటూ గానాలాపన చేస్తుండగా స్వర్ణ రథం శాంతి వేదికకు చేరుకుంది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, చంద్రబాబు రేవంత్ రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, మేఘాలయ, ఉత్తరాఖండ్‌ల ప్రధాన న్యాయమూర్తులు సోమన్ సెన్, గుహనాథన్ నరేంద్రలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ ఉప రాష్ట్రపతికి జ్ఞాపికను బహుకరించారు. స్వాగతం ఉపన్యా సాన్ని ఆర్.జె.రత్నాకర్ ప్రసంగించారు. కర్ణాటక తమిళనాడు గుజరాత్‌కు చెందిన బాల వికాస్ విద్యార్థులు అద్భుతమైన నృత్య ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి యనముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సత్యసాయి తన సొంత గ్రామానికి సైతం త్రాగునీరు అందించారని గుర్తు చేసుకున్నారు. ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ విశ్వవ్యాప్త సత్యసాయి బోధనలకు ప్రశాంతనులే వేదికైందన్నారు. విదేశాల్లో 10 జోన్లలో సత్య సాయి సేవ దళ్ సభ్యులు అందిస్తున్న సేవలు విశేషం అని కొనియాడారు. అనంతరం త్రిపుర మేఘాలయ ప్రధాన న్యాయమూర్తులు సత్య సాయి సేవలను తెలియజేస్తూ ప్రసంగించారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ మాట్లాడుతూ సత్యసాయి నిస్వార్థమైన సేవ మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని సేవ చేయాలని పేర్కొన్నారు. అనంతరం జాతీయ గీతంతో ఉదయం వేడుకలు ముగిసాయి. ఈ వేడుకలకు సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమిష్ పాండ్య, గ్లోబల్ కౌన్సిల్ చైర్మన్ చక్రవర్తిల తోపాటు మంత్రులు సత్యకుమార్ యాదవ్, సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత,సినీ నటులు సాయి పల్లవి, సాయికుమార్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. తిరిగి సాయంత్రం 05:00 గంటలకు వేడుకలు ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉయ్యాలలో సత్యసాయి చిత్రపటాన్ని ఉంచి జోల మహోత్సవం నిర్వహించారు. ప్రాగ్ ఫిల్మ్ హార్మోనిక్ ఆర్కెస్ట్రాకు చెందిన 100 మంది విదేశీ మ్యూజిషియన్స్, తో పాటు ప్రముఖ సంగీత విద్వాంసుడు, పద్మ భూషణ్ అజయ్ చక్రవర్తి ఆధ్వర్యంలో నైటింగేల్ ఆఫ్ ఇండియా కౌశికి చక్రవర్తి, గాయకుడు మను, సత్యసాయి సేవా సంస్థలు గ్లోబల్ కౌన్సిల్ నుండి 100 మంది మ్యూజిషియన్స్ ఒకే వేదికపై బృహత్తర సంగీత విభావరి కార్యక్ర మాన్ని ప్రదర్శించారు. అనంతరం సౌండ్ అండ్ లేజర్ షో నిర్వహించారు. విద్యుత్ కాంతుల ద్వారా సత్యసాయి వైభవాన్ని ప్రదర్శించారు.

ఈ కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆకాశంలో డ్రోన్లతో విత్ లవ్ బాబా అంటూ భగవాన్ సత్యసాయి చిత్రపటాలు, చేసిన విన్యాసాలు చూపులను త్రిప్పలేనంతగా అబ్బుర పరిచాయి. రంగురంగుల బాణా సంచా దీపకాంతులతో హిల్ వ్యూ స్టేడియం వెలిగిపోయింది. ఈ వేడుకలకు విచ్చేసిన దాదాపు లక్ష యాభై వేల మంది దేశ విదేశీ భక్తులకు ట్రస్ట్‌వర్గాలు ఉచిత అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. అశేష భక్తుల రాకతో పుట్టపర్తి పురవీధులు భక్తజనసంద్రంగా మారాయి. అధిక జనాభాను దృష్టిలో ఉంచుకొని పోలీసులు ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టారు.

# భగవాన్ సత్యసాయి స్ఫూర్తి తరతరాలకు సేవా దీప్తి

## అందరినీ ప్రేమించు.. సేవించు మార్గంలో పయనించాలన్న జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




సత్యసాయి జయంతి వేడుకల్లో ప్రసంగిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** భగవాన్ శ్రీసత్యసాయిబాబా అందించిన స్ఫూర్తి.. తరతరాలకు సేవా దీప్తి అని, ఆయన నడచిన మార్గం, ప్రేమ తత్వానికి, సేవా భావనకు వారధి అని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు ఆదివారం నగరంలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మల్లెతీగ నిర్వహిస్తున్న జాతీయ సాహిత్య,సాంస్కృతిక ఉత్సవాల వేదికపై జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, వివిధ శాఖల అధికారులు, శ్రీ సత్యసాయి సేవా సమితుల సభ్యులు తదితరులతో కలిసి శ్రీ సత్యసాయిబాబా చిత్రపటానికి పూల మాలలు అలంకరించారు. విశ్వశాంతి, సౌభాగ్యం, మానవాళి సుఖసంతోషాల కోసం పరితపించిన భగవాన్ సేవలను స్మరించుకున్నారు. శ్రీ సత్యసాయి సేవా సమితి సారథ్యంలోని ఆధ్యాత్మిక. సేవా, విద్యా విభాగాల ద్వారా అందిస్తున్న సేవలను విజయవాడ సమితి కన్వీనర్ ఎన్వీఎల్ నరసింహారావు వివరించారు. భజనల కార్యక్రమాల ఆధ్యాత్మిక పరిమళాలతో ప్రాంగణం శోభిల్లగా శ్రీ సత్యసాయి వాక్కులను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో శ్రీ సత్యసాయిబాబా శతజయంతిని పండగలా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఇదో గొప్ప కార్యక్రమమని.. సమాజంలోని సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి శ్రీ సత్యసాయి గొప్ప ఆలోచనలు చేసి అందరికీ ఆదర్శవంతంగా నిలిచారన్నారు. ఆయన సేవా స్ఫూర్తి తరంగాలు నేడు లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు అనే గొప్ప భావనలు ముఖ్యంగా ఈ తరానికి చాలా కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు విలువలను పెంపొందించుకుంటూ ముందడుగు వేయాలని.. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు సీహెచ్ సాయిగీత, ఝాన్సీ, విజయలక్ష్మి, తులసీరాం తదితరులు పాల్గొన్నారు. ఇక విజయవాడ, సీతారాంపురంలోని శ్రీ సత్యసాయి మందిరంలో జరిగిన భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజ యంతి వేడుకల్లో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు.పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను ఈ కార్యక్రమంలో అందజేసారు. **అంతరిక్ష విజ్ఞాన వీచిక.. స్పేస్ ఆన్ వీల్స్..** అంతరిక్ష విజ్ఞానం, సాంకేతికతపై విదార్థులు, యువతలో ఉత్సుకతను పెంపొందిం చేందుకు ఆధునిక అంతరిక్ష పరిజ్ఞానంపై సానుకూల దృక్పథాన్ని కల్పించేందుకు స్పేస్ ఆన్ వీల్స్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్షీ ్మశ తెలిపారు. ఆదివారం విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్పేస్ ఆన్ వీల్స్ ను కలెక్టర్ సందర్శించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) ఆధ్వర్యంలో స్పేస్ ఆన్ వీల్స్ విజయవంతంగా ముందుకు సాగుతోందని.. నగర విద్యార్థులకు కూడా ఉపయోగపడేలా ఆదివారం, సోమవారం రెండురోజుల పాటు ఈ ప్రదర్శనను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. భారతదేశ తొలి ఉపగ్రహ వాహక నౌక నుంచి తాజాగా ఇస్రో ప్రయోగాల వరకు, లాంచ్వ్యాడ్లు, చంద్రయాన్, మంగళయాన్, రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్, శాటిలైట్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తదితర విషయాలపై పరిజ్ఞానాన్ని పెంచేలా ప్రదర్శనలు ఉన్నాయన్నారు. వివిధ నమూనాలను చూడటం, వాటి విషయాలను తెలుసుకోవడం ద్వారా అంతరిక్ష విజ్ఞాన వికాసానికి వీలవుతుందన్నారు.

సంక్లిష్టమైన అంతరిక్ష సాంకేతికతను వివరించడంతో పాటు అంతరిక్ష రంగంపై విద్యార్థులకు ఆసక్తిని కలిగించేందుకు ఈ ప్రదర్శన ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్షీ ్మశ అన్నారు. కార్యక్రమంలో షార్ టెక్నికల్ అధికారి కిరణ్ పాల్గొన్నారు. స్పేస్ ఆన్ వీల్స్ సందర్శనకు వస్తున్న విద్యార్థులకు కిరణ్.. భారత అంతరిక్ష విజయయాత్ర గురించి క్షుణ్ణంగా వివరిస్తున్నారు.

# బూటకపు ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపేయాలి

## వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్

**విజయవాడ, నవంబరు 23 ప్రభాతవార్త:** బూటకపు ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని వామపక్ష, ప్రజా సంఘాలు నాయకులు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని, ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని, పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్టులను కోర్టులో హాజరు పరచాలన్నారు. బహుళజాతి సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సీపీఐ, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ అధ్వర్యంలో బూటకపు ఎదురుకాల్పులను వ్యతిరేకిస్తూ, న్యాయ విచారణ జరపాలని కోరుతూ నిరసన సభ నిర్వహించారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, న్యూ డెమోక్రసీ నేత చిట్టిపాటి వెంకటేశ్వర్లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి జీవించే హక్కు కల్పించిందన్నారు. హక్కుల సాధనకు అవసరమైతే పోరాటాలు చేసి అయినా సాధించుకోవచ్చు అని చెబుతోందన్నారు. దీనికి వ్యతిరేకంగా భద్రత బలగాలు మావోయిస్టులపై జరుపుతున్న కాల్పులతో సమాజానికి ఏమైనా మేలు జరుగుతుందా అనేది ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. అమాయక్కులైన ఆదివాసీలను కూడా అరెస్టు చేయటం దారుణమన్నారు. మావోయిస్టులు శాంతి చర్చలకు సంసిద్ధతను వ్యక్తం చేసినప్పటికీ వారిని చుట్టుముట్టి కాల్చి చంపడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఎస్కేఎం ఏపీ కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ అపారమైన ఖనిజ సంపద ఉన్న అడవులను అదానీ, అంబానీలకు అప్పగించే లక్ష ్యంతోనే మోదీ ప్రభుత్వం ఆరేషన్ కగార్ చేపట్టిందని మండిపడ్డారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జేవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ ఎదురుకాల్పుల పేరుతో మావోయిజాన్ని అంతం చేయాలనుకోవడం పాలకుల భ్రమ అని అన్నారు. 2026, మార్చి 31కి మావోయిస్టు లను రూపుమాపుతామని అమిత్ షా చెప్పడం మోదీ ప్రభుత్వ ఫాసిస్ట్ విధానాలకు నిదర్శనం అన్నారు. దోనేపూడి శంకర్ మాట్లాడుతూ హిద్మాపై కేసులు ఉంటే కోర్టులో ప్రవేశపెట్టి విచారణ జరపాలి తప్ప క్రూరంగా చంపకూడదన్నారు.దేశానికి రాజ్యాంగం ఉంది చట్టాలు ఉన్నాయి వాటిని వదిలిపెట్టి మార్చి 31 లోపు మావోయిస్టుని అంతం చేస్తామని చెప్పడం దుర్మార్గమైన నిర్ణయం అన్నారు. సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి. ప్రసాద్ మాట్లాడుతూ విజయవాడలో పట్టపగలు సజీవంగా నిర్భంధించి సాంకేతికంగా అడవుల్లో కాల్చిచంపినా సారాంశంలో మాత్రం విజయవాడలోనే ఎన్కౌంటర్లు జరిగినట్లు భావించాలని అన్నారు. ఈ సమావేశంలో ఇటీవలన జరిగిన ఎన్‌కౌంటర్ లపై హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని ఒక తీర్మానాన్ని దోనేపూడి శంకర్ ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నాయకులు చిలుకా చంద్ర శేఖర్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర నాయకులు డి.హరినాథ్ గారు, ఎం.సి.పి.ఐ వెంకట్ రెడ్డి గారు, ఎస్.యు.సి.ఐ లలిత గారు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు, రామకృష్ణ, ఆర్ఎస్పి జానకి రాములు రెడ్ ఫ్లాగ్ నుండి మరీదు ప్రసాద్ బాబు తదితర నేతలు ప్రసంగించారు.తొలుత సిపిఐ నాయకులు లంకా దుర్గారావు వక్తలను వేదిక మీదకు ఆహ్వానించారు. ఆంధ్ర ప్రజానాట్య మండలి కళాకారులు చంద్ర నాయక్, ఆర్.పిచ్చయ్య,శర్మ,నజీర్ అమరులపై గీతాలు ఆలపించారు. సభ ప్రారంభంలో అమరులను స్మరిస్తూ రెండు నిముషాలు అందరూ మౌనం పాటించి జోహార్లు అర్పించారు.

# కోవూరులో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తా

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలి: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**కోవూరు (నెల్లూరు), నవంబర్ 23, ప్రభాతవార్త :** నిరు పేదల ఆరోగ్య భద్రత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యూనివర్సల్ హెల్త్ పాలసీ" అనే విన్నూత్న పథకానికి శ్రీకారం చుట్టబోతున్నారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఆమె శంఖుస్థాపన చేస్సారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సందర్భంగా శిథిలావస్థకు చేరిన ఇనమడుగు పి హెచ్ సి గురించి స్థానిక నాయకులు తన దృష్టికి తెచ్చారని తాను ఎమ్మెల్యే కాగానే నియోజక వర్గంలో ప్రజలకు వైద్య సదుపాయాల గురించి తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిని సందర్శించానన్నారు. నూతన భవన నిర్మాణానికి సంబంధించి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఎంపి ప్రత్యేక చొరవ తీసుకొని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ వారి ద్వారా హాస్పిటల్ నిర్మాణానికి 1 కోటి 98 లక్షల సిఎస్ఆర్ ఫండ్స్ మంజూరు చేయించారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో 24 గంటల డాక్టర్లు అందుబాటులో వుండేలా జిల్లా వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని వేదికపై వున్న జిల్లా వైద్యాధికారికి ఆమె విజ్ఞప్తి చేశారు.ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య అందివ్వాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని 18 నెలల కూటమి పాలనలో కోవూరు నియోజకవర్గంలో అనారోగ్య పీడితులకు దాదాపు 6కోట్లు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేసారు.

కోవూరు నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం దిశగా తాను చేస్తున్న కృషిని ఆమె ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, స్థానిక వైద్యాధికారి నిరంజన్, ఎంపీడీఓ శ్రీహరి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ కొల్లారెడ్డి సునీల్ రెడ్డి, వైస్ సర్పంచ్ చేజర్ల మహేష్, తెలుగుదేశం సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, జెట్టి మదన్ రెడ్డి, నల్లపరెడ్డి సురేష్ రెడ్డి, స్థానిక నాయకులు తోట వెంకటేశ్వర్లు రెడ్డి చింతలపూడి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌లో ఎన్‌టిఆర్ జిల్లాలో 3,59,733 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా

## పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టీవీ సతీష్ కుమార్

**విజయవాడ,నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఖరీఫ్ సీజన్‌లో ఎన్‌టిఆర్ జిల్లాలో ఈ సంవత్సరం మొత్తం 3,59,733 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందని పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టీవీ సతీష్ కుమార్ తెలిపారు. అందులో సుమారు 1,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం, జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 150 రైతు సేవా కేంద్రాల (ఆర్‌ఎస్‌కే) ద్వారా నేరుగా రైతుల నుండి మద్దతు ధర వద్ద కొనుగోలు చేయనుంది. మరియు అధనముగా 50,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయటకు కూడా పౌరసరఫరాల ప్రధాన కార్యాలయము వారు సిద్ధముగా ఉన్నారు జిల్లాలో100 శాతం ఈక్రాప్ నమోదు పూర్తి చేశారు. రైతు సేవా కేంద్రాలు అక్టోబర్ 17వ తేదీ నుండి ప్యాడీ కొనుగోలు కార్యకలాపాలు ప్రారంభించాయి. ధాన్యం సంచుల సరఫరా చర్యల్లో భాగంగా, తిరువూరు డివిజన్‌లో 6,48,600 సంచులు, విజయవాడ డివిజన్‌లో 2,79,200 సంచులు, నందిగామ డివిజన్‌లో 1,40,000 సంచులు, మొత్తంగా 10,67,800 గోనె సంచులు రైతులకు అందుబాటులో ఉంచడం అయినది. రైతులు తమ ధాన్యాన్ని సమీప రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వానికి విక్రయించి, మద్దతు ధర సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే, ధాన్యం తేమ ప్రమాణాలు పాటించేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కూడాసూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 1179 జిపిఎస్ కలిగిన వాహనములు కూడా ధాన్యము రవాణాకు అందుబాటులో ఉన్నవి. ఇప్పటి వరకు జిల్లా స్థాయి నందు 13,000 మెట్రిక్ టన్నుల ధాన్యమును, 72 ధాన్యము కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరిగినది. అందులో తిరువూరు డివిజన్ నందు 42 ఆర్. ఎస్. కే లా ద్వారా . నందిగామ నందు 16 ఆర్. ఎస్. కే లా ద్వారా మరియు విజయవాడ నందు 16 ఆర్. ఎస్. కే లా ద్వారా కొనుగోలు చేయడం అయినది.



## హాకీ స్కూల్ గేమ్స్‌లో సెమీస్‌కు చేరుకున్న జట్లు

### గుంటూరు, ఈస్ట్ గోదావరి ,కడప, అనంతపురం బాలికలు

### వైజాగ్, ఈస్ట్ గోదావరి, కడప, అనంతపురం బాలురు

**చంద్రగిరి, నవంబర్ 23 ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి హాకీ స్కూల్ గేమ్స్ బాలికల విభాగంలో గుంటూరు, ఈ స్ట్ గోదావరి, కడప, అనంతపురం, బాలుర విభాగంలో వైజాగ్, ఈస్ట్ గోదావరి, కడప, అనంతపురం జట్లు సెమీ ఫైనల్స్ కు చేరుకున్నాయి. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్‌ను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో 14 ఏళ్ళలోపు బాలురు, బాలికల విభాగాలకు 15 మ్యాచ్‌లు వంతున నిర్వహించారు. ఇందులో లీగ్ పోటీలు 4 గ్రూపులుగా విభజించి గ్రూప్ విన్నర్స్, రన్నర్స్ బాలికలు 8 జట్లు, బాలురు 8 జట్లు నాకౌట్ దశకు చేరుకున్నాయి. నాకౌట్ దశలో నిర్వహించిన క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్ బాలుర విభాగం ఫలితాలు ఇలా వున్నాయి. మొదటి క్వార్టర్ ఫైనల్స్ లో విశాఖపట్నం-వెస్ట్ గోదావరి తలపడగా 4/3 స్కోర్‌తో విశాఖపట్నం విజయం సాధించింది. రెండవ క్వార్టర్ ఫైనల్స్ లో కర్నూలు-ఈస్ట్ గోదావరి పోటీ పడగా ఈస్ట్ గోదావరి 4/0 స్కోర్‌తో ఏకపక్ష విజయాన్ని సొంతం చేసుకున్నది. మూడవ క్వార్టర్ ఫైనల్స్ లో కడప-నెల్లూరు జట్ల మధ్యలో జరిగిన పోరాటంలో కడప 5/0 స్కోర్‌తో ఘన విజయం సాధించింది. క్వార్టర్ ఫైనల్స్ లో అనంతపురం-శ్రీకాకుళం పోటీలలో 2/1 స్కోర్‌తో అనంతపురం విజయం సాధించి సెమీ ఫైనల్స్ కు చేరుకున్నాయి. బాలికల విభాగంలో మొదటి క్వార్టర్ ఫైనల్స్ లో గుంటూరు-విశాఖపట్నం తలపడగా 1/0 స్కోర్‌తో గుంటూరు విజయం సాధించింది. రెండవ క్వార్టర్ ఫైనల్స్ లో కృష్ణా-ఈస్ట్ గోదావరి జట్ల పోటీపడగా 8/0 స్కోర్‌తో ఈస్ట్ గోదావరి దిమ్మతిరిగే ఘనవిజయం దక్కించుకున్నది. మూడవ క్వార్టర్ ఫైనల్స్ లో కడప-నెల్లూరు మధ్యన జరిగిన పోరాటంలో కడప 9/0 స్కోర్‌తో ఏకపక్ష విజయం సాధించింది. నాలుగవ క్వార్టర్ ఫైనల్స్ లో అనంతపురం -కర్నూలు మధ్య జరిగిన పోటీలో 7/0 స్కోర్‌తో అనంతపురం ఘన విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ సెక్రటరీలు కిషోర్, భార్గవిదేవి, అబ్జర్వర్స్ గా థామస్, ఆర్.కె.సెల్వ పాండియన్, స్కూల్ గేమ్స్ మాజీ కార్యదర్శి టి.కేశవయ్య, హరికృష్ణ, కిరణ్‌కుమార్, ప్రభాకర్, జేమ్స్, చంద్రశేఖర్, శ్రీనివాసులు ఆచ్చారి, పిఈటిలు, కోచ్ మేనేజర్లు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

**నేడు సెమీ ఫైనల్స్‌లో తలపడనున్న జట్లు:** బాలుర విభాగంలో మొదటి సెమీ ఫైనల్స్ లో విశాఖపట్నం-ఈస్ట్ గోదావరి జట్లు, రెండవ సెమీ ఫైనల్స్ లో కడప-అనంతపురం జట్ల మధ్యన జరగనున్నది. అదేవిధంగా బాలికల విభాగంలో మొదటి సెమీ ఫైనల్స్ కడప-విశాఖపట్నం జట్ల మధ్యన, రెండవ సెమీఫైనల్స్ ఈస్ట్ గోదావరి-అనంతపురం జట్ల నడుమ పోటీలు జరుగుతాయి.

# డ్రగ్స్ వద్దు.. సైకిల్ తొక్కు 'బ్రో'

### విజయవాడలో ఈగల్ సైకిల్ ర్యాలీ

### పాల్గొన్న డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ,నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే ఈగల్ సంస్థ స్థాపించబడిందని ఏపి డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. "డగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో "అనే నినాదం తో విజయవాడ లో అజిత్‌సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి సాగు నియంత్రణలోకి వచ్చిందని, కానీ వినియోగం ఇంకా కొనసాగుతుందని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగం ఆపేందుకు సమాజం కూడా ముందుకు రావాలని కోరారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాడాల్సిన బాధ్యత ఉందని, డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో ప్రజలు భాగస్వామ్యములు కావాలి కోరారు. డ్రగ్స్ వల్ల జాతీయ సంపదకు నష్టం, యువత భవిష్యత్తు దెబ్బతింటుందిని, డ్రగ్స్ బారిన పడి యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు తెలిపారు. డ్రగ్స్ అంతం కొరకై ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉంటూ డ్రగ్స్ నిర్మూలన క్రమంలో పోలీసు శాఖతో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని తెలిపారు. డ్రగ్స్ వలన కలిగే అనర్ధాలను చాటుతూ ప్రజా చైతన్యం కోసం వివిధ కార్యక్రమాల ద్వారా ప్రచారం చేస్తున్నాం అని తెలిపారు. ఈ క్రమంలోనే సైకిల్ ర్యాలీని విజయవాడలో నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఎవరికైనా డ్రగ్స్ సంబంధిత సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా"డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో" నినాదాన్ని అందించి సైకిల్ ర్యాలీలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



ఆదివారం విజయవాడలో డ్రగ్స్ వద్దుబ్రో సైకిల్ యాత్రలో డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా,ఈగిల్,ఈగల్ ఐజీపీఆకే.రవికృష్ణ,ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమీషనర్ రాజేంద్రబాబు,డీసీపీ సరిత తదితరులు

ఈగల్ ఐజీపీఆకే.రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈగల్‌ను ఏర్పాటు చేసి డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కట్టుబడి ఉందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 869 హాట్‌స్పాట్‌లు గుర్తించి, అక్కడ నిఘా పెంచినట్లు తెలిపారు. 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఏపి లో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించడం జరిగిందని తెలిపారు. డ్రోన్ సర్వేలెన్స్, శాటిలైట్ అడ్మిషన్, కార్డన్ అండ్ సెర్చ్, అవగాహన కార్యక్రమాల ద్వారా ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈగల్ కెనైన్ డాగ్ స్క్వాడ్ ద్వారా ముఖ్య ఆపరేషన్లు చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని మెడికల్ షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, చట్టవిరుద్ధ ఔషధాల పైన కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ చర్యల వల్ల విద్యాసంస్థల 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల అమ్మకాన్ని నిషేధించామని చెప్పారు. విద్యాసంస్థల సరిహద్దుల్లో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 14-15 కోట్ల రూపాయల ఆస్తులు జప్తు చేసినట్లు తెలిపారు. చట్టం ప్రకారం 1200 మందికి 1-2 సంవత్సరాల శిక్షలు విధించబడ్డాయని తెలిపారు. విద్యార్థులకు ఇచ్చిన ఉదాహరణ: విశాఖపట్నం జైలులో ఒక విద్యార్థి 68 కిలోల గంజాయి కేసులో 10 ఏళ్ల శిక్ష అనుభవిస్తున్న ఘటనను వివరించారు. డ్రగ్స్ మన జీవితాన్ని పూర్తిగా నాశనం చేస్తాయనే స్పష్టమైన హెచ్చరిక ఇది అని వివరించారు.

విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వద్దు బ్రో" కార్యక్రమం ద్వారా డ్రగ్స్ పై యుద్ధం ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో 43 డ్రోన్లు, 10,000 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరస్థులపై నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశా, మాట్లాడుతూ ఈగల్ విభాగం నేతృత్వంలో ఎన్టీఆర్ జిల్లాలో డ్రగ్స్ నిర్మూలన కోసం చేపడుతున్న సైకిల్ ర్యాలీ ఎంతో ప్రాముఖ్యత కలిగిందని తెలిపారు. విజయవాడ డీసీపీ సరిత,మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పోలీసు వ్యవస్థలో ప్రత్యేకంగా ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ర్యాలీ విజయవంతంగా 10 కిలోమీటర్ల దూరం నిర్వహించగా రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్, సైకిల్ క్లబ్, స్కూల్/కాలేజ్ విద్యార్థులు, పార్కర్ యూత్ ఎంపవరింగ్ టీమ్, సీమస్ డీఅడిక్షన్ సెంటర్, విద్యార్థులు, ప్రజలు, స్థానిక పోలీసులు పెద్ద సంఖ్య లో పాల్గొని"డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాలతో విజయవంతం చేసినారు. చివరగా పలు ప్రదేశాలకు సైకిల్ ర్యాలి గా వెళ్ళి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేసారు.

## మాతృభాషే మనిషికి ప్రాణం

### అక్షరాలు ప్రజలను జాగృతం చేయాలి

### జాతీయ సాహిత్య, సాంస్కృతిక ఉత్సవంలో వక్తలు

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాష మనిషిలోని భావోద్వేగాలను కచ్చితంగా వ్యక్తీకరిస్తుందని పలువురు వక్తలు అన్నారు.సామాజిక అవసరాలను గుర్తించి,వాటిని అందిపుచ్చుకునే దిశలో సాహిత్యం,సాంస్కృతిక, కళా మాధ్యమాలు పనిచేయాలని వారు అభిప్రాయపడ్డారు.భావ వ్యక్తీకరణకు వక్రీకరించే రీతిలో సామాజిక మాధ్యమాలు ఉంటున్నా యన్నారు. అక్షరాలను కేవలం సాహిత్య సృజనకు వినియోగిస్తే సరిపోదని,ఓ జాగృతాన్ని తీసుకుని వచ్చే దిశలో వాటిని వినియోగించాలన్నారు.మన సంస్కృతిని ప్రతిబింబిప చేసే ప్రతి కళారూపాన్ని ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. వ్యంగ్య చిత్రాలు(కార్టూన్లు) నవ్విస్తూ, వ్యవస్థ బాధ్యతను గుర్తింప చేస్తాయన్నారు. కవులు,కళాకారులు,చిత్రకారులు సామాజిక సంస్కరణల బాధ్యతను తమ భుజాలపై యోయవలసిన అవసరం ఉందన్నారు. కళా, సాహిత్య,సాంస్కృతిక రంగాలకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలన్నారు.ఇది అత్యంత అవసరమన్నారు.రూ.వందల కోట్లు పెట్టి గ్రంధాలయాలు నిర్మించడం మంచి నిర్ణయమైనప్పటికి, గ్రంథ రచయితల నుంచి పుస్తకాలు కొనుగోలు చేయాలన్నారు.ప్రభుత్వం ఇచ్చే పురస్కారాలకు కచ్చితంగా మార్గదర్శకాలు ఉండాలన్నారు. కవిత్వం,కథలు మూస పద్ధతి నుంచి బయట పడాలన్నారు. భాగవతం. పద్యశతకాలు అలౌకికాంశాన్ని ప్రతీకగా చేసుకుని లౌకికంశాలను వెలుగులోకి తెచ్చాయన్నారు. సామాజిక రుగ్మతలపై పోరుసాగించాయన్నారు. లౌకిక దృక్పథంతో అలౌకిక రచనలను నేటితరం చదవాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టర్ జి,లక్ష్మీశ ప్రోత్సాహంతో కోహన్స్.ఏపీ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో మల్లెతీగ సాహిత్య,సాంస్కృతిక సేవాసంస్థ విజయవాడ తుమ్మలపల్లివారి క్షేత్రయ్యలో గత రెండురోజులుగా జాతీయ సాహిత్య,సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఆదివారం రెండవ రోజు కార్యక్రమాలు పలు అంశాలపై సదస్సులు నిర్వహించారు. సాహిత్య ప్రముఖులు పాపినేని శివశంకర్,బీరం సుందరరావు,చల్లపల్లి స్వరూపరాణి,బిక్కి కృష్ణ.జల్ది విద్యాధర్‌రావు. సత్యార్ధి కొమ్మవరపు విల్సన్‌రావు,పాతూరి అన్నపూర్ణ,దుట్టా శమంతకమణి,బండ్ల మాధవరావు.,రాచపాలెం చంద్రశేఖరరెడ్డి ,జీవీ పూర్ణచంద్,శ్రీరామకవచం సాగర్ ,రావిరంగారావు తదితరులు ప్రసంగించారు. ముగింపు కార్యక్రమంలో డాక్టర్ గజల్ శ్రీనివాస్ మాతృభాష ప్రాముఖ్యతను వివరించారు. గజల్స్ పాడి అలరించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు,.కళాకారులు.నర్తకులను మల్లెతీగ సాహిత్య,సాంస్కృతిక సమితి అధ్యక్షుడు కలిమిశ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సత్కరించారు.చివరి రోజు కార్యక్రమంలో పలు నృత్యరూపకాలు,లఘునాటికలు,ఏకపాత్రాభినయాలు, గేయాలాపనలు జరిగాయి.

## క్రెడిట్, డెబిట్‌కార్డుల క్లోనింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి

### వినియోగదారులకు సైబర్‌క్రైం పోలీసుల హెచ్చరిక

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కొత్త తరహా సైబర్ నేరాలు పెరుగుతున్న తరుణంలో క్రెడిట్, డెబిట్ కార్డుల క్లోనింగ్ విషయంలో వినియోగ దారులు జాగ్రత్తగా వుండాలని సైబర్ క్రైం పోలీసులు కోరుతున్నారు. అసలు కార్డులకు నకిలీ కార్డులను తయారు చేసి వాటి ద్వారా వినియోగదారుడికి తెలియకుండానే వారి బ్యాంకు ఖాతాల నుంచి నగదు తస్కరించడం, ఇతర అవసరాలకు వాటిని వాడుతున్న ఘటనలు పెరుగుతున్నాయని సైబర్ క్రైం పోలీసు, సైబర్ క్రైం పోర్టల్ వెలుగులోకి తెచ్చింది. క్రెడిట్, డెబిట్ కార్డులను క్లోనింగ్ చేసే ముఠాలు దేశ వ్యాప్తంగా కొ ంత కాలంగా మళ్లీ కార్యకలాపాలను పెంచినట్లు పోలీసుల పరిశీలనలో తేలింది. స్కిమ్మింగ్, ఆన్‌లైన్ స్కాం లేదా మాల్వేర్ ద్వారా క్రెడిట్, డెబిట్ కార్డులలోని సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు మొదట ఒక పద్ధతి ప్రకారం దొంగిలిస్తున్నారని, ఇందుకోసం ఎటిఎం కేంద్రాలను స్థావరాలుగా వాడుకుం టున్నారని సైబర్ క్రైం పోలీసులు చెబుతున్నారు. ఎటిఎం కేంద్రాల వద్ద పిన్‌లను గుర్తించే చిన్నపాటి యంత్రాలను రహస్యంగా అమర్చి వాటి ద్వా రా అక్కడికి వచ్చే వినియోగదారుల క్రెడిట్, డెబిట్ కార్డుల నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నట్లు వారు తెలిపారు. దీంతో పాటు రెస్టారెంట్లు, షాపింగ్ మాల్స్, పెట్రోల్ బంకులఉ, బార్ అండ్ రెస్టారెంట్ల వద్ద అక్కడి సిబ్బంది సహకారంతో రెండుసి సార్లు క్రెడిట్, డెబిట్ కార్డులను వాడడం ద్వారా సమాచారాన్ని దొంగిలిస్తున్నారని పోలీసులు చెబుతున్నారు. ఇలా దొంగిలించిన సమాచారాన్ని మరో కార్డులో వుంచి వాటిని నకిలీ కార్డుగా తయారు చేస్తున్నారని సైబర్ క్రైం పోలీసులు చెబుతున్నారు. దీంతో పాటు క్రెడిట్, డెబిట్ కార్డుల నుంచి అయస్కాంత చారల డేటాను సైబర్ నేరగాళ్లు స్కి మ్మర్స్ అనే పిలువబడే ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగిస్తున్నారని సైబర్ క్రైం పోలీసులు తెలిపారు. వీటితో పాటు చిన్నపాటి సిసి కెమెరాలను ఎ టిఎంలతో పాటు పెట్రోల్ బంకులు, మాల్స్ వద్ద రహస్య ప్రాంతంలో వుంచి వీటి ద్వారా క్రెడిట్, డెబిట్ కార్డుల పిన్ నంబర్లను తస్కరిస్తూ అనం తరం వాటితో క్లోనింగ్ కార్డులను తయారు చేస్తున్నారని పోలీసుల పరిశీలనలో తేలింది. ఈ తరహా నేరాల నివారణకు వినియోగదారులు తమ క్రెడి ట్, డెబిట్ కార్డులను వాడే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబర్ క్రైం పోలీసులు కోరుతున్నారు. పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్ సహా ఇతర చోట్ల క్రెడిట్, డెబిట్ కార్డులను వాడే సమయంలో ఇతరులకు ఇవ్వవద్దని తామే స్వయంగా ఉపయోగించాలని పోలీసులు చెబుతున్నారు. ఒకవేళ ఎక్కడైనా అనుమానం వస్తే వెంటనే కార్డులను బ్లాక్ చేసి, సంబంధిత బ్యాంకులకు ఫిర్యాదు చేయాలని పోలీసులు కోరుతున్నారు. ఒకవేళ అప్పటికే నేరగాళ్ల క్రెడిట్, డెబిట్ కార్డులను వాడి మోసాలకు పాల్పడి వుంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని చెబుతున్నారు.

## ఎర్రకోట బ్లాస్ట్‌లో సంచలన అంశాలు వెలుగులోకి

### రూ.26 లక్షల నిధుల ఖర్చులోనే వివాదాలు

**న్యూఢిల్లీ, నవంబరు 23:** ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటనకు సంబంధించిరోజురోజుకూ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దాడికి పాల్పడిన వైట్ కాలర్ ఉగ్రవాద ముఠా సభ్యుల మధ్య సిద్ధాంత పరమైన, ఆర్థిక విభేదాలు ఉన్నాయని తేలింది.ఈ పేలుడులో 13 మంది మర ణించగా, పలువురు గాయపడిన విషయం తెలిసిందే. పేలుడు పదార్థాలున్న హ్యుందాయ్ ఐ20 కారును నడిపిన కశ్మీరీ డాక్టర్ ఉమర్‌ఉన్‌నబీకి, అతని సహచరులకు మధ్య ఐసిస్, అల్‌ఖైదా ఉగ్రవాద సంస్థల భావజాలం విషయంలో భేదాభిప్రాయాలు ఉన్నాయి. ఉమర్ ఐసిస్ సిద్ధాంతాలను అనుసరించగా, అదీల్ అహ్మద్ రథేర్ వంటి ఇతర నిందితులు అల్‌ఖైదాను నమ్మారు. ఈ విభేదాల కారణంగానే ఈ ఏడాది జరిగిన అదీల్ పెళ్లికి కూడా ఉమర్ హాజరుకాలేదని తెలుస్తోంది. అంతేకాకుండా దాడి కోసం సమీకరించిన రూ. 26 లక్షల నిధుల విషయంలోనూ వారి మధ్య గొడవలు జరిగాయి. ఈ నిధులకు లెక్కలు చెప్పాలని అడగడంతో ఉమర్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ మొత్తంలో అదీల్ రూ. 8 లక్షలు, షాహీన్ సయీద్, ముజమ్మిల్ షకీల్ చెరో రూ. 5 లక్షలు, పరారీలో ఉన్న ముజఫర్ అహ్మద్ రథేర్ రూ. 6 లక్షలు సమకూర్చగా, ఉమర్ వాటా కేవలం రూ. 2 లక్షలు మాత్రమే. పేలుడుకు ముందు రోజే తన సహచరులు షాహీన్, ముజమ్మిల్ అరెస్ట్ కావడంతో ఉమర్ తీవ్రంగా కలవరపడ్డాడు. తొలుత ఎర్రకోట పార్కింగ్‌లో కారును పేల్చేయాలని ప్లాన్ చేసినప్పటికీ, సోమవారం కావడంతో అక్కడ జనం లేకపోవడం గమనించాడు. మూడు గంటల పాటు వేచి చూసి, చివరకు బయటకు వచ్చి ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలోని ట్రాఫిక్ సిగ్నల్ వద్ద కారును పేల్చేసినట్లు సమాచారం. ఈ ఘటనకు కొన్ని గంటల ముందే జమ్మూకశ్మీర్ పోలీసులు ఓ వైట్ కాలర్ ఉగ్రవాద ముఠాను ఛేదించి, 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు.



## రేపు చెన్నైలో ఎబిపి సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో కెటిఆర్ ప్రసంగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 23:** బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏబీపీ నెట్‌వర్క్ నిర్వహించనున్న ప్రతిష్టాత్మక సదరన్ రైజింగ్ సమ్మిట్ 2025లో ప్రసంగించనున్నారు. ఈ సదస్సు ఈనెల25న చెన్నైలోని ఐటీసీ గ్రాండ్ చోళాలో జరగనుంది. దక్షిణ భారతదేశ భవిష్యత్తును తీర్చి దిద్దుతున్న రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, సాంకేతిక పరిణామాలపై తమ అభిప్రా యాలను ఈ సదస్సులో కేటీఆర్ పంచుకోనున్నారు.సదరన్ రైజింగ్ సమ్మిట్ మూడో ఎడిషన్ ఈసారి 'భవిష్యత్తుకు సిద్ధం: ఆవిష్కరణ, పరి వర్తన, స్ఫూర్తి' అనే ఇతివృత్తంతో ఈ సదస్సు జరగనుంది. ఆర్థికవృద్ధి, ఆరో గ్యం, విద్య, మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం, స్థిరమైన అభివృద్ధి వంటి అంశాల్లో దక్షిణ రాష్ట్రాలు ఈ విధంగా ముందుకు సాగుతున్నాయో అంశంపై చర్చించడానికి ప్రభుత్వ ప్రతినిధులు, పరిశ్రమలు, పౌర సమాజానికి చెందిన ప్రముఖులను ఈ సదస్సు ఒకే వేదికపైకి తీసుకురానుంది.

## తెలంగాణ మంత్రులు, మీడియా గ్రూపుల వాట్సాప్ హ్యాక్

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్లు బరితెగించారు. తెలంగాణలోని పలువురు మంత్రులు, మీడియా గ్రూపుల వాట్సాప్ హ్యాక్ అయ్యాయి. ఎస్‌బిఐ కేవేసి పేరుతో ఏపీకే ఫైల్స్ ను సైబర్ నేరగాళ్లు ఇతరులకు షేర్ చేస్తున్నారు. ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని, మంత్రులు, జర్న లిస్టులకు ఎస్‌బిఐ పేరుతో సందేశాలు వస్తుండడంతో దీనిపై ప్రభుత్వ ఐటి విభాగం సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆదివారం ఉదయ ం నుంచి చోటుచేసుకున్న ఈ పరిణామాలు సర్కారీ విభాగాల్లో కలకలం రేపా యి. ఈ ఫిర్యాదుపై వెంటనే రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు మంత్రులు, మీడియా గ్రూపుల వాట్సాప్ హ్యాక్ అయినట్లు నిర్ధారించి ఏపీకే ఫైల్స్ ను ఓపెన్ చేయరాదని కోరారు. ఇదంతా సైబర్ నేరగాళ్ల చేసిన గోల్‌మాల్ వ్యవహారంగా సైబర్ క్రైం పోలీసులు చెబుతున్నారు. ఎస్‌బిఐ ఆదార్ అప్‌డేట్ పేరుతో హ్యాకర్లు ఏపీకే ఫైల్స్ ను పంపి, వాటిని ఎవరైనా ఓపెన్ చేస్తే వెంటనే సంబంధిత వ్యక్తుల ఫోన్‌ను తమ నియంత్రణలోకి తీసుకుంటారని సైబర్ క్రైం పోలీసులు చెబుతున్నారు. ఒకసారి సైబర్ నేర గాళ్ల నియంత్రణలోకి మన ఫోన్ వెళితే ఫోన్‌తో లింకు వున్న బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతాయని వారు హెచ్చరిస్తున్నారు. సైబర్ నేరగాళ్లు చాలా తెలివిగా పలువురు మంత్రులు, మీడియా గ్రూపులు, మంత్రుల అధికారిక గ్రూపులు, వారి పిఆర్‌ఓ ల గ్రూపులను పక్కా పథకం ప్రకారం హ్యాక్ చేసి నట్లు సైబర్ క్రైం పోలీసులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైం పోలీసులు ఐటి నిపుణులతో కలిసి సురక్షిత చర్యలు చేబట్టి హ్యాక్ అయిన మంత్రుల గ్రూపులను భద్రంగా వుండేలా చేశారు. మంత్రులు, మీడియా గ్రూపుల వాట్సాప్ హ్యాక్ చేసిన సైబర్‌నేరగాళ్ల కోసం ఆరా తీస్తున్నారు.

## ఐ బొమ్మ రవిపై ముగిసిన నాలుగో రోజు కస్టడీ విచారణ

### నేడు జైలుకు తరలింపు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా అనేక భాషల సినిమాలు, ఓటిటి కంటెంట్లను పైరసీ చేసి, బెట్టింగ్ యాప్‌లతో జతకట్టి కోట్ల రూపాయలు సంపాదించిన ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి నాలుగవ రోజు కస్టడీ ఆదివారం ముగిసింది. కోర్టు ఆదేశాలతో రవిని ఐదు రోజుల కస్టడీ విచారణ కోసం గురువారం నాడు సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకోవడం తెలిసిందే. ఈ విచారణ సోమవారంతో ముగియనుం డడం విదితమే. కాగా నాలుగవ రోజు విచారణలో రవి గోల్‌మాల్ వ్యాపారంలో విదేశాలో జరిగిన లావాదేవీలతో పాటు అక్కడ ఇతనితో పనిచేసిన వ్యక్తులు, బెట్టింగ్ యాప్‌ల యజమానుల గురించి పోలీసులు ఆరా తీశారు. సైబర్ నేరాలకు ఐ బొమ్మ సైట్‌ను నేరగాళ్లు ఏ విధంగా తమకు అను కూలంగా మలచుకున్నారు...? సినిమాలను భారత్ సహా ఏ ఏ దేశాల నుంచి డౌన్‌లోడ్ చేసుకునేవాడు...? ఏ ఏ వెబ్‌సైట్లలోకి అప్‌లోడ్ చేసే వా డు...? ఇందుకు అనుసరించిన పద్ధతులు ఏమిటీ...? ఈ క్రమంలో విదేశాల్లో రవికి సంపాదించిన స్థిర చరాస్తుల విలువ ఎంత...? వీటికి ఆయా దేశాలలో రక్షణగా ఎవరున్నారు...? ఈ నేపథ్యంలో ఆయా దేశాలలో ఇతని నెట్‌వర్క్ ఏ ఏ ప్రాంతాలకు విస్తరించి వుంది...? ఇందులో ఎంత మంది వున్నారు..? వంటి అంశాలను సిసిఎస్ అధికారులు రవి నుంచి అడిగి తెలుసుకున్నారు. విదేశాల్లో వున్న సమయంలో రవి వాడిన సర్వర్ల ఐపిలను తరచూ మార్చినట్లు పోలీసుల పరిశీలనలో వెలుగు చూసింది. వీటి గురించి రవి సరైన సమాధానం చెప్పక పోవడంతో ఎథికల్ హ్యాకర్ల స హాయం తీసుకోవాలని పోలీసులు నిర్ణయించారు. రవి చెల్లి బ్యాంకు ఖాతాకు అతని స్నేహితుడుగా వున్న నిఖిల్ పలుమార్లు నగదు పంపినట్లు తేలడంతో దీనిపై ఆరా తీశారు. ఈ కేసులో నిఖిల్‌ను విచారించాలని పోలీసులు నిర్ణయించారు. శనివారం విచారణలో సిటీ కొత్వాల్ సజ్జన్నార్ పాల్గొని, రవిని కొన్ని ప్రశ్నలు అడగడం తెలిసిందే. కాగా నాలుగవ రోజు విచారణ కూడా ఆరు గంటల పాటు సాగింది. రవి కస్టడీ విచారణ సోమవారంతో ముగియనుండడంతో అతన్ని సాయంత్రం కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించాల్సి వుంది. అనంతరం రవి కస్టడీలో వెల్లడించిన విషయాల ను పోలీసులు కోర్టుకు సమర్పించాల్సి వుంది.

## సృజనాత్మక వికాసానికి నాగార్జున నాయకత్వం వహించాలి

### తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

**హైదరాబాద్ జూబ్లీహిల్స్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ సృజనాత్మక వికాసానికి నాగార్జున నాయకత్వం వహించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. అన్నపూర్ణ ఫిల్మ్ అండ్ మీడియా కళాశాలను సంద ర్శించిన ఆయన అక్కడ విద్యార్థులు రూపొందించిన పలు చిత్రాలను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1970లలో ప్రాథమిక సదు పాయాలు కూడా లేనిసమయంలో నటుడు అక్కినేని నాగేశ్వరరావు అన్న పూర్ణ స్టూడియోస్‌ను స్థాపించారని, అది నేటి హైదరాబాద్‌కు అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక-సినిమాటిక్ కేంద్రంగా అభివృద్ధి చెందిందన్నారు. ఈ వారసత్వాన్ని ప్రపంచస్థాయి సినీవిద్య ద్వారా ముందుకుతీసుకెళ్తున్న అక్కినేని నాగార్జున, అమలను ఆయన అభినందించారు.

## జనం చెంతకు రెవెన్యూలోని మార్పులు

### జిపిఒఎ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సభ

**హైదరాబాద్ (చిక్కడపల్లి) నవంబరు 23, ప్రభాతవార్త:** రెవెన్యూ వ్యవస్థను బలో పేతం చేస్తూ ఉద్యోగుల సంక్షేమ వైపు దృష్టిని సారించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉద్యోగుల జెఎసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసి యేషన్ తెలంగాణ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడిగా గరికే ఉపేందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికకాగా మహిళా అధ్యక్షు రాలిగా కంది శిరీష రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా అర్జున్ మల్లారం, ఇంజమూరి ఈశ్వర్, సెక్రటరీ జనరల్‌గా వి.లక్ష్మి నరసింహులు, దాసరి వీరన్న, అసోసియేట్ అధ్యక్షులుగా కారుమూరి చంద్రయ్య, ముధుమ్, జ్యోతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా బచ్చలకూర పరమేష్, ప్రతిభ, లచ్చిమళ్ళ నర్సింహారావు, రాచకొండ నాగలక్ష్మి, కార్యదర్శులుగా కె.ప్రసాద్, బోళ్ల శ్రీనివాస్, సునీత, నీరుడు మల్లీశ్వరి, కోటేశ్వర్ రావుతో పాటు కార్యనిర్వాహక కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. లచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ మరోవైపు సంఘటితంగా ముందుకు సాగి అందరికీ మేలు జరిగేలా చూడాలనేదే ప్రధాన ఉద్దేశమని అన్నారు. రెవెన్యూ వ్యవస్థలో జరిగిన మార్పులు చేర్పులతో ప్రజల్లోకి వెడుతున్నామని, ఎవరైనా పనిచేస్తే ఒక ఆదర్శంగా ఉండాలనే భావనతో మనం తీసుకునే నిర్ణయాలతో ముందుకు వెళ్తున్నామన్నారు. నూతన అధ్యక్షుడు గరిగె ఉపేందర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూనే ఉద్యోగులకు సంబందించిన సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని

## తెలంగాణలో 5.2 శాతానికి తగ్గిన విద్యుత్ వినియోగం

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** మారిన ఉష్ణోగ్రతలతో విద్యుత్ వినియోగం భారీగా తగ్గింది. చలి తీవ్రత పెరగడంతో దేశ వ్యాప్తంగా విద్యు త్‌కు డిమాండ్ 5.2 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. సగటు ఉష్ణోగ్రతలు 25.6 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోగా, గత ఏడాది ఇదే సమయానికి 27.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోద య్యాయి. దీంతో గరిష్ట విద్యుత్ వినియోగం కూడా 210 గిగావాట్లకు పడిపోయింది. కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం గత ఏడాది ఇదే కాలానికి 219 గిగావాట్లుగా విద్యుత్ వినియోగం రికార్డయింది. ముఖ్యంగా థర్మల్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం పడింది. నేషనల్ ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పిఎల్‌ఎఫ్) 57.5 శాతానికి పడిపోయింది. ఇది నాలుగు సంవత్సరాల కనిష్ట స్థాయిని సూచిస్తోంది. విద్యుత్ ఉత్పత్తిలో దేశంలో అగ్రస్థానంలో ఉన్న నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) పిఎల్‌ఎఫ్ గత సంవత్సరం 78.1 శాతం ఉండగా, ఇప్పుడదని 68 శాతానికి పడిపోయింది. అయితే డిమాండ్ తగ్గినప్పటికీ దేశ విద్యుత్ ఉత్పత్తిలో ఎటీపీసీ వాటా దాదాపు 70 శాతంగా కొనసాగింది. ఇక విద్యుత్ మార్కెట్లలో దీని ప్రభావం చూపుతోంది. ధరలు కిలోవాట్ పర్ అవర్‌కు 2.2 రూపాయల వద్ద తక్కువగా ఉంది. సౌరశక్తి గంటల సరఫరా కూడా పెరుగుతూ కిలోవాట్ పర్ అవర్‌కు 3.2 శాతానికి తగ్గాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఇది కిలోవాట్ పర్ అవర్ 4.7 రూపాయలుగా ఉంది. ఇదే సమ యంలో కొనుగోళ్లు తగ్గడంతో భారత్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ (ఐఇఎక్స్) మొత్తం విద్యుత్ పరిమాణం 16 శాతం పెరిగింది. రియల్ టైమ్ మార్కెట్ లావాదేవీల్లో 47 శాతం పెరుగుదలకు దారి తీసిం ది. ఇక థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో బొగ్గు నిల్వలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. జాతీయ బొగ్గునిల్వ 15.3 రోజులకు సరిపడా ఉంది. గత ఏడాది ఇది 12.1గా ఉంది. విద్యుత్ ప్లాంట్ జాబితా చూస్తే 47 మిలియన్ టన్నుల వద్ద ఉంది.

24-11pg10exVB 12 GNT_24-11pg10exVB.qxd 23/Nov/25 10:23 PM Page 1



# ఐపిఎల్ వేలంలో ఆ ఐదుగురే టార్గెట్



## ఐదుసార్లు ఛాంపియన్ సిఎస్‌కె పర్స్ సిద్ధం

**న్యూఢిల్లీ:** వేలంలో తీవ్ర పోటీకి దారితీసే అవకాశం ఉన్న 5 మంది ఆటగాళ్లపై ఐదుసార్లు ఛాంపియన్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె) దృష్టిసారించింది. తమ పర్స్‌లో ఉన్న మొత్తం డబ్బును వారి కోసం ఖర్చు చేయడానికి సిద్ధమైంది. జట్టును బలోపేతం చేయడానికి జట్టు వద్ద గణనీయమైన మొత్తంలో డబ్బుఉంది. వేలంకోసం సిఎస్‌కె వద్ద రూ.43.40 కోట్లు పెద్ద మొత్తం ఉంది. అందువల్ల ఏ ఆటగాళ్లను ఎంచుకుంటుందనేది ఆసక్తి కరమైంది. ఈ వేలంలో తొలి పెద్ద ఆటగాడు లియామ్ లివింగ్‌స్టోన్‌ను సొంతం చేసుకోవాలని దాదాపు నిర్ణయానికి వచ్చింది. గత సీజన్‌లో టైటిల్ గెలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో అతను సభ్యుడు. అయితే టోర్నమెంట్‌లో ఇటీవలి అతడిని విడుదల చేసింది. తమ జట్టులోకి లివింగ్‌స్టోన్‌ను చేర్చుకుంటే సిఎస్‌కె మరో ఆల్ రౌండర్ అవుతాడు. డేవిడ్ మిల్లర్‌పై కూడా చెన్నై కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతోంది. మిల్లర్ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తాడు. తన దూకుడు బ్యాటింగ్‌తో మ్యాచ్ గమనాన్ని మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాడు. లక్నో సూపర్ జెయింట్స్ కూడా వేలానికి ముందే అతన్ని విడుదల చేసింది. మిల్లర్ వేలంలో ఉండటంతో, చాలా జట్లు అతని కోసం వేలం వేసే అవకాశం ఉంది. దీంతో సిఎస్‌కే మిల్లర్‌ను తమ జట్టులోకి చేర్చుకునేందు ప్లాన్ చేస్తోంది. అభినవ్ మనోహర్ కూడా సూపర్ కింగ్స్ లో చోటు దక్కించుకునే అవకాశం ఉంది. గత కొన్ని సీజన్లుగా అతను సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఈ సమయంలో, అతను తన దూకుడు బ్యాటింగ్ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకున్నాడు. ఐపీఎల్‌లో ఇంకా పెద్దగా స్కోర్ చేయకపోయినా, వచ్చే సీజన్ అతనికి ఒక మలుపు కావచ్చు. ఇక ఐపీఎల్‌లో అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లలో ఒకరైన గ్లెన్ మాక్స్‌వెల్‌ను పంజాబ్ కింగ్స్ విడుదల చేసింది. సీఎస్‌కే అతని కోసం యత్నం చేస్తోంది. లియామ్ లివింగ్‌స్టోన్ లాంటి ఆల్ రౌండర్ మాక్స్‌వెల్. కానీ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్‌గా అతను జట్టుకు ఉపయోగపడవచ్చు. అయితే, గత రెండు ఐపీఎల్ సీజన్లలో మాక్స్‌వెల్ ప్రదర్శన పెద్ద ఆశాజనకంగా లేదు. ఐపీఎల్ వేలంలో మరో పెద్ద ఆటగాడు ఆండ్రీ రస్సెల్. అతను 10 సంవత్సరాలకు పైగా కోల్‌కతా నైట్ రైడర్స్‌లో భాగంగా ఉన్నాడు. అయితే, జట్టు కోసం అతను అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చినప్పటికీ, ఐపీఎల్ చరిత్రలో తొలిసారిగా కోల్‌కతా అతన్ని విడుదల చేసింది. దీంతో చెన్నై ఆండ్రీ రస్సెల్‌ను తమ జట్టులోకి తీసుకునే అవకాశాన్ని పరిశీలిస్తోంది.

## సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగులు
### ఆట ముగిసే సరికి భారత్ 9 రన్స్

**న్యూఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో సెనరన్ ముత్తుసామి (206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 109) శతకంతో చెలరేగగా, మార్కో జాన్సెన్ (91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్స్‌లతో 93) తృటిలో శతకం చేజార్చుకున్నాడు. 247/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికాకు ముత్తుసామి అసాధారణ బ్యాటింగ్‌తో అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. కైల్ వెర్రెన్(122 బంతుల్లో 5 ఫోర్లతో 45)తో కలిసి ఏడో వికెట్‌కు 88 పరుగులు జోడించిన ముత్తుసామి, జాన్సెన్‌తో కలిసి 8వ వికెట్‌కు 97 పరుగులు జోడించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఆట ముగిసే సమయానికి 6.1 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 9 పరుగులు చేసింది.



## ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్‌గా లక్ష్య

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ 2025 ఛాంపియన్‌గా లక్ష్య సేన్ నిలిచి భారతదేశపు తొలి సూపర్ 500 టైటిల్‌ను గెలుచుకున్నాడు. సిడ్నీలోని ఒలింపిక్ బౌలేవార్డ్‌లోని క్వే‌సెంటర్‌లో ఆదివారం జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ 500లో భారత ఏస్ లక్ష్య సేన్ ఈ సంవత్సరం తన తొలి టైటిల్‌ను సాధించాడు. జపాన్‌కు చెందిన యుషా తనకాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అతను ఆధిపత్యం చెలాయించాడు. కేవలం 38 నిమిషాల్లోనే 21-15, 21-11 తేడాతో వరుస గేమ్‌లను గెలుచుకున్నాడు. ఫైనల్‌లో లక్ష్య క్రాస్‌కోర్ట్ షాట్‌లతో ఎక్కువ ర్యాలీలను ఆధిపత్యం చేసి క్లీన్ విజయాన్ని సాధించాడు. మ్యాచ్ మొదటి ఆట మధ్యలో విరామం వరకు చాలా తక్కువ లోపాలతో అధిగమించే ప్రయత్నం చేశాడు. ఇది అతనికి 119తో స్థిరమైన ఆధిక్యాన్ని ఇచ్చింది. మరిన్ని రిస్క్‌లు తీసుకోవడంతో మొదటి గేమ్‌ను 21-15తో సులభంగా గెలవడం ప్రారంభించాడు. రెండవ గేమ్‌లోనూ అతను తన జోరును కొనసాగించి మరింత ఆధిపత్యంతో వరుస గేమ్‌లలో టైటిల్‌ను కైవసం చేసుకునేలా చేశాడు.

## ఆసియా కప్‌లో పాలస్తీనాతో భారత్ డ్రా

**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి అండర్ 17 ఆసియా కప్-2026 క్వాలిఫయర్స్ ఓపెనర్‌లో పాలస్తీనాతో భారత్ మ్యాచ్ 1-1 తో డ్రాగా ముగిసింది. అహ్మదాబాద్‌లోని ఇకెఎ అరీనాలో పాలస్తీనాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ తన ప్రచారాన్ని డ్రా తో ప్రారంభించింది. భారత్ విరామానికి 1-0 ఆధిక్యంలో ఉంది. పాలస్తీనా జట్టు సమం చేసే ప్రయత్నంలో ముందుకు సాగగా, భారత్ దానికి కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేసింది. ప్రత్యామ్నాయ ఆటగాడు అమీర్ జోమా భారత డిఫెండర్ల సమూహాన్ని దాటుకుని షాట్ వేయడంతో గోల్ సాధించి మ్యాచ్‌ను సమం చేసింది.

## టి20 ప్రపంచ కప్ విజేతగా భారత్

**న్యూఢిల్లీ:** భారత అంధుల మహిళా క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. మొట్టమొదటి అంధులు టీ20 మహిళా ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుంది. కొలంబోలో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నేపాల్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించి ఈ ఘనత సాధించింది. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్న భారత జట్టు నేపాల్‌ను 114 పరుగులకే కట్టడి చేసిం ది. అనంతరం లక్ష్య ఛేదనలో భారత జట్టు కేవలం 12 ఓవర్లలోనే 117 పరుగులు చేసి సునాయాసంగా మ్యాచ్‌ను గెలుచుకుంది. కేవలం 10 ఓవర్లలో 100 పరుగుల నుండి, భారతదేశం 13వ ఓవర్లో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ టోర్నీలో భారత జట్టు ఒక్క మ్యాచ్ కూడా ఓడకుండా అజేయంగా నిలిచి తొలి ప్రపంచ కప్‌ను దక్కించుకుంది.



## ఐబిపిఎల్‌కు 'హైదరాబాద్ రాయల్స్' రెడీ
### బెన్ న్యూవెల్, మేగన్ ఫడ్జ్, దివ్యాంశు కటారియాతో బలమైన బృందం ఎంపిక




**హైదరాబాద్,నవంబర్ 23,ప్రభాతవార్త:** ఇండియన్ పికిల్‌బాల్ లీగ్ (ఐబీపీఎల్) 2025 సీజన్ కోసం హైదరాబాద్ రాయల్స్ తమ జట్టును ప్రకటించింది. డేటా ఆధారిత వ్యూహంతో, అంతర్జాతీయ అనుభవం, దేశీయ ప్రతిభ కలగలిసిన ఆటగాళ్లను ఎంపిక చేసుకుంది. అమెరికన్ ప్రొఫెషనల్స్ బెన్ న్యూవెల్, మేగన్ ఫడ్జ్, ఇండియా టాప్ ర్యాంకర్లు దివ్యాంశు కటారియా, స్నేహల్ పాటిల్ వంటి అగ్రశ్రేణి ఆటగాళ్లతో హైదరాబాద్ రాయల్స్ టైటిల్ రేసులో ముందుండేలా కనిపిస్తోంది. హైదరాబాద్ రాయల్స్ తొలుత సింగిల్స్, డబుల్స్‌లో సత్తాచాటగల అమెరికన్ బెన్ న్యూవెల్‌ను ఎంచుకుంది. ఆవెంటనే ఏపీపీ ప్రో ఉమెన్స్ డబుల్స్ వ్యక్తిగత ర్యాంకింగ్స్‌లో నంబర్ 1గా ఉన్న మేగన్ ఫడ్జ్‌ను జట్టులోకి తీసుకుంది. అంతర్జాతీయ పికిల్‌బాల్‌లో ఆమెకు ఎంతో మంచి గుర్తింపు ఉంది. ఒత్తిడిలోనూ రాణించగలగడం ఆమె ప్రత్యేకత. భారత ప్లేయర్ల విషయానికి వస్తే పీడబ్ల్యూఆర్ వరల్డ్ నంబర్ 1 దివ్యాంశు కటారియాను ఎంచుకోవడం జట్టుకు పెద్ద బలం. అన్ని ఫార్మాట్లలోనూ అతనిది పైచేయి. అలాగే డబుల్స్‌లో అత్యధికంగా 1000 రేటింగ్ పాయింట్లు కలిగిన స్నేహల్ పాటిల్ రాకతో జట్టు లైనప్ మరింత పటిష్టమైంది. వీరికి తోడుగా నిలకడైన ఆటతీరు ఉన్న తేజస్ గులాటీ, యువ క్రీడాకారిణి శ్రేయ చక్రవర్తిని ఎంపిక చేశారు.టైమ్స్ గ్రూప్, ఇండియన్ పికిల్‌బాల్ అసోసియేషన్ (ఐపీఏ) గుర్తింపుతో జరుగుతున్న ఈ లీగ్ డిసెంబర్ 1 నుంచి 7 వరకు న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియంలోని కేడీ జాదవ్ ఇండోర్ హాల్‌లో జరగనుంది. ముంబై స్మాషర్స్, చెన్నై సూపర్ వారియర్స్, క్యాపిటల్ వారియర్స్ గురుగ్రామ్, బెంగళూరు బ్లాస్టర్స్, లక్నో లెపర్డ్స్‌తో పాటు హైదరాబాద్ రాయల్స్ కూడా టైటిల్ కోసం పోటీపడనుంది.

**హైదరాబాద్ రాయల్స్‌జట్టు..**

బెన్ న్యూవెల్ (సూపర్ స్టార్ మేల్‌ఇంటర్నేషనల్), మేగన్ ఫడ్జ్ (సూపర్ స్టార్ ఫిమేల్ ఇంటర్నేషనల్), దివ్యాంశు కటారియా (సూపర్ స్టార్ మేల్ ఇండియన్), స్నేహల్ పాటిల్ (సూపర్ స్టార్ ఫిమేల్‌ఇండియన్), తేజస్ గులాటీ (రైజింగ్ స్టార్ మేల్), శ్రేయ చక్రవర్తి (రైజింగ్ స్టార్ ఫిమేల్)లు హైదరాబాద్ జట్టుకు ఎంపికయ్యారు.

### టోక్యో డెఫ్లింపిక్స్ షూటింగ్..
## స్వర్ణంతో మెరిసిన అభినవ్
### ఫైనల్‌కు మరో ఇద్దరు భారత్ షూటర్లు


ఆట



**న్యూఢిల్లీ:** టోక్యో డెఫ్లింపిక్స్ 2025లో భారత్ షూటర్ అభినవ్ దేశ్వాల్ 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ గోల్డ్ మెడల్ సాధించగా, మరో ఇరువురు ఫైనల్స్‌కు చేరుకున్నారు. జపాన్‌లోని టోక్యోలో ఆదివారం జరిగిన 2025 డెఫ్లింపిక్స్‌లో భారత షూటర్లు తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు, అభినవ్ భారత్ ఖాతాలో ఆరవ షూటింగ్ స్వర్ణాన్ని సాధించాడు. అతను ఫైనల్‌లో 44/50 హిట్స్ కొట్టి 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. దక్షిణ కొరియాకు చెందిన లీ సీయుంగ్ హ్వా (43)ను ఒకే ఒక్క హిట్‌తో ఓడించాడు. ఈ ఎడిషన్‌లో అభినవ్‌కు ఇది మూడవ పతకం కాగా,వ్యక్తిగత ఈవెంట్‌లో రెండవది.10 మీటర్లఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో అతని రజత పతకం లభించింది. అంతకుముందు అతను క్వాలిఫికేషన్ రౌండ్‌లో 575 పాయింట్లు సాధించి భారతకే చెందిన చేతన్ సప్కల్ (573) కంటే ముందంజలో నిలిచి ప్రపంచ రికార్డును సమం చేశాడు. అయితే, చేతన్ ఫైనల్‌లో పోడియం ఫినిషింగ్ చేయలేకపోయాడు. 27/35 హిట్‌లతో ఐదవ స్థానంలో నిలిచాడు. ఇక ఫైనల్‌కు చేరుకున్న ఇద్దరు భారత రెజ్లర్లు అమిత్ క్రిషన్, సుమిత్ దహియా పురుషుల 86 కిలోలు మరియు 97 కిలోల ఫ్రీస్టైల్ విభాగాలలో స్వర్ణ పోటీలకు చేరుకున్న తర్వాత పతకాలను నిర్ధారించారు. మరోవైపు, ఘన్ శ్యామ్ (125 కిలోలు) ఈ నెల 24న కజకిస్తాన్‌కు చెందిన ఖైరత్‌ఖాన్ షోంకుతో కాంస్య పతకం కోసం పోరాడనున్నాడు. కాగా ఇదే ఈవెంట్‌లో పర్దీప్ మాలిక్ (57 కిలోలు), విజయ్ కుమార్ (65 కిలోలు), అజయ్ కుమార్ (74 కిలోలు) తమ తొలి రౌండ్ బౌట్‌లలో ఓడిపోయి పోటీ నుండి నిష్క్రమించారు.

## తెరపైకి మూడు బీమా కంపెనీల విలీనం!

**న్యూఢిల్లీ,నవంబరు 23:** దేశంలోని మూడు ప్రభుత్వ రంగ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలను విలీనం చేయాలనే ప్రతిపాదనను కేంద్ర ఆర్థికశాఖ తాజాగా తెరపైకి తెచ్చి ంది.ఈ విలీన ప్రక్రియ పూర్తయితే కొత్త భారీ సాధారణ బీమా కంపెనీ ఏర్పాటు కానుంది. దీంతో ఈ కొత్త కంపెనీ ప్రైవేట్ బీమా కంపెనీల నుంచి పెరుగుతున్న పోటీని సమర్థవంతంగా ఎదుర్కోగలదని ప్రభుత్వం భావిస్తోంది. గతంలోనే ఈ ప్రతిపాదన వచ్చినా విరమించుకున్న ప్రభుత్వం మళ్లీ విలీన ప్రక్రియను పునరుద్ధరించడం గమనార్హం. నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ఈ మూడు జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలను విలీనం చేసి ఒకే పెద్ద బీమా సంస్థగా మార్చడం ద్వారా ఆపరేటింగ్ సామర్థ్యాన్ని పెంచాలని, వనరుల వినియోగాన్ని మెరుగుపరచాలని, మార్కెట్‌లో వాటి వాటాను బలోపేతం చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రైవేట్ రంగ సాధారణ బీమా కంపెనీలు మార్కెట్‌లో వేగంగా వృద్ధి చెందుతుండటంతో ప్రభుత్వ రంగ సంస్థలు తమ మార్కెట్ వాటాను కోల్పోవాల్సి వస్తోంది. విలీనం ద్వారా ఏర్పడే పెద్ద సంస్థ మెరుగైన టెక్నాలజీ, విస్తృత నెట్‌వర్క్, బలమైన మూలధనాన్ని కలిగి ఉండటం వల్ల ప్రైవేట్ పోటీని సమర్థంగా తట్టుకోగలదని కేంద్రం భావిస్తోంది. ఇక రెండోది వనరుల పెంపు. విలీనం ద్వారా ఏర్పడే కొత్త సంస్థను పబ్లిక్ ఇష్యూకు (ఐపీఓ) తీసుకురావడం లేదా ప్రభుత్వం తన వాటాను తగ్గించుకోవడం సులభమవుతుంది. ఈప్రక్రియ ఖజానాకు భారీ మొత్తంలో కాసులు తీసుకువస్తుందని అంచనా.



### బీమా కంపెనీల వద్ద అన్‌క్లెయిమ్డ్ సొమ్ము
## రూ.25 వేల కోట్లు

**ముంబయి, నవంబరు 23:** బీమా కంపెనీల వద్ద దాదాపు రూ.25 వేల కోట్ల అన్‌క్లెయిమ్డ్ సొమ్ము ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. సరైన అవగాహన లేకపోవడం, డాక్యుమెంట్లు పోగొట్టుకోవడం వంటి కారణాలతో ఈ మొత్తాన్ని క్లెయిమ్ చేయకుండా వదిలేస్తున్నారు. బీమా కంపెనీ వినియోగదారుడికి చెల్లించాల్సిన డబ్బులు ఉన్నప్పటికి పలు కారణాలతో సదరు వ్యక్తిని సంప్రదించడంలో కంపెనీలు విఫలమవుతున్నాయి. ఇలా 12 నెలల కంటే ఆ మొత్తం ఉండిపోతే వాటినే అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లుగా పరిగణిస్తారు. డెట్ క్లెయిమ్‌లు, హెల్త్ బెనిఫిట్ క్లెయిమ్, మెచ్యూరిటీ క్లెయిమ్, సర్వైవల్ బెనిఫిట్స్, సరెండర్ విత్ డ్రా, ప్రీమియం అధికంగా చెల్లించడం వంటి సందర్భాల్లో ఈ డబ్బులు ఇన్సూరెన్స్ కంపెనీల వద్ద పేరుకుపోతున్నాయి. ప్రతి ఇన్సూరెన్స్ కంపెనీకి ఒక వెబ్‌సైట్ ఉంటుంది. అందులో అన్‌క్లెయిమ్డ్ మొత్తాలకు సంబంధించిన ప్రత్యేక విభాగం ఉంటుంది.దాని ద్వారా పాలసీదారు వివరాలు ఎంటర్ చేసి తెలుసుకోవచ్చు. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ సంస్థ ఐఆర్‌డీఏఐకి చెందిన బీమా భరోసా పోర్టల్ ద్వారానూ తెలుసుకోవచ్చు. ఇందులో అన్ని జీవిత, ఆరోగ్య బీమా కంపెనీలకు సంబంధించిన వెబ్‌సైట్ లింక్స్ ఒకే చోట ఉంటాయి. సంబంధిత బీమా కంపెనీ వద్ద మీ అన్‌క్లెయిమ్డ్ మొత్తాలు ఉన్నాయో లేదో తెలుసుకునేందుకు సదరు కంపెనీ లింక్ పై క్లిక్ చేయాల్సి ఉంటుంది. దీంతో కంపెనీ వెబ్‌సైట్లోకి వెళ్తారు. అక్కడ పాలసీదారు పేరు, పుట్టిన తేదీ, పాన్ నబర్, పాలసీ నంబర్ వంటి వివరాలు ఇచ్చి తెలుసుకోవచ్చు. కనీసం రెండు ఫీల్డులు పూరించాల్సి ఉంటుంది. ఇచ్చిన వివరాలతో సరిపోలితే వివరాలు కనిపిస్తాయి. కేవైసీ డాక్యుమెంట్లు చూపించి డబ్బులు పొందవచ్చు. పాలసీదారులు, నామినీలు, చట్టబద్ధమైన వారసులు ఎవరైనా ధ్రువీకరణ పత్రాలు సమర్పించి అన్‌క్లెయిమ్డ్ డబ్బులు పొందవచ్చు. పాలసీ వివరాలు, పాలసీ డాక్యుమెంట్, బ్యాంక్ అకౌంట్, దరఖాస్తుదారు ఫోటో గుర్తింపు కార్డు, బ్యాంక్ అకౌంట్, కేవైసీ డాక్యుమెంట్లు, చిరునామా, క్లెయిమ్ డాక్యుమెంట్లు, పాలసీదారు మరణ ధ్రువీకరణ, హాస్పిటల్ రికార్డుల వంటివి అవసరమవుతాయి. ఒక వేళ అన్‌క్లెయిమ్డ్ మొత్తం ఉందని గుర్తిస్తే సంబంధిత బీమా కంపెనీని సంప్రదించి తెలుసుకోవచ్చు.

# వాణిజ్యం



## టాప్ 7 కంపెనీల్లో రూ.1.28 లక్షల కోట్లు పెరిగిన మార్కెట్ విలువలు!


**న్యూఢిల్లీ, నవంబరు 23:** దేశంలోని టాప్ పది అత్యంత విలువలున్న కంపెనీల విలువలు ఈవారంలో రూ.1.28 లక్షలకోట్లు పెరిగాయి. దేశీయ ఈక్విటీల్లో నెలకొన్న సానుకూల ధోరణులే ఇందుకు కీలకమని తెలుస్తోంది. బిఎస్‌ఇ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 669.14 పాయింట్లు పెరిగితే నిఫ్టీ కూడా 0.61శాతం జంప్‌చేసింది. కార్పొరేట్ దిగ్గజాల మార్కెట్ విలువలు కూడా అదేస్థాయిలో పెరిగాయి. కేవలం మూడు పెద్దకంపెనీల విలువలు మాత్రమే క్షీణించాయి. గతవారంలో పది కంపెనీల పనితీరునున చూస్తే బ్యాంకింగ్;ఐటి, ఎఫ్‌ఎంసిజి రంగాల్లో ఇన్వెస్టర్ల బేస్ పెరిగింది. లాభాల్లో ఉన్న సంస్థల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతి ఎయిర్‌టెల్ భారీ లాభపడ్డాయి. ఎయిర్‌టెల్ విలువలు 36,579. 01 కోట్లుపెరిగి రూ.12,33,279.85 కోట్లకు పెరిగింది. ఇన్ఫోసిస్ 17,490.03 కోట్లుపెరిగి 6,41,688.83 కోట్లకు చేరితే టిసిఎస్ కూడా 16,299.49 కోట్లుపెరిగి రూ.11,39,715.66 కోట్లకు టర్నోవర్ పెరిగింది. ఇక బ్యాంకింగ్ దిగ్గజాలు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 14,608.22 కోట్లుపెరిగి రూ.15,35,132.56 కోట్లకు చేరింది.ఎస్‌బిఐ 4846.08 కోట్లు పెరిగి 8,97, 769.87 కోట్లకు చేరింది ఇక ఎఫ్‌ఎంసిజిపరంగా హిందూస్థాన్ యూనిలీవర్ మార్కెట్ విలువలు 1785.69కోట్లుపెరిగి రూ.5,71,972.75 కోట్లకుచేరింది. ఇక ఎన్‌బిఎఫ్‌సి కంపెనీల్లో బజాజ్‌ఫైనాన్స్ నష్టపోయింది. రూ.8244.79 కోట్లు క్షీణించి రూ.6,25,328.59 కోట్లకు చేరితే ప్రభుత్వరంగజీవితబీమాసంస్థ రూ.4522.38 కోట్లు క్షీణించి రూ.5,70,578.04 కోట్లకు చేరింది. ఐసిఐసిఐబ్యాంకు రూ.1248.08 కోట్లుక్షీణించి మార్కెట్ విలువలురూ.9,79, 126.35 కోట్లకు చేరింది. ఇక మొత్తంగాచూస్తే రిలయన్స్ టాప్‌లో నిలిచింది. ఆ తర్వాత వరుసగా హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, టిసిఎస్, ఐసిఐసిఐబ్యాంకు, ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, బజాజ్‌ఫైనాన్స్, హిందూస్థాన్ యూనిలీవర్, ఎల్‌ఐసి సంస్థలునిలిచాయి.

### ప్రయాణానికి ముందు రద్దుచేసుకున్నా
## 80% రిఫండ్
### కొత్త కార్యాచరణ సిద్ధం చేస్తున్న డిజిసిఎ




**న్యూఢిల్లీ, నవంబరు23:** అత్యవసర కారణాలతో ప్రయాణానికి కొన్ని గంటల ముందు టికెట్ రద్దు చేసుకున్నా, ఇకపై టికెట్ మొత్తంలో సింహభాగం వెనక్కి ఇచ్చే ప్రతిపాదనలను కేంద్రం సిద్ధంచేస్తోంది. విమాన టికెట్‌లోనే అంతర్లీనంగా ట్రావెల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టడం ద్వారా, చివరి నిమిషంలో టికెట్ రద్దు చేసుకున్నా 80 శాతం వరకు రీఫండ్ పొందేలా కొత్త విధానాన్ని తీసుకురావాలని కేంద్రం యోచిస్తోంది. రానున్న 23 నెలల్లో ఈ విధానాన్ని అమలు చేసేందుకు పౌర విమానయాన శాఖ కసరత్తు చేస్తోంది. విమానం బయలుదేరడానికి మూడు గంటల ముందు టికెట్ రద్దు చేస్తే, దాన్ని నోషోగా పరిగణించి ఎలాంటి రీఫండ్ ఇవ్వడం లేదు. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులను నిరూపిస్తే కొన్ని సందర్భాల్లో మాత్రమే విమానయాన సంస్థలు తమ విచక్షణ మేరకు రీఫండ్ ఇస్తున్నాయి. ఈ ఇబ్బందులను తొలగించేందుకు పౌర విమానయాన శాఖ కార్యదర్శి దేశీయ విమానయాన సంస్థలతో చర్చిస్తున్నారు. ఈ ఇన్సూరెన్స్ ప్రీమియం భారాన్ని ప్రయాణికులపై మోపకుండా, విమానయాన సంస్థలే భరించేలా ఒప్పందాలు చేసుకోనున్నారు. ఈ విధానంపై ఇప్పటికే ఓ ప్రముఖ విమానయాన సంస్థ ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చలు ప్రారంభించింది. "తక్కువ ధరల కేటగిరీ టికెట్లలోనూ ఈ ఇన్సూరెన్స్ జోడించడం ద్వారా ప్రయాణికులకు కొంతైనా రీఫండ్ దక్కేలా చూడాలని భావిస్తున్నామని ఆ సంస్థ అధికారి ఒకరు తెలిపారు. టికెట్ రద్దు చేసుకుంటే డబ్బులు వస్తాయో, రావో అనే భయంతో చాలా మంది ప్రయాణాలను వాయిదా వేసుకుంటున్నారు. ఈ అనిశ్చితిని తొలగించి, రీఫండ్ ప్రక్రియను సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. టికెట్ల రీఫండ్ విషయంలో ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తు తుండటంతో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కూడా రంగంలోకి దిగింది. రీఫండ్ నిబంధనలను ప్రయాణికులకు మరింత అనుకూలంగా మార్చేందుకు ప్రస్తుత నిబంధనలను సవరించే ప్రక్రియను ప్రారంభించింది. ప్రభుత్వం విమానయాన సంస్థల వాణిజ్య వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలనుకోవడం లేదని, కానీ ప్రయాణికుల ప్రయోజనాలను కాపాడటానికి కనీస ప్రమాణాలను నిర్దేశించడం అవసరమని డీజీసీఏ ముసాయిదా నిబంధనలలో పేర్కొంది.

## జిడిపి డేటా, ఇన్వెస్టర్ల కదలికలే కీలకం!




**ముంబయి, నవంబరు 23:** రెండోత్రైమాసిక జిడిపి గణాంకాలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల కదలికలు, ప్రపంచ మార్కెట్ల ధోరణులే ఈ వారం మార్కెట్లకు కీలకం అవుతుందని తెలుస్తోంది. ఇన్వెస్టర్లు వాణిజ్యరంగ దోరణులు, ఆర్థికగణాంకాలయిన ఐఐపి, రెండోత్రైమాసిక జిడిపి గణాంకాలపై ఫోకస్ పెంచుతారని తెలుస్తోంది. వీటితోపాటు అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక పరిస్థితులతోపాటు జి20 దేశాల తీర్మానాలు కూడా కీలకం అవుతాయి. త్రైమాసిక ఫలితాల్లో ఈవారంలో బ్యాంకింగ్, ఆటో, ఐటి, వినియోగరంగాలపై ఇన్వెస్టర్లు ఆసక్తిపెరుగుతుందని తెలుస్తోంది. మరికొన్ని ఎంపికచేసిన రంగాలపైనా ఇన్వెస్టర్లు ట్రేడింగ్ ఉండవచ్చని రెలిగేర్‌బ్రోకింగ్ అజిత్‌మిశ్రా తెలిపారు. స్థూల గణాంకాల విడుదల, డెరివేటివ్స్ ముగింపు వంటివికూడా పరిగణనలోనికి తీసుకుంటారని అంచనా. నిఫ్టీ ఇప్పటివరకూ 26 వేల వద్ద ప్రతిఘటన ఎదుర్కొంది. ఈవారంలో బయ్యర్లు కొంతమేర ఆసక్తి చూపిస్తారని, దీనివల్లమరింత ఎగువకు పెరుగుతుందని అంచనా. గతవారంలోనే దేశీయ ఈక్విటీ సూచీలు 0.68,శాతం, 0.50శాతం స్వల్పంగాపెరిగాయి. నిఫ్టీ 26,068, సెన్సెక్స్ 85,231 వద్ద నిలిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, స్మాల్‌క్యాప్ 100 సూచీలు 0.76శాతం, 2.2శాతం కూడా క్షీణించాయి. ఇక ఐటి స్టాక్స్ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. అమెరికా టెక్‌షేర్లలో క్షీణత దేశీయంగా ఒత్తిడిని పెంచింది. నిఫ్టీలో ఆటో, సేవలరంగ షేర్లు విభాగసూచీలు భారీగాపెరిగాయి. భారత రూపాయిపై ఒత్తిడి పెరిగితే లాభాల స్వీకరణ పెరుగుతుందని అంచనా. ఆర్థిక గణాంకాలు ఐఐపి, రెండోత్రైమాసిక జిడిపి డేటా వంటివి మాత్రమే కీలకంగా మార్కెట్లకు దిశానిర్దేశం చేస్తాయని రేటింగ్ ఏజెన్సీలు చెపుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14